దీయాంతికం । బును డా వీడ్కొని యాసమ స్తభటు, లంభోంతంచు బ్రాథితంచినర॥ ౧౬౪ ॥ (శా) అంతర్ధానము నొందె నాతుణ ములో, నాశ్చర్యక్ప్రత్సేన ఘూ । కాంతాదు ల్దిలకించి విస్మితమన స్కంజాతులై నీపస । త్కాంతారాలయు లీల యిద్ది యని నీ, వీక్షించి యప్పాట నే । యెంతేసుందర నాథుని న్బలెను సే, నేతుం బ్రశంసించినర॥ ౧౬౫ ॥ (వ) ఆసుందర సామంతుడును సంతో షవార్ధిలో మునుంగుచు॥ (ఉ) సుందరనాథు మందిరముc, జొచ్చి పరిమోదరసంబు మీఱంగా । వందన మాచరించి ప్రియ,వాక్యములం గొనియాడి భక్తిమై । నందుc జిరంబు నిల్చి చనె, నాత్మగృహమ్మున కాప్తయుక్తుడై। యందఱు నమ్మహాద్భుతము,నారయుచు న్వెఱగంది రయ్యెడర॥ ౧౬౬ ॥ (గీ) సుందరేశరతుండయ్యె,సూటిగc గుల శేఖరనృపాల వంశజ, శ్రీసుమూర్తి । కమగు కులశేఖరనృపాలుc, డమలయశుడు । హరపదధ్యానరతమాని, హంసులార॥ ౧౬౭ ॥ (గీ) మకుట మాదిమైన, మండనమ్ముల వెల । అాలc గూరిపించి, నేల తేడు । దాసజనములకును, దగ వశ్యుడైన హా। లాస్యప తిక్కి జెసె, నర్పణంబు॥ ౧౬౮ ॥ (క) వినియెదు చదివెడు వారల కును దోడ్తో నిహమునందె, కోర్కులొసగు శం । భుని ముప్పది యవ లీలను । వినిచితి నే దీనీ వేద, విత్తములారా॥ ౧౬౯ ॥

—(*) ముప్పదియొకండవలీల. (*)—

(సీ) ఏలీలచే సుంద, రేశ్వరభగవంతుc డుర్వీపతికి ధన, మొ సcగి ప్రీతుc । జేసెనో వానిని; జెప్పెదc గులశేఖరమహీపతి కులధ, ఘణంబు దలcచి । సతతంబు సుందరే, శ్వరభక్తి గల్గిత । త్పౌత్రి కై యాపాండ్య, నృపుcడు సోమ । వారవ్రతాదిశి, వవ్రతము లా నచెెా జాగరూకుండయి, జనుల నెల్ల॥ (గీ) సారిదిc బ్రోచుచు నవ

ట భూ, సురులఁ బన్న । వఱచి యెంతట నిత్యంబు, భవుని పూజఁ । గడునియతితో నొనర్పుచుఁ, గాల మిట్లు । గడపె నత్తఱి నాతని, పుడమిలోన ॥ ౧౭౦ ॥ (వ) సకల విప్రులు యాగవర్జితులును దరిద్రులును నీచకర్మరతులును గష్టవర్తనులును నై రట్లు యజనాది క్రియలు లేమిం జేసి పైరుల నిండిన భూమి యంతయు ననావృష్టిసంతప్తమై సస్యధాన్యాదిక యమ్యో జను లెల్ల నచ్చట నిలువ నోపక దేశాంతరమ్ములకుం బాఱిరి గ్రామాభావంబున బాండ్యరాజకోటకాదులు నశించె నిట్టి నిజరాష్ట్రోపద్రవంబు గాంచి కులశేఖరపాండ్యుండు వారోత్తమంబగు సోమవారంబున సోమసుందరు మందిరమ్ముం బ్రవేశించి హేమపద్మాకరమ్మున నీరాడి భస్మాలంకృతుండై నిత్యకర్మంబు నిర్వర్తించి నిర్విఘ్నంబు పొంటె విఘ్నేశ్వరుని విధ్యుక్తంబుగ నారికేళసహస్రంబులచే నర్చించి మీనాక్షీమహాదేవికి మహాసపర్య సేయించి మహాభీష్టప్రదంబును మహానందసాగరంబునగు మూలలింగంబును దద్దయు శ్రద్ధమై నర్చించి యాశంకరు నిట్లు ప్రార్థించె ॥ (ఉ). సుందరనాథ దేవరిపు, సూదన మీనవిలోచనాపతీ । యిందువికర్తనానలమ, యేక్షణ ఘోరపురారి దేవతా । బృందసమర్చితాంఘ్రియుగ, భీమ షడధ్వవికారదేహ నీ । కుం దగు దాసదాసుఁడను, గొంచెపు వాఁడను దాసభూతుఁడన్ ॥ ౧౭౧ ॥ (క) ఇంత దనుక నీపంపున । నంత ధరయు నేలినాఁడ, నభవ మహేశా । వింతగ నిప్పుడు క్షామం । బెంతయుఁ గారించుచున్న, దేమి యొనర్తున్ ॥ ౧౭౨ ॥ (క) మును సుందరసామంతుఁడు । ధన మంతయుఁ గొంచుఁ బోయి, ధర్మక్రియలం । దును వ్యయము సేసె సేనల । ఘనముగఁ గూర్చెద నఁటంచు, గంగాభరణా ॥ ౧౭౩ ॥ (క) ధనధాన్యంబులు లేమి । న్మనమున ఖిన్నుండ నైతి, స్మరహర నాకు । న్ధ

నధాన్యము ళిడి నన్నుం । దనువు జగన్నాథ యనుచుఁ, దా నిట్టం
గిక॥ ౧౭౪ ॥ (మత్తకోకిల) విన్నపం బొనరించి క్రమ్మఱి, వేశ్మ
రాజముఁ జొచ్చి తాఁ । డన్నముం దిన కేమి సేయఁగ, నాను దీనికి
లాఁతిగా । నన్న చింత పెనంగఁ దద్దయు, నాత్మలోపల నొందరే।
శు న్నుతింపుచు భూమిపైఁ బడి, సోలి యున్న క్షణంబునక॥ ౧౭౫॥
(సీ) భక్తవత్సలుఁడును, భగవంతుఁడును సర్వభూతాత్ముఁడు నగు
శం, భుండు సిద్ధ। వేషధరుండయ్యు, భాషించె నిట్టుల్లఁ గలలోన నత
నిపైఁ, గరుణి మీఱఁ । గులశేఖరమహీశ, తిలక మద్భక్త సంఘాగ్ర
గణ్యుండ వీ, వగుట నీకు । హితముఁ జెప్పెద విను, శ్రుతిమత్స్వ
రూపంబు తప్ప్రియు లెవ్వరో, తలఁప వారె॥ (గీ) నాకుఁ బ్రియు
లట్టి పాలుల, మూఁక నీవ । నాదరించుట నీవిష, యంబునందు ।
వానలేకుండె నింతపై, నైన నీవు । విప్రులను బూజచేసిన, వృష్టి
గలుగు॥ ౧౭౬ ॥ (సీ) అవిప్రవితతి శ్రు, త్యాదిసమస్తవిద్యలనుసం
తతసంప, దలను మఱియు । నారోగ్యమును సుదీ, ర్ఘాయువు నొ
సఁగు బంగరునాణెములచేత, భరితమైన । దియు నెంతయును గట్టి,
పెటుఁ జిరనిర్మితమైనదియు నున్న వ్యయ, మయ్యుఁ దఱుఁగ । నిదియు
ను మఱినభీ, ష్టదమును నగు నవి నిచ్చెద దాస య, థేష్టధనము॥(గీ)
గొని సహర్షుఁడవై లోభ, గుణము వదలి । దానమును భోగము
నొనర్పు, దీనఁ గోటి । ధనము వ్యయ మయ్యు నాబల్మి, దఱుఁగకుం
డు । నద్భుతవు నీవి యనుచు హా, లాస్యవిభుఁడు ॥ ౧౭౭ ॥ (క)
బడయుని నొసటను భస్మం । బిడి బంగరు నాణెయముల,నింపగుమూ
టిం । బుడమిదొర కొసఁగి యప్పుడు । మృదుఁ డంతర్ధాన మొం
ద, మేదిని పతియుఁ॥ ౧౭౮ ॥ (చ) త్వరితముగాఁగ లేచి,ధనవం
తవు నీవిని దానుగాంచి య । చ్చెరువును బొంది దానిఁ దన, శిరస్

ముసేం దడ మంచకేశకేం । కరవరుఁడాతఁ డొక్క త్రుటి, కాలము
నాట్యమొనచేర్చ నంత భా । స్కరుఁ డుదయించుచుం బ్రకృతి, స
ద్ధనములం బిలిపించి వారికిన్॥ ౧౭౯ ॥ (గీ) తద్ధనముఁ జూపి స్వప్న
వృ, త్తంబుఁ దెలుప । వార లందఱు విస్మయ, వంతు లగుచు। నెఱ
యు ముదమునఁ బల్కిరి, నీవి మహిమ । వలనఁ దఱుఁగని కలుములు,
గలుగు నీకు॥ ౧౮౦ ॥ (క) దీనిని సింగపు గద్దియ । పై నుంచి స
పర్యసేసి, ప్రత్యహ మీవా । పైనివలసిన ధనమ్ము గొని। దానములం
బ్రీతిఁ జేయు, ధరణీసురులన్ ॥ ౧౮౧ ॥ ( పంచచామరము )
మహాఫలచ్ఛాయకంబునన్ తు, మానుర ద్రుమంబునా । మహాగిరీశ
లింగము న్న, మాదృతిం దలంపుచున్ । మహాభిషేక పూర్వ పూ
జ, మాన కీర్తి సేయుమా । గ్రహంబుల న్నపర్వ లాది, గల్గు వా
రిఁ గొల్వుమా ॥ ౧౮౨ ॥ (మ) పితలు న్మానులు వేల్పు లందఱును
దృ, ప్తిం జెందుదు ర్విప్రసం । హతిఁ బూజించుటచేతఁ గావునను
నీ, వచింపుమా వారి నే।మతిమంతా యని శాస్త్రదక్షులగు నామం
త్రి ల్వచింపంగ నా । గతి భూపాలుఁ డొనర్చెఁ దత్తతిఁ దదు,
క్తం బంతయుం జేయఁగాన్ ॥ ౧౮౩ ॥ (క) ఇల యెల్ల నిండ వ
ర్షం । బొలసి సుభిక్షంబు నయ్యె, నొదవిన భక్తిన్ । కులశేఖర
పాండ్యుఁడు పూ।జలఁ దేల్చెను దేవతలను, జగతీసురులన్॥ ౧౮౪ ॥
(గీ) అది మొదలు పాండ్యదేశమం, దన్ని యెడల । శ్రౌతములుస్మా
ర్తములు నగు, సర్వక్రియలు । నడచె నఘవర్జితములయి, యొడ
లుని హర । భక్తియును వైదికత నెల, ప్రజలు గాంచి॥ ౧౮౫ ॥
(గీ) వినుతి సేయుచు నెప్పుడు, వేడ్క మీఱ । నుండి రట మీఁదనా
నృపుఁ, డొనర నీవి । వలనఁ బడసిన ద్రవ్యంబు, వలన శివుని । మం
దిరం బెల్ల కాంచన, మయము చేసె॥ ౧౮౬ ॥ (మ) వెదకన్నేమిటి

వాతట తేదెటఁ దదు, ర్వీభత్సఁ దేశంబులో । నుదయిచ్చి శివతా ఖిలప్రజలు శ్రీ, దోదంచితౌన్నత్యము । గదియం జాలుదు ఋద్ధినీవ విలస, త్కాంతారకాగారు ము । ప్పదియొక్కండవ లీల పల్కి వినఁగాఁ, బ్రాపించుసత్సంపదల్॥ ౧౮౭ ॥

—(*) ముప్పది రెండవలీల. (*)—

(సీ.) ఏలీలచే సుంద, రేశుండు వలయము ల్విత్రయుంచెనా దాని, విశదముగను । విపింతు మీ కేను, మును సుందరేశుఁడు భిక్షా టనముసేయ్య, బ్రీతి దేవ । దారువనంబును, జేరఁగ మునిసతుల్లా రుని దౌసౌందర్య, మమరఁ గాంచి । మోహితులై వాని, దేహాసం స్పర్శ మేనియుఁ గోరియును జెంద, రైరి వారు॥ (గీ) కఠినకుచభా రలును రమ్య, కాయలను గ । ళితవలయవస్త్రకుంతల, యుతలుఁగా మ । శరవిదారితహృదయలై, సరవి వానిఁ । జుట్టుకొని వెంట నే గిరి, చోద్య మొదవ॥ ౧౮౮ ॥ (సీ) కొందఱు నిలు నిలు,మిందుము నీశ్వర యంచుఁ బ్రార్థించిరి, యందుఁ గొంద । ఱాచక్కఁదనము ను, జూచియుఁ బరితృప్తి నందని వారైరి, యందు నొకతె । ప్రేమ నొక్కతె పుష్ప, ము ల్వైచె నతనిపైఁ గొందఱు పలుకుఁ, గొంద ఱాభ । రణముల నొసఁగి వా, రలుపయోదధిఘృతక్షీరాది, కములగు సర్వవస్తు॥ (గీ) వులను వానికి నర్పించి, వలపు పుట్టఁ । జేసి రొకకొంద ఱతని సం, శ్లేష మెవుడు । సేయు డాసిరొ యప్పు డే, శివుఁడు దూర । గతుఁ డగుచు నుండు వారిఁ చాఁ, కంగ నీక॥ ౧౮౯ ॥ (క) మునివరు లందఱు నిట్లా । యన వైరాగ్యమును రోషి, దనురాగంబు । న్గనుఁగొని యత్తఱి విస్మయ. । మును బొందిరి వారు విప్ర, భూషణులారా॥ ౧౯౦ ॥ (వ) ఇది శ్రీమద్ధాలాస్యనాయకసోమసుందరేశ్వరలీల యని సమారాధితక్షులగు తాపసు లెఱింగిపా

త్రైత్య్రప్రవీణలగుచు తమ మెలంతుకల మారవికారంబు నాలోకించి భర్తలు మధురాపురీనివసద్వైశ్యజనంబులకు మీరు కొమరితలై జనించి యాసోమసుందరు సంస్పర్శంబారయుం డని యంగనల శపించుడుమా నిమానినీమణు లందఱు వైశ్యకన్యకలై యుద్భవించి నాఁడు నాఁటికిఁ బెంపొందుచు సంపత్సౌభాగ్యసౌందర్యసద్గుణంబుల ననుపమ లగుచు వేల్పుకన్నియలుఁ బోలె వెలయుచుండ॥ (క) జను లెల్లను మధురాపు। తనవిటకన్యకల యద్భు, తపుఁజక్కఁదనరా। బును గనుఁగొనియాశ్చర్యం। బును బొందుచునుండి రంతఁ, బురసంహరుఁడున్॥ ౧౯౧॥ (గీ) బిచ్చ మెత్తఁగఁ దిరుగు త, న్నెవ్వ రెవరు। దాఁకఁ బూచిరో యానేలం, తల స్పృశింపఁ। జక్కఁదనమున వెలుఁగున, నిక్కుచున్న। వృద్ధవైశ్యశరీరంబు, వెలయఁ దాల్చి॥ ౧౯౨ ॥ (సీ) ధవళవస్త్రము గట్టి, తలచీర నుత్తరీయంబును దాల్చి శం, ధంబు మేన। నంతయు నలఁది ర, మ్యంబుగాఁ గుంకుమతిలకంబు దీర్చి, వెలివలువను। బైవైచికొని పదా, బ్జమ్ములఁ బాదుక ల్దాడిగి డాకేలను, గొడుగుఁ బూని। యంటుజోడును గడే, యములు నుంగరములు ధరియించి మం● క, ప్పురపుపిడెము॥ (గీ) చేత మోమున వాసన, వెలువుమీఱ। శంఖశుక్త్యాదినిర్మిత, శబలవర్ణ। కటకములఁ బట్టుత్రాళులఁ, గట్టి యున్న। వాని భుజమున నిడికొని, వచ్చె నతఁడు॥ ౧౯౩ ॥ (క) కోమటి వీధిం దిరుగుచుఁ। గోమటివేసంబుఁ దాల్చి, కొని వచ్చి శివుం। డోముగుదలార కొనరే। యీ మెఱుఁగుంగంకణమ్ము, లెలమి ననవుడున్॥ ౧౯౪ ॥ (క) ఆవలయవైశ్య నవుడుజ। నావళిఁ గని విస్మయంబు, నందెను విటుఁ। న్యావితతి సుస్వరమ్ముగ। నీవిధమునఁ బల్కె నతని, కింపు దలిర్పన్॥ ౧౯౫ ॥ (వ) నాకిమ్ము నాకిమ్మని కంకణంబులు గల వారు లేని వారును సోత్సుకలై.

యడుగుడు నతండు వారి మృదుకర పల్లవంబులఁ బట్టికొని కన్నియా నీవుండవే యిచ్చటఁ గన్నెరో నీవిచ్చట నుండు మిచ్చెద నని మెల్లమెల్ల న నిట్లు పల్కుచు శుభకంకణంబు లొసంగుచుఁ దాను బట్టికొన్న వై శ్యకన్యకాకరపల్లవంబులను విడువం దమ్మె దానం జేసి వారెల్ల నా నందరసమగ్నలయ్యె నెల్లజనంబుల నెదుర నపహ్నావార్థంబులఁ జ్ఞాన్వి తలై యిట్లనిరి॥ (చ) వదల వదేమి మత్కరము, వైశ్యవరా యిపు డేను దల్లితో । నిది పెరిమయింతు నన్ను విడు, మీవిపు డంటు వచింప వాఁడు నీ కొడవడునింద నాకరము, నూనుటచేతను నేను వైశ్యుఁ డం । గద యని యిట్లు పల్కుచు న, గారపరంపరఁ గూర్చి పొవ్వు చుణ్॥ ౧౧౬ ॥ (గీ) వలయములను విలిచె, వైశ్యవేషి హరుండు । వాని కరము సోఁకి, వనిత లెల్ల । సుఖిత లయ్యెఁ గపట, సూక్తు ల బెదరింతు । రతని కపుడు వశ్య, లగుచు మఱియు॥ ౧౧౭॥ (సీ) తత్కరస్పర్శన, ముత్కచేఁ గ్రమ్మఱి కొందఱు గన్నెలు, సుందరేశు। మాయ నెఱుంగక, మఱియు మోహితలయి తాలిచి యున్న యం, దంబులైన । బహుకంకణంబులఁ, బగిలిచి సవ్వలయంబులఁ దొడుగు చుం, కంచు మోది । తాత్మలై వేఁడి యీ, యక తేగితేని సుంధ రనాథు శాస్త్రిని, బూరయు ధనుడు॥ (గీ) నగుచుఁ దొడుగఁ దొడఁ గ, సొగసైన వలయంబు । లతని. గుణితఁ గాంచి, యఖిలజనము । లబ్బురంబు నొంది, రంత నాతని చేయి । దగులఁ గల్గు సుఖము, దలఁచి వారు॥ ౧౧౮ ॥ (క) రేపటి దినంబు మొదలుగ । నీపగిదిం బ్రతిదినంబు, నిచటికి రమ్మా । యోపికతో ననవైశ్యం । బాపగి దిని వత్తు ననుచు, నావీధులలోన్॥ ౧౧౯ ॥ ( చ ) తిరుగుచు భ క్తవాంఛితము, తీర్చుచు నాతఁడు వార లిచ్చు తే । ద్వరవలయం బు మూల్యములఁ, దాఁ గొనఁ డమ్మెను విల్వ గొమ్మనాన్ ।

కారుఁడును వీడినబుడు వలయంబు క్రియంబు గ్రహింపనేను మో। ద
రసము మీఱఁ గైకొనెద, దానిని నాకును నేరే పొసంగుఁడీ॥ ౨౦౦ ॥
(శా) ఈరీతి న్వచియించు చమ్మ్రుచును దా,నింపొంద నారయూరిలో।
బేరు ల్మించిన వీధులం దిరుగుచు,న్భిముందు సచ్చిత్సుఖా । కారుండీ
శుఁడు సోమసుందరుఁడు స,ద్గభాగాలయం బంతటం । జేరంగాఁజని
కన్మాలంగ విలస,చ్ఛ్రీమూలలింగంబునన్॥ ౨౦౧ ॥ (చ) హరుని
కరంబు దాఁకుటనె, యాయన సత్కృప వైశ్యకన్యక । ల్సిరియు న
నామయత్వమును,జెల్వముఁ బుత్రులు గల్గి వేడ్క మై ।ధరఁ జిరకా
ల ముండి వర, తాపసులార యనంతరంబు పొం ది దిరి మృతి నట్లు
గాదె శివ,దేవుని కూరిమి గల్గు వారికిన్॥ ౨౦౨ ॥ (ఉ) వారలపు
త్రపౌత్రులును , వారల వంశ్యులు నెల్ల మాన్యులై । తారకజిత్తుఁ
బోలి యతి, ధర్మరతాత్ములు దానశీలురున్ । వారు నిరంతరంబు
దురి,తవ్రజభీతులు ద్రవ్యవంతులు । న్సారమనస్కులు న్శివుని, శాసన
సంగతి నైరి వింతగన్॥ ౨౦౩ ॥ (గీ) కోమటుల వంగసము నాఁ
టఁ,గోలెఁ బుడమి । నట్టె గొప్పది యిట్లు ప్రా,లాస్యవిభుఁడు। బే
రి రూపంబు దాలిచి, ప్రేమిఁ బ్రోచె,। శాపసంజాతలగు వైశ్య సం
తుల నెల్ల॥ ౨౦౪ ॥ (చ) ఎవరయిన న్జగత్ప్రభు మ,హేశుని యీ
శుభలీల భక్తితో । నవిరతముం దొడంగి విని,రేనియు వారలుపుత్రి
మిత్రబం । ధువితతితోడఁ గూడికొని,దొడ్డసుఖంబుల నిందుఁ బొంది
యా । శివపద మక్షయం బవలఁ,జెందుదు రెంతయు శంకలేదిటన్॥
౨౦౫॥ (క) కలుషముఁ బోనడిచియు ని । చ్చలుఁ గన్యాకాంచ నా
ది, సకలఫలంబు । ల్గలిగించెడు ద్వాత్రింశ । త్సలలితశివలీలయిది
యౌ,సంయములారా॥ ౨౦౬ ॥ (వ) అని యగస్త్యముని కుంభజుం
డు వక్కాణింప విని వసిష్ఠాదితాపసు లవ్వలి వలిమలల్లుని లీల మెచ్చిం

గింపు మనుటయు॥ (శా) బృంధారణ్యవిలాససంచరణసం, ప్రీతిస్ఫుర
ద్వత్స గో. । విందా నాకవిభుప్రయుక్తజలము, గ్వ్రస్తవిస్తారితా।
మందప్రస్తరవర్షసంజనితభీ,మద్గోభనిమోచనా । నందశ్రీముకరం
దచిత్తజలరు,ణ్ణందాదిగోపాలకా ॥ ౨౦౭ ॥ (క) గుణయుత గుణ
రహితా యీ । క్షణత్రికాస్పృశ్యమాన, సజ్జనచేతో । గణితాం
ఘ్రియుగ్మ, ఫణిభూ । మణ రవికోటిప్రకాశ, శైలసుతేశా॥౨౦౮॥
(ద్రుతవిలంబితవృత్తము) పరమపావన, పాదసరోజకే । సరదుపా
శ్రిత,శంకరముఖ్యరి । జరమనోఘన,రాజవిరాజితా । పరమసుస్థి
ర,వాక్యసుపూజితా॥౨౦౯॥

(గద్యము)

ఇదిశ్రీరాధాకృష్ణకృపాకటాక్షప్రాప్తకవితాప్రమేయ శ్రీ రాజగోపాలకృష్ణయాచేంద్ర మహారాజాజ్ఞావిధేయ తిరుమల సెట్టిసుబ్బన్నదాసపౌత్రనాదన్న దాసపుత్రసుగుణావాస జగన్నాథదాస ప్రణీతంబయిన శ్రీమద్ధాలాస్యమాహాత్మ్యంబను మహాప్రబంధంబునందు రాజశేఖరపాండ్యనిమిత్తంబుగా సోమ సుందరుండు వ్యత్యస్తతాండవం బానరించుటయుఁ గు లోత్తుంగపాండ్యునికి బ్రాహ్మణస్త్రీవధాదికథావిధం బెఱిం గించుటయు జననీజనకద్రోహియగు విప్రుని నిష్పాపుం జేయు టయుఁ జిత్రయుద్ధమ్ములో సిద్ధుని తల ఖండించుటయు నన్న ప్రేషితభుజంగంబును బింవత్వంబు నొందించుటయుఁ బశు రాజును వృషభాద్రిం జేయుటయు నాసమయంబున శ్రీరా మచంద్రుఁ డచ్చటికి వేంచేసి స్వకార్యంబు పొందె సోమసుం

దరం బ్రార్థించి యనుమతి వడసి చనుటయు సుందర సా
మంతుఁడు స్కందకేశ్వరప్రీత్యర్థంబు రాజభాండాగారమందు
న్న యెల్ల ధనంబు వ్యయంబు సేయుటయు నతనికిఁ గో
రిన పగిది సేనలం బూపుటయుఁ గులశేఖర పాం
డ్యునికి నీవీ దానం బొనర్చుటయు మౌని
వనితల శాపక్రమంబును న్గతియు
విక్రయంబు నను
కథలం గల
చతుర్థాశ్వాసము
సంపూర్ణము.

శ్రీకృష్ణార్పణమస్తు.

## శ్రీరస్తు

## హాలాస్యమాహాత్మ్యము

### పంచమాశ్వాసప్రారంభః

(క) శ్రీకౌస్తుభమణిశోభా । స్తోకఘనకవాటవక్ష, సూనృతప
క్షా । లోకశుభప్రభవిష్ణూ । రాకేందునిభాస్య రవ్య, రాధాకృ
ష్ణా॥ (వ) దేవా యగస్త్యుండు వసిష్ఠాదిమునులం జూచి యతిస్త్రీ
ల కేలిలచే సోమసుందరుం డష్టసిద్ధు లుపదేశంబు సేసె దాని నెఱిం
గించెద వినుండని యిట్లనియె॥ (సీ) కైలాసముఖ్య శం,కరవరక్షేత్ర
ములందు జనించిన,యట్టిలింగ । ములకన్న ముందుగాఁ, బొసఁగను
సప్తపాతాళమూలము నుండి,తానులింగ । రూపిమై లేచెను, దూ
ఢిగా సుందరేశ్వరుఁడు గావున దాని, సనకుఁ డాది । గా మునుల్మూ
లలిం,గ మని వక్కాణించి రాలింగ మేరజ,తావలాదు॥ (గీ) లగును
హాస్థలములయందు,నంకురించెఁ । గాన లింగమ్ములందెల్లఁ,గల శివుం
డు । దాన నుర్వ్యాఁడు తాఁబర,తరుఁడును బరి । పూర్ణుఁడును
బరశివుఁడుఁ బ్ర,భుండు హరుఁడు॥ ౨ ॥ (వ) కైలాసాది నిఖిలస్థా
నమ్ములయందు సంతతమ్మును దర్శన మ్మొసంగుచుండు ॥ (సీ) కై
లాసభూధరా,గారుండు కమనీయనీపాటవీశుండు, పాపహరుఁడు। వ
టమ్మూలపీఠిక,వసియించి నందిభృంగ్యాదుల కితరగ,ణాధిపులకు । సక
లాగమంబుల,శంభుధర్మమ్ముల నెల్లను జెవులకు,నింపుమైన । తత్త్వ
శాస్త్రమ్ములఁ,దా మధురంబుగఁ జెప్పెయు వెండియు,దివ్యఫణితి॥ (గీ)
సనకుఁడు సనందనుఁడు సనా,తనుఁడుమతిస । నత్కుమారుఁడు మొ
దలుగా,నమద శేష । భక్తజనులకుఁ బేర్మిమైఁ,బలికె దివ్య । భవ్యగాథలన
త్తఱిఁ, బ్రస్ఫుటముగ ॥౩॥ ( వ ) కుమారమాతృస్థానీయలగు నా

ముగురు యక్షిణులు భస్మోద్ధూళిత సర్వాంగులును రుద్రాక్షాంక
కళేబరలును జటిలలును భక్తియుక్తలును గృతలింగార్చనక్రియలునున
గుచుం జనుదెంచి మహాదేవునికిం బ్రణమిల్లి ముదితాశయలై యిట్లని
తి॥ (౪) సంసారసాగరపరి । ధ్వంసి పదాంబుజపరాగ, దండధ
రాగి । హంసస్వరూప సదయ ప్ర । శంసింపవె యష్టసిద్ధి, సంగ
తిమార్గముల్ ॥ ౪ ॥ (మ) అని ప్రార్థింపఁ బినాకపాణి ప్రమథా,
ధినాధీశుఁ డార్యామనో । ధనచోరుండగు శశిధరేశుఁడు సమస్తజ్ఞుం
డు సంభాసితా । ననుఁడై యట్టులె యంచుఁ బల్కె ముదిలో,నం బు
ట్టు మోదంబుతో । వినిపింపంగఁ దొడంగెఁ జేటపడఁగా, వేఱ్వేఱ
నాసిద్ధులన్ ॥ ౫ ॥ (వ) పరిపూర్ణయుఁ బరశక్తియు మాయయు
నద్వైతయు నగు మహేశ్వరి భావనామాత్రంబున సంతుష్టయై య
ష్టసిద్ధు లొసంగు నట్టి నవావరణసంయుక్తయు నవనాదస్వరూపిణి
యు నగు నదియే యేనని శీఘ్రంబుగ భావింపుఁ డణిమాద్యష్టసిద్ధుల
చేత నితరశక్తులచేత సంవృతయైనదియు మదంకసన్నివణ్ణయు నగు
దానిని బూజచేఁ దృప్తిఁ బఱుచుఁ డీక్షాతృజ్ఞానజ్ఞేయరూపమును జగ
దాదికారణమును బూర్ణాహంతాత్మకమగు పరంజ్యోతిని శుభ్రంబు
షాంజె భావింపుఁ డాసమస్తదుఃఖాపహారిణియు సమస్తానందదాయి
నియు నగు మహాదేవమూలవిద్య నెల్ల సిద్ధులు సిద్ధించుకొఱకు జపిం
పుఁ డని సిద్ధ్యుపాయంబు వివరించి సర్వజ్ఞుండుదయాళుండు నగు మ
హేశుండు వచింపుచుండ నమ్మెలంతలు కర్మవశంబునఁ బరాకుఁ జెం
ది యున్న నపుడు వారిం గని వృషభధ్వజుండు మీర నాదరయుతలు
మీకు జ్ఞానంబు గలుగదు గావున నజ్ఞానంబున శిలారూపధారిణులై పు
డమి నుండుం డని ॥ (మ) శపియించె న్వటమూలవాసియగు నా,
శంభుండు కోపంబున । న్విపులాకారసమస్తయక్షిణులు త, ద్వేళన్

భయంబంది కం । పపరీతాత్మశరీరులై వినయసం, పద్యుక్తచిత్తం
బుచేఁ । ద్రిపురారాతికి మ్రొక్కి సన్నుతుల నెం, తేఁ జేసి యా శి
ష్యులట౯॥ ౬ ॥ (ఉ) అంద ఱు చేరి దేవ భవ, దంతిక మెప్పుడు నెం
దు హార మే । మెందు శిలాత్వ మొంది వసి, యింపఁ గలార ము
గ నీశ్వరా । నందితుఁడై హసించుచు మ, నంబున నక్కుటిలంబు
నూని యా। యిందుసమానవక్త్రులకు, నిట్లను శాపవిముక్తి పద్ధతి౯॥
౭ ॥ (సీ) పాండ్యదేశంబునఁ, బ్రచురమై పట్టమంగళ మను గ్రామం
బు, గలదు దాన । శాఖావృతైక యో, జనము నభోమార్గరోధ
కమ్ము బహుప్ర, రోహాయతము । విపులసుందరపర్ణ, వితతిపూ
ర్ణము దివ్యశక్తియుక్తము పాంథ, శరణమైన । వట మున్న దిఁ
క మీరు, వరశిలాత్వము నొంది వెలిలోఁ దమంబుచే, వెలసి దాని ॥
(గీ) క్రింద వేయేఁడు లుండుఁడీ, క్షితిని మధుర । యనఁగ మాయ
క క్షేత్ర మ, నాది యలరు । నందుఁ గల దతిపావన, సుందరేశ। నా
మమగు మూలలింగంబు, భామలార ॥ ౮ ॥ (గీ) అందు బహుయు
గముల నుండి, యనవరతము। దర్శనం బిచ్చుచుండుదు, దాని నుండి,
వెడలిగురుదేహ మూనిమీ, కడకు వచ్చి।యష్టసిద్ధ్యుపదేశంబు, నాచరిం
తు॥ ౯ ॥ (క) మీ రపుడు శాపవిరహిత । లై రుచిరప్రథమరూప,
మంది పిదప నా । చేరువ నాజ్ఞాబలమునఁ । జేరెద రని యానతి
చ్చె శ్రీశివుఁ డంత౯॥ ౧౦ ॥ (క) తేవము పాదము మదిలోఁ బ్రో
దిగొన శిలాస్వరూప, ములను బొరసి యా । పైదలు లుండిరి శంభు
ని । యాదేశంబున వటద్రు, మాధోభూమి౯॥ ౧౧ ॥ (వ) అంత
నిక్కడ॥ (క) గణనాథులతోడను ముని । గణములతోడను బ్రసం
గ, కలన సలిపి యా । త్రిణయనుఁ డింటికిఁ జనెఁ ద । త్క్షణంబునం
దీశ్వరుండు, నైదండ యిడ౯ ॥ ౧౨ ॥ (క) తరువాత నేయేఁడు

లు । జరిగిన వెనుకను దయార్ద్ర , సక్తుఁడు మధురా । పురవాసుఁ డు గురురూపము । ధరించికొని యచటి కేగి, తద్వని తలకున్॥౧౩॥ (వ) అష్టసిద్ధుల నుపదేశించిన నయ్యక్షిణులు సిద్ధిప్రభావంబు మెఱయ నెల్లకడల నాకాశగమనం బాదిగా నన్నియు నతిముక్తి జేయుచుఁ బూర్వరూపంబులం బొరసి సర్వవిజ్ఞానసంయుతలై కైలాసాద్రి కేగి శంకరసామీప్యం బందిరి॥ (క) ముప్పదిమూఁడవ లీలను । జెప్పితి ని ట్లీశ్వరుండు, సేసిన దానిన్ । దెప్పకవినినం జదివిన । నొప్పుగ న య్యష్టసిద్ధు, లొదవు నరులకున్॥ ౧౪ ॥

—(*) ముప్పది నాల్గవలీల. (*)—

(సీ) ఏలీలచే సుంద, రేశుండు కాననచ్ఛేదియౌ వ్యోమేశుని, కా దరమున । ద్వారంబు దెలిచెనో, దాని నెఱింగింతు నల కాననచ్ఛే ద, కాభిధాన । చోళభూమీశుండు సోమసుందరభక్తుఁ డఖిలశాస్త్ర జ్ఞుఁ డీ, యవనిఁ గలఁడు । హారకేయూరము , ఖ్యాభరణమ్ములఁ గ ర్పూరకుంకుమ, గంధసార॥ (గీ) ముఖవిలేపనముల, మొగి మాని రు ద్రాక్ష । మాలికలను దాల్చి, మఱియు నెల్ల । యంగసంధులందు, నమల భస్మ మలంది । ప్రత్యహంబు నతఁడు, భక్తి గలిగి॥ ౧౫ ॥ (క) ఉపచారంబుల నన్నిట । నపరిమితి యొనరించె నిత్యుఁ, డైనశివు నకు । జపియించెను బంచాక్షర । విపులమహత్త్వాభిరామ, విశ్రుత మనువున్॥ ౧౬ ॥ (క) యుగము తుదను గామాక్షీ । భగవతి సదనం బదెల్లఁ, బ్రశిథిలమై యుం । డఁగఁ జూచి యడవి నెంతయుఁ। దెగ నఱికించి రచియించె, దేవీగృహమున్ ॥ ౧౭ ॥ (క) నాఁడు మొదలు కాంచియనెడు । వీ డేలెతి తేనివిపిన, విచ్ఛేదకుఁడం । బాడుచు నుందురు రిలలోఁ । బ్రోడలయిన యెల్ల జనులు , బుధవరు లారా॥ ౧౮ ॥ (సీ) కరిపానదిం గ్రుంకఁ, గామాక్షిఁ బూజింప

గౌరి పౌరాణికు, ల్గాంచ నటకు । నొకనాఁడు చనుదేర, నుర్వీశ్వ
రుఁడు గాంచి వారిచే క్షేత్రప్రభావములను । విన్నుచుండి హాలాస్య
విపులాను భావంబుఁ దీర్ఘవైభవమును, దివ్యశైవ । లింగవైశిష్ట్య
మ్ము, సాంగంబుగా విని యచ్చెరు వంది హా, లాస్యమునకుఁ ॥ (గీ)
బోయి సుందరనాథునిఁ, జూడగనంగ । నెప్పు డౌనగూడు ధన్యుఁడ
నెప్పు డగుదు । ననుచు నరపతి చింతాబ్ధి, మునుఁగ భక్త । వత్స
లుఁడు సుందరేశుఁడు, స్వప్నమందు ॥ ౧౯ ॥ (శా) ఈవాక్యంబు
వె ధ్యేయ నన్నుఁ గని ర, మ్మిచ్చోటికి న్నాఁగ స్వ । ప్నావస్థం ద్యజి
యించి లేచి త్వరగా, నాతండు వేషాంతరం । బావెన్క నెవ్వఁడుఁ
గొప్పుఁ జాల్చికొని య, న్యాజ్ఞాతుఁడై గన్తుఁడం । బేవ చ్చెన్మధురా
పురంబునకు నెం, తే భక్తిమై నయ్యెడన్ ॥ ౨౦ ॥ (వ) వచ్చి ॥ (క)
పాఱుచు వేగవతి యనెడు । నేఱు మిగుల నుండ దాఁటి, నేగుట
కొఱకై । యాతఁడు శక్తి చాలక । తీఱని వగఁ దలఁచె నిట్టి,
తెఱఁగున మదిలోన్ ॥ (ఉ) ఈనది యేయుపాయమున, నేని తరిం
చిన వైర మూని నా । పైనఁ జలంబు చాలఁ గల, పాండ్యనృపా
ళ్ళుఁడు నాదు రాకయుఁ । ద్యా నెఱుఁగంగనే దురము, తప్పక చేయు
ను గాన నప్పుడే । యీనది మానవాధిపుని, సిద్ధుఁడగ్రుద్ధులఁ గెల్వనై
ట్లగున్ ॥ ౨౨ ॥ (వ) అని ॥ (క) ఈరీతి నదికి నుత్తర । పార
మ్మున ఖిన్నుఁ డగుచు, బహువాక్కులఁ గాం । తారచ్ఛేదకుఁ డప్పు
డు । మేరుధనుష్కునకి భక్తి, మెయి నిట్లని యెన్ ॥ ౨౩ ॥ (సీ) హా
లాస్యవాసి యో, హాలాహలవిషాపహా దేవదేవ శ, క్రాదివిబుధ
పూజితపాదుక, రాజితయుష్మన్మహాక్షేత్రమును గను, భృతిసంభృ
తవిమానమును నమ్ర, తస్వరూపమును స్వయంభూతము నగు మృత్య
సుఖింగ । మును జూడ వచ్చితి, జనపతియును నదియును సహాంచ

భూజ ౭౩, యనదియొద్ది॥ (గీ) నీవు సెలవిమ్ము శరణంబు, నీవె నా
కు । ననుడు సుందరనాయకుం, డును దదీయ । దీనవాక్కుల విని
కృపను, వానిఁ బ్రోచు । మనముతో నిట్టు లాక క్రియ, నొనరఁ జేసె॥
౭౪॥ (వ) ద్వారరక్షకులు కోటవాకిళుల నన్నింటి మూసి మీనము
ద్ర వేసి తమతమ నెలవుల నుండఁ దత్సమయమ్మున నుత్తరప్రాకార
మధ్య మండలి వాకిలి వెలిచి మహాద్భుతవేషంబు దాల్చి సోమసుంద
రుండు తావేంచేసి వేగవతీనదినినిమేసంబులో సికతాశేషంబుగా నా
నదీకాంతారచ్ఛేదక మేదినీశు నర్ధరాత్రమందుఁ దోడ్కొని వచ్చి
హేమపద్మాకరతీర్థమందు మజ్జనం బాడించి తమోవృతంబైనసర్వాం
బుం గనుంగొన వానికి దివ్యదృష్టి యొసంగి తొలుతం గ[illegible]మయుని
మీనాక్షీదేవి మూర్తిం దద్విమానంబునుం జూపి పిదప స్తంబేరమం
బులును గంఠీరవంబులును గణనాథులును వహించి యున్న యాత్మీయ
విమానంబును సద్భూతానాదిలింగంబును దర్శింపఁ జేసెనంత ॥ (గీ)
అమ్మహాలింగదర్శన, మైన యంతఁ । బులకితాంగుండు గద్గద, గ
ళుఁడును నయి । హర్షజాశ్రువు లురుల న, త్యంతభక్తిఁ । బరవ
శుండయి చోళభూ, పాలకుండు॥ ౭౫ ॥ (క) వినుతింపుచుఁ బంచా
క్షర । మనుమనువు జపించుచును స, మాహితుఁడై వం । దనము
ను గానంబును న । ర్తనమును బొనరించుచుండెఁ, దత్సన్నిధిలోన్॥
౭౬ ॥ (క) దాసులకును జింతామణి । యా సోముఁడు వాని భ
క్తి, వరసీ సదయుఁడై । ధాసిలి యొసంగె నన్నిటి । వాసిగ దు
ర్లభములైన, వరకామములన్॥ ౭౭ ॥ (వ) మఱియును॥ (క)
బాబాఁడగు పాండ్యునితో । నీవాలము సేయుఁ జాల, వెడపక పొమ్మం।
చ్చావలి గట్టునఁ జేరిచి । భూవరు ఫాలమున బూది, బొట్టిడి యా
మైన్॥ ౭౮ ॥ (గీ) సిద్ధరూపధరుండగు, శివుఁడు సుంద । రే

కుండంతహీనతుం దమ్యో , నెదను విస్మ । యమువనచ్ఛేదకోర్వ
కుc, డంది శంభు । దయ దలంచుదు నాత్మప, త్తనముc జొచ్చె॥
౨౯ ॥ ( ఉ ) క్రమ్మఱ వచ్చిభక్తజన , కష్టహరుండు హాటకం
దు ద్వారభో । దమ్ము స్వయం కృతమ్మును బి , ధానము చేసి సృ
పాంక ముంచి యా॥ పిమ్మట సద్విమానమునc,బ్రేముడి గన్యకా
మీనకేత్రతో । నిమ్మ మంచమధ్యమున,నెంతయు నుండెను సౌఖ్య
మందుచున్॥ ౩౦ ॥ (చ) తలుపు తెరల్చి పైగుఱుతు, దప్పcగ నుం
చుటc గాంచి వేగc గా । వలిజను లప్ప పాండ్యమహీ, వల్లభుcడో
కులభూషణాఖ్యుతోc । దెలియcగ విన్నవించుదును,దిగ్భ్రమిమిమెంతి
యతండు మీరలుం । గల తెఱc గారయుండు త్వర,గా నని యాన
తి యిచ్చె నంతటన్॥ ౩౧ ॥ (చ) ఎల్లడ నెల్లవా రరసి,యీగతిఁ నె
వ్వc డొనచి నాcడొభూ । వల్లభ మేమెఱుంగcగల, వారముగా
మది సుందరేశుcడే । దెల్లముగా నెఱుంగు నని,తెల్పcగc బాండ్యవి
భుండు భోజనం । బొల్లకయే పరుండె నవు,డుస్వప్నయిం గడు నా
తcచిత్తుcడై॥ ౩౨ ॥ (మ) కలలోcగృత్రిమకారిభవ్యమధురా,కాం
తుండు శంభుండు భూ । వలయాధీశుcడు రాజపూజితుcడురా,స్వ
ర్యుండునా వానికిన్ । దెలుపు న్దోడనె లేచి యాతcడు మహా,దేవో
క్తులం జెప్పె మం । త్రులకు న్వారలు దేవు పెక్కులతకున్, మోదించి
రగ్గించుచున్ ॥ ౩౩ ॥ (క) మునుపటి కంటె శివుని దయం । దును
గులభూషణుcడు భక్తి,తోనుండె హరుం । దును వానికిదీర్ఘాయు
స్సును గామమ్ములును ప్రీతి,చొప్పడ నొసcగెన్॥ ౩౪ ॥ (క) కాం
తారచ్ఛేదకథా । కాంతుని కొఱకెద్ది సేయc, గాc బడెనాయు
మా । కాంతానాథునిచే నది।కాంతారభయం బడంచుc, గడుభక్తి
వినన్ ॥ ౩౫ ॥ (క) వచియించితి సౌందరనా । థు చతుస్త్రింశ

యగు లీలఁ, దొడ్డ్ నఖిల । ప్రచురాభీష్టము లొసఁగును । ఖచరేశు
ని గోవు రీతి, గానది వినినఁ॥ ౩౬ ॥

—(*) ముప్పదిమూడవ లీల. (*)—

(సీ) కులభూషణనృపాల, కుఁడు శివపద మొందినంతఁ దత్సు
తుఁడు శౌ, ర్యాదిసద్గు । ణయుతుండు సామంత, చయసేవ్యుఁ డంగ
ధికృతమన్మథుండు రా, జేంద్రనాముఁ । డత్యుగ్రుఁడై మధురకుఁ బ్రభ
వుని కృపచేత లీలమై రాజ్యంబు, నేలుచుండ । నితనికిఁ దనకూఁతు, ని
చ్చి సంబంధంబు దగఁ జేయఁ బూనికాం, తారభేది॥ (గీ) చోళుఁ
డొక యోపు నంపె భూ, పాలమౌళి । పాండ్యపతి దాని నాలిం
చి, ప్రావృతముల । మహితచేతస్కునికిఁ జోళ, మహీవరునికి నంపెస
ద్గుణయుతుఁడగు, నాప్తుచేత॥ ౩౭ ॥ (వ) అతండును బ్రతి వస్త్రం
బులు పాండ్యనరపాలుని కంపె నిట్లుండఁగఁ గాలంబు జరుగుచుండ రా
జేంద్రుని తమ్ముండు దురాత్ముండు లసితపరాక్రముండు రాజసింహ
నాముండు చోళరాజతనూజం గైకొనం జమూసమేతుండై చనుదెం
చిన నప్పుడు కాంచీపురాధీశుండు తన బలిమియు వాని బలిమియుం
దెలిసి యతనికిఁ దన తనయ నీఁదలంచి రాజసింహు నెదుర్కొనిపిసఁ
డిప్రాల చేతను ముత్తియమ్ముల చేతను, వానిని యథాన్యాయంబుగ న
ర్చించి యతని రాజరాజవైభవంబుతోఁ బుడమికిఁ గాంచివలెమించు
కాంచికిం దోడ్కొని వచ్చి వరవేషయగు నిజకన్యక నతని కొసంగిత
మసంపదకుఁ దగిన వేడుక సేసి యల్లుండగు రాజసింహునితోడం గూ
డి చోళభూపతి కతిపయదినంబులకుఁ బాండ్యభూపతినిజయుగపందలం
చు నంత॥ (క) అన్నకును నిశ్చయించిన । కన్నెను జేపట్టి నట్టి, ఖ
లుఁడౌ తమ్ముం । డన్నను బొలియింపఁగఁ దొడ । కెన్నిదగాయుఁ
గగుదుఁ జోళ, విభుమణితోడన్॥ ౩౮ ॥ (వ) ఇరువురు సైన్యయు

త్తులయి, యాత్రి మహామధురాభిధానమౌ । ఊరికి సమీపమైన దెస,
భూమికి వచ్చు పెంచింగి పాండ్యభూ । వరుఁడతిశూరు నిద్ధబలు, వర్ధి
తునిఁ జోళనృపాన్వితు న్సహో । దరుఁ గని తేజము న్బలముఁ, ద
క్కువ గాఁ దనకుంట భీతుఁడై ॥ ౩౯ ॥ (క) దాసుల కిష్టము లో
సఁగెడు । నాసుందరనాథునందు, నతిభక్తిశ్ర । ద్ధాసహితుం డగు
చుఁ దదా । వాసమునకు నరిగి వగవు, వలదని మదిలోన్ ॥ ౪౦॥ (సీ)
పాండ్యుండు వలగొని, ప్రణతు లొనరించి బహువిధస్తుతులచేఁ, బ్ర
స్తుతించి । యఖిలార్థదాయకం బం, చాక్షరి జపియించి సాంజలి బం
ధుఁడై, యాత్మజయముఁ । దత్ప్ర రాజయముఁ బ్రా, ర్థనఁ జేయ శంభుఁ
డు సర్వజ్ఞుఁడును సర్వ, సంగతుండు । భక్తకృపాళుండు, పలికెది
వ్యోక్తులచే వగవకు మని, చెప్పియాల॥ (గీ) డించినీదగు కోర్కె
ఘ,టింతు నేను । వేగి నంతన వేగ నీ, వేగి వారి । నిద్దఱ నెదిరించ
పోట్లాడు, మెదను జింత । విడువు మనవిని యాపాండ్య, విభువరుం
డు॥ ౪౧ ॥ (వ) ధన్యుండ నైతి నని సంతసించి ప్రభాతం బగుడు
భస్మంబు రుద్రాక్షమాలికలను దాల్చి తనకుం గల యంత మెల గో
ల్గూడి మహాలింగంబు నెదుటఁ బునఃపునఃప్రణామంబు లాచరించి
వలగొను రీతి నభియాతిం గూడఁ దరలిన॥ (ఉ) అత్తఱిఁ జోళరాజ
యుతుఁడై యనుజన్ముఁడు రాజసింహుఁడో । క్కుత్తునఁ బెక్కు
సైన్యకుల, నేపున నైపుఁ గవియించి తాఁకినన్ । దత్తఱ మంద కన్న
యును, దంచితసింహనినాదమొప్పఁగా । మొత్తఁగ నోహటించె వ
రి, మోహర మెల్లఁ గలంక నొందఁగన్ ॥ ౪౨ ॥ (క) బహుసైన్య
ంబులు గలిగిన । సహజాతుం డన్న సేయు జగడము గని తా । రాజ
సింహుడనేగి చమూ।సహితుండగు బాహవంబు, సలుపంబూనెన్ ।
౪౩॥ (సీ) ఉభయసైన్యములకు, నుగ్రయుద్ధ మ్మతిన్ప్రత్యేక బంధమ్ము

నితాంతత్రస్త్ర । పాతన మ్మయ్యె నా,బలగమ్ము లోకజాము కలహాం
చి మధ్యాహ్న,కాలమగుడు । నత్తతి వేసవి,యగుటచే దీపించునిం
గలంబులం బోలు,నెండపలనఁ । జోళువరూధిని,శుష్కించి భువిం బ
డెఁ బాండ్యవాహిని దప్పి,బడలి యెచట॥ (గీ) దొరకనో నీరమం
చును,దురము మాలి । యరుగుచుండశివుండు దయాళుఁడు నిజ । భ
క్తులను బ్రోవఁగాఁ జలి, పంది లోకటి । మాయఁ గలిగించెరణరం
గ, మధ్యమందు॥ ౪౪ ॥ (క) తొలిచదువ్రల కంబంబుల । వెలిగ
దు మంచమ్మువచట,వెలయించి జగ । స్థలయందు దాని మధ్య। స్థ
లమునఁ గూడుండి యిట్లు,దర్శన మొసఁగెన్॥ ౪౫ ॥ (సీ) మం
జుళశింజాన, మంజీరలసితపాదాబ్జుండు వ్యాఘ్రచర్మాంబరయుత।
కటితటుండు భసిత,కాంతరుద్రాక్షమాలాలంకృతమనోజ్ఞాంగుఁ
డు మతి । సౌందర్యజలనిధి, సంభూతపూర్ణేందు వదనుఁడు దప్త
ను,వర్ణవర్ణ।వజ్జటా జూటుఁడు , స్వర్ణాద్రిశోభుఁడు కనకమ
యాభ్యాంశ,కలితుఁడు నగు॥ (గీ) తపసివేసంబు దాల్చినం, దరవిభుం
డు । నిజకపర్దస్థగాంగేయ,నీరభరిత । ఘనఘటము మాయ బల
మునఁ,గల్పితంబు । సేసి ముందిడుకొని యుండు,శేఖరుండు॥ ౪౬ ॥
(వ) దాని నుండి వెడలిన జలంబులు పాండ్యరాడ్భటుల కొసంగఁ
గుంభకంఠసమీపస్థరంధ్రనిస్సృతోదకధార యొక్కండె పెక్కుధార
లయ్యె॥ (చ) అమలసుధారసంబునప,హాస్యమౌనపఁగఁజాలునీటిచే నా
మునముఁ లోనఁ బాండ్యనియు,నీకిని దృప్తిని జెందిహృష్టమై।ప్రమదమఁ దే
జమున్బలము,బాగుగఁ గల్గి జవంబుతోడ నా । లమునొనరింపఁబూనెను
అ,లంబరిపంథులతోడ నయ్యెడన్॥ ౪౭॥ (క) సలిలము లేమిని జోళుని । బల
ములనేకంబులయ్యెఁ, బాతెను వేగ । స్థలునిలుమని బోళన్నృపుఁడు ।
నిలుపఁగ నాకఁడైన నిలుకఁ నిఖిల దిశలకున్ ॥ ౪౮ ॥ ( గీ )

అయిన నొక జాము మాత్రమా, హవము సేసి । రాజసింహుండుఁ
జోళుఁడు, రణతలమునఁ । బ్రాణమాత్రావశిష్టులై, పట్టువడినఁ । బ
రఁగుముద మందెఁ బాండ్యభూ, పాలకుండు॥ ౪౯ ॥ (గీ) అట్లు వి
మోదులగు వారి, నభవు నెదుటఁ । గట్టి పెట్టిన యంతనే, కరుణ
మింట । నేనుసేపని దీర్చితి, నిపుడు వీరి । నాత్మ కింపుగఁ బోవఁ
బొమ్మనెదు పల్కె॥ ౫౦ ॥ (వ) దానిని రాజేంద్రుఁడును రాజ
సింహుఁడును జోళభూపాలుఁడు నితరులు నాకర్ణించిరి ॥ (మ) హర
భక్తుండును ధర్మతత్పరుఁడుఁ దాం, డ్యాధీశుఁ డాట న్నృపం । బరి
పాలించెను రాజసింహు తనుజుం, బ్రత్యర్థిఁ జోళప్రభుం । దరువా
తం దివసంబు లైదు చనఁ, దత్పాండ్యుండు కీర్తించిరా । పరుఁడై
చోళుని సేనతో విడిచి సం, పంబోయె వాఁ డూరికిన్॥ ౫౧ ॥ (క) కని
కర మొప్ప దురాత్మునిఁ । దన తమ్ముని జిన్నపసులఁ, దగ నిల్పి మ
నం । బున రాజేంద్రుఁడు శివపద । వనజంబులు గొల్చుచుండె, వ
దలని భక్తిన్॥ ౫౨ ॥ (క) ఉదకము నొసఁగిన శివుని । న్సదమల
చేతస్కుఁడైన, జనపాయకుని । న్ముదితులయి జనములెల్లను । బొ
గడిన యబ్బురముతోడఁ, బొగడిరి జగతిన్॥ ౫౩ ॥ (క) విను మా
త్రి నెల్ల శుభముల । నొనరించు నిరంతరంబు, నుగ్రకృతంబై । తే
నరెడు ముప్పది రెండవ । దనఁ బడియెడు లీల యిది మ, హాముకు
లారా॥ ౫౪ ॥

—(*) ముప్పదియారవ లీల (*)—

ఏలీలచే సు[illegible]ద, రేశుండు సిద్ధుఁడై రసవాదము నొనర్చెఁ, బ్రా
కటముగఁ । దెలిపెద దానిని, దేటగ మునులార మీరు దృష్టమనము
ను, బురము దనరు । నది సర్వజనమ్మునో, హారము నిర్మాణ[illegible]జార
[illegible] । వగు నందు వారిజా[illegible]

ధాత్రీశభూషణంబులఁ దాల్చి, పుణ్యాత్మైన॥ (గీ) శైవులకు నెల్ల భ
క్తిచే, సేవఁజేసి । దానసంతుష్టమతియయి, తరుణి యొకతె । హే
మనాథాఖ్య సుగుణాబ్ధి, రామ గలదు । శివపదధ్యానసంవృత,చిత్త
యగుచు॥ ౨౨ ॥ (వ) శ్రీమత్పుష్పవనేశ్వరుండును స్వయంభూతుం
డగు శంభునిఁ బూజించి పూజావసానపర్యంతమందు శుద్ధనృత్యం
బొనరించుచుండు మఱియు ననుదినంబు నుషఃకాలంబున లేచిమజ్జనం
బాదిగా నైనయవి నిత్యకృత్యమ్ములు నిర్వర్తించి పిదప శివునిం
బూజించి తొల్లి సూర్యపూజితుండగు సూర్యనాథేశ్వరునికిఁ బ్రదక్షి
ణనమస్కారస్తోత్రంబుల సంతుష్టిం జేయుచుండు॥ (శా) ఆక్షేత్రం
బు మహత్త్వముగణనసే, యంజాలు నేపూరుషుం । డాక్షేత్రో
ద్భవపాంసువుల్ శివునిలిం, గాకారముంబొందెనా । నక్షత్రేందుర
వుల్ ప్రదక్షిణగతి, స్గౌరీశు సేవింతురా । సుక్షేత్రంబును ద్రాక్షా
రంభునిల దిగీ, తుల్యమ్మన్నగా దేవతల్॥ ౨౬ ॥ ( వ ) వారు దూర
ముందుండి కొండాడుచు సిద్ధిం బొందిరద్దేవుని దేవి యాహేమనాథ
చే నిరంతరం బన్నదానంబు సేయించుటం బట్టి యన్నపూర్ణేశ్వరి
నా వెలసె నాహేమనాథయు ననారతం బాదృతంబగు యౌవనం
బుచే నార్జింపం బడిన విత్తమంతయు నపేక్ష యుంచక దాని
నెల్ల శివభక్తులకు బ్రదసోపేతంబుగ నన్నం బిడుచు నిట్లుండ నొకప్పు
డు భక్తిప్రేరితయై యామె నాయకాఖ్యప్రతిమ నొనర్ప యత్నించినదై
నమ్మ వలన శివుని సుమాసహితుని సోమధరునిఁగ శిల్పిచేఁ జేయించి
యాత్మగతంబునదైవయోగంబున నామనంబు ముదంబున సముద్యుక్తం
బయ్యె దొరకిన ధనంబు శంభు భక్తుల కన్నం బిడం జాలెఁ గాని మి
గుల దయ్యె లోభంబునే వ్యయంబు సేయ నాకలవిగాదు దయాళుం
డగు సుందరేశుం డేమి. యొనర్పం దలంచెనో యట్లగునని. వితర్కించు

దు॥ (క) కాలంబిగతి నడవఁగ । నాలలన యుపేక్ష దీర్ఘ, తపోలక్ష్మిఁ
దు క్రీ । ఫాలాక్షుఁడైన శివుఁడా । వేళను సిద్ధస్వరూప, వెలసితఁ
డగుచున్॥ ౫౬ ॥ (క) భుజియింప నిచ్చ గల భ । క్తజనుల మ
ధ్యమున నుండి, కాంచెను సిద్ధుం । ధ్వజగసుతుఁడు వారి నభ్యు
జియింపఁగ వచ్చినట్టి, భామామాళిన్॥ ౫౭ ॥ (వ) మఱియు నం
తండు దదనుగ్రహతత్పరుండై ప్రత్యవయవమందు దృష్టిం బ్రసరింపఁ
జేయుడు నాగుణవంతురాలు ఖట్వాంగపాణియు స్ఫటిక కుండలా
భామండలాలంకృత గండభాగుండును సర్వాంగసుందరుండును నగు సి
ద్ధుం దిలకించి పాదప్రక్షాళనాది క్రియలు యథావిధిగ నానర్చి శంభు
భక్తులందఱు భుజించి పోవ సిద్ధుం డెలనవ్వు నవ్వి యారగింపక యు
యుండె నవు డావృత్తాంతంబు దాసీజనంబు దెల్పిన విని హేమనాథ
వేగంబున లేచి చిఱునవ్వుతోఁ జనుదెంచి యాసిద్ధుని సన్నిధిన్ బద్ధాం
జలియై యిట్లనియె దేవా లోకమ్మునఁ గామమ్మునకుం దృప్తి లేదని పె
ల్లవారుం బల్కుదురు కావున నన్నుఁ బొందు నిచ్చ మీకు మిగుల నుం
డెనేని శయ్యాసంయుతంబగు నంతర్భవనంబునకు గ్రక్కున నేతెంచు
ముక్కంటి భక్తుల యిష్టం బొనరుటయె యనుదినంబు నా వ్రతంబు
గాన మనోహరా యథాకామంబుగ నన్ననుభవింపుమా యని యిట్లు
మధురవాక్యంబులచే శంకరకన్య వక్కాణించిన సిద్ధరూపియగు నంద
కేతనుడు సంతసమ్ముతో నిట్లని వచియింపం దొడంగె॥ (క) విను హే
మనాథ సుభగా । జనసుత కల్యాణి సర్వ, జగములయందున్ । ని
నుఁ బోలు ధర్మశాలిని । ఘనశివపదభక్తురాలిఁ, గనలే దెవ్వ
౫౯ ॥ (క) నిత్యంబు గాని తనువున । నిత్యపదవిఁ బడసి కీర్తి
ర్త్య మెయిదయా । సత్యాన్నదానముఖగుణ । కృత్యంబుల జేత భ
క్త, హితమతి వగుచున్॥ ౬౦ ॥ (మ) శివధర్మమ్ము సమస్తధర్మ

ములలో, శ్రేష్ఠమ్ము ల్సర్వజ్ఞ । మహావిశానమ్మున లింగపూజ ఘన
మా, ర్యాహితలింగార్చకం । డౌ వర మీశ్వరభక్తపూజనము విం,
టేమచ్చకంటే కృతా । ర్థతావు నీవైతి వసంశయమ్ముగను బ్రోల్తశ్రే
ష్ఠధమాంబులగ॥ ౭౧ ॥ (క) హరు నుత్సవేశ్వరుని. నీ । పురుషా
ఢమునఁ జేయఁ బూని, యున్నావుతదీ । శ్వరుని న్నామమ్మునకుం
సరిగా నొనరింపుమబల, స్వర్ణము చేతగ॥ ౭౨ ॥ (శా) ఏహాలా
స్యనివాసిసిద్ధుఁడను నీ, కృత్యంబు దీర్పం గృపా । సాహిత్యం బిటఁ
జూప వచ్చితిని యో, పౌరత్నమా వేగ నీ । గేహంబందుఁ గలట్టి
లోహములం సం, కీర్ణంబుగా నిందు స్రూ । దేహం బొందక తెచ్చి
పెట్టు మనఁ ద, స్వీరత్న మామీఁదటగ॥ ౭౩ ॥ (క) మతివిశయయు వి
స్మితయునునై । తదుదితరాహ్యాదిలోహ, తతిఁ దెచ్చి వేస । న్సద
యుఁడగు సిద్ధు ముందట । విదితంబుగఁ బెట్టి చూపె, వినయంబెసఁ
గగ॥ ౭౪ ॥ (క) వరుఁడగు సిద్ధుఁడు తనముం । దరనిడి యున్న
ట్టి లోహ, తతి నంతయు న । చ్చెరువుగ సభస్మ కరమున । వరు
సగ స్పృశియించి పలికె, వారాంగనతోగ॥ ౭౫ ॥ (క) అనలమున
నుంచి నీనిన్దిన మంతయు నూరకుండి, దిసకెరుఁ దుదయించిన పెద్దకఁ
బాడు మెల్లను గనకం బగు నపుడు దానిఁ, గయికొని ప్రీతిగ॥ ౭౬॥ (క)
స్వర్ణంపుఁబ్రతిమ నొనరిచి । పూర్ణమనోరథవు గమ్ము, బోటీయన
నాకర్ణించి సిద్ధునికివర । వర్ణనిచే మోడ్చియిట్లు, వలికెసుతను
తోగ॥ ౭౭ ॥ (శా) స్వామీ నేఁడు ముదంబుతోఁగుడెచినం, జాలం
గృపం జూచి నీ । వీమా పిందు వసించి రేపకడ మీ, యిచ్చంజనుం
డన్నఁదా । నామాట న్విని మొలక నవ్వొల్లయు నా,స్యం బొప్ప సి
ద్ధుండు తే. । జోమూర్తి న్వహియించి పోవుదివిఁజ, తుంమార్గ గ
దూరంబుగగ॥ ౭౮ ॥ (తే) మోదము తేవముం గలిగి, షుద్ధిసుసి

ర్భుఁడు సెప్పి నట్లు రా । ప్యాదిక్షేమగ్ని నుంచ నది,యంతయుఁగాం
చన మయ్యెఁ బద్మము । శ్రోదయమైన యంతఁగని, యుబ్బుచు శిల్పుల
చే నొనర్చెఁ గా। రీవము తాన్వితుఁ న్నితము,రీతిధరాళ హారునింద్రిలో
చనుఁ గాంచరే ॥ (సీ) శైవాగమంబులు, చక్కఁగా నెఱుఁగు వా
ర్యసాధకుల్ చే,సన్మహాత్మ । ముఁ దదీయప్రతి,మను బ్రతిష్ఠిం
చి మోదంబునను జాల, బ్రొక్కి లేచి । యసమానసౌందర్య,మం
టఁడాఁ గని దీనిఁ బోలెను ప్రతిమ యీ, భువినిలేదు । సుందరేశుఁ
డని యీ, యిందు శేఖరుఁ డింక నాఖ్య యొందును గాక,యని వచిం
చి॥ గీ ॥ హేమనాథాహ్వయము నుంచి, ప్రేమ నామె । యలఁగు
కులచేతఁ,జెక్కిళు,లంటి ముద్దు । పెట్టికొనె నాఁడు నేఁటికిఁ,బ్రేల్ల
గుటుతు । గానఁ బడుచున్న దచ్చోట, మానవులార॥ ౨౦ ॥ (గీ) జ
నము లరిదఱు శంభుపూ, జనమునందు । నామె నగ్గించి రప్పుడా,
హేమనాథ । వారి వారించి తాను ద,త్స్వామికున్న । వంబుఁ జే
యించి బహుభూష,ణంబు లొసఁగె॥ ౨౧ ॥ (క) నిజమైన భక్తి
తోడను । భజియించిన జనుల కెల్లఁ, బ్రస్థిరగతి భా । జనమైరి
యిహపరంబుల । విజితేంద్రియులార యిచ్చు, వేగమ జగతిన్॥ ౨౨॥
(క) క్రచ్చుల భక్తులకిష్టము । లిచ్చు మహేశ్వరుని సుంద, రేశ్వరుమ
హిమయుం । దచ్చరణభక్తతాళెని।నిచ్చలుఁ గొండాడుచుండి,-రిల సకల
జనుల్॥ ౨౩ ॥ ( క ) ఒకపరి విన్నన ఘుమ్ముల । సకలితములుగా
నొనర్చి, సకలఫలదమై । ప్రకటన కెక్కెడు పత్త్రిం । శకలిల
యి పేతపస్వి, శేఖరులారా॥ ౨౪॥

—(*) ముప్పది యేడవలీల. (*)—

(సీ) ఏలీలచే సుంద, రేశుఁడగాధపుచక్కఁదనలోఁ [illegible]
సనికులను । బడఁద్రోసెనో యది, పాపపుంజంబులఁ దొలఁగించిన [illegible]

రుతెల్లఁ,గలుగఁజేయు । వినుమంతనేకాన,వినుఁడు మునినాథేంద్ర తన
యుఁడు రాజేశుఁ,డనెడు వాఁడు । రహి వాని పుత్రుండు,రాజగం
భీరుండు సార్వభౌముండయ్యె, సర్వజగతి । గ్రామంబు గ్రామంబు,
ధామంబు ధామంబు శివలింగమయముగఁ, జేసె నతఁడు । తదనంత
రమున్నఁద, త్తనయుఁడు వంశప్రదీపపాండ్యుండు పృథ్వీతలంబుఁ।జిర
కాల మేలి రామేశ్వరమైన సాయుజ్య మందె నవ్వేలను,ద , దాత్మజుం
డు । పురుహూతుని జయించి,పురుహూతజిత్తనివిభుడమిలోఁబ్రఖ్యా
తిఁ,బడసెనతని । యాత్మజాతుండు పాం, డ్యాన్వయధ్వజుఁడు రా
జ్యాభిషిక్తుండయి , యవని నెల్ల ॥ (గీ) శంభుభక్తాన్వితముఁ జేసె ,
స్వగతనైపు । ణంబుచేనంతటను దత్త,నయుఁడు సుంద 1. రేశపద
శేఖరాహ్వయుం, డేలె నిలను । సుందరేశ్వర పదభక్తి, యందునత
నిఁ । బోలువాఁ డెవ్వఁడును లేఁడు,భూమిలోన॥ ౭౫ ॥ (వ) త
త్సమయంబున వేయి గుఱ్ఱంబుల నిరోధింపం గల యొక్క మహాశ్వం
బు నధిష్ఠించు వాఁడు నసంఖ్యాతచతురంగబలయుతుండు నగు చోళ
భూపాలుండు సుందరేశ్వరపాదశేఖరుని జయింప యత్నించుచు స్వ
ల్పసేనాసమన్వితుండగు పాండ్యజనవల్లభుం డపుడు రథగజతురగా
శ్వపదాతులం గూర్చుచు సుందరేశమహాదేవునియం దెల్లప్పుడు భక్తి
సేయుచుండి తన మంత్రులతో నిట్లనియె॥ (మత్తకోకిల) దైవమెక్క
ుడు సాహసంబు వృథా యటంచు వచింతున । కోవిదోక్తియె ప్రాము
వంబున,కుం బ్రమాణమునైనత । ద్భావిభుండని తెల్ప సేనలఁ,బో రి
గు సేయు వలెన్ స్మరు । స్సేవ సేసెడివారికెట్టులు,సేగి చెందకయుం
డెడిగా॥ ౭౬ ॥ (సీ) పది యరదంబులు,పది పదు ల్గజములు వేయి
గుఱ్ఱాల్పది,వేవురు భటు లింతే మాత్రముచాలు,నింతకు నెక్కువవ
లదు దైవము తోడు,గలదు నాకుఁ । గయ్య మయ్యెడి నేని,కడఁక ని

మ్మోకయ జగడ మాచెడని ని,స్సంశయముగ । నిపుడు చోళుని పే
న,హెచ్చు సంఖ్యగ నని కరుడెంచెనేని నా,యందలి కృప॥ (గీ) నే
సహాయంబు హాలాస్య,వాసిసుంద । రేశ్వరుఁడు గూడుఁ నద్దాని, నె
ల్లమీర । లబ్బురం బాత్మఁ బెనఁగొన, నప్పు డచటఁ। బ్రజరముగ్గ
జూచెదరు సుందు,సచివుల్లార॥ ౭౭ (వ) ఇంత మాత్ర సంఖ్య గల
చతుర్విధంబులగు సేవల మనుపం దగిన యంత ద్రవ్యంబు బండరువు
లో నునిచి శేషించినది సుందరేశ్వరునకిని దద్భక్తులగు బ్రాహ్మణులకు
ను విద్వాంసులకు నర్పించుటయే శ్రేయం బని వాంఛతో వక్కాణిం
చి విశ్చలమనంబుతో నుండఁ గొందఱు మంత్రు లిది యనుకూలం బని
యు మఱిగొందఱు ప్రతికూల మ్మనియుఁ దలంచి రిట్లుండ వేయుహా
యంబుల నొక్క హయంబుచే నాపఁగల చోళనృపాలుండు చను
దెంచె నని చారులచేఁ బాండ్యుండు వినియు ధీరుండై సోమ సుందరే
శ్వరు సన్నిధి కరిగి చోళుని సేనాబాహుళ్యంబును దన సేనాల్పత్వం
బును భక్తాభీష్టప్రదునికి విన్నవించు నెడ నంతర్హితుండును బహిర్గ
రుండు నగు నాసుందరేశ్వరపాదశేఖరునికిఁ గరుణాకరుండైన సుంద
రేశ్వరుండు దివ్యవచనంబున॥ (సీ) ఎత్తి యనంత సైన్యములు, నెత్త
ఱేఁ జోళవిభుండు రాఁగలం । డత్తఱి నీవు నా పలుకు, నాత్మ దృఢ
మ్ముగ నమ్మి వానితోఁ । దత్తఱ పాటులేక కల,దండును గూడి మొ
నచి పోరుమా । యిత్తు జయంబు నీకనుచు, నిట్లు వచించె రుచిం
చు నట్లుగన్॥ ౭౮ ॥ (క) ఘనపాండ్యవిభుఁడు దాని । న్విని కొం
గున ముడియ వేసి, నిజగృహమునకుం । జనియెను మోదము తోడ
ను । జనములుదను మెచ్చి కొల్చి,సంతసిలంగన్॥ ౭౯ ॥ (గీ) అం
తఁ జోళుఁడనంతసే,నాన్వితుఁడయి । పుడమి యదరఁగ వచ్చెన,
న్యాడను బాండ్య । ధవుఁడు దెంపున నల్పంపు,దండుతోడ । నెదు

ఱుకొన నప్డు పోరాడె,నిరుదళములు॥ ౮౦ ॥ (క) అంత మధ్యాం
పాండ్యసైన్యం । బలిసంఖ్యం బగుచుఁ గాన,నవ్వే రిపులకు । న్మితి
హీనచోళసైన్యము । శితికంఠుని యాజ్ఞచేత, శీఘ్రమె పాఱెన్। ౮౧॥
(పంచచామరము) అమర్షమంది చోళుఁ డప్పు, డాత్మమూలపుంజ
ముగా । సమేతుఁడై సహస్ర ఘుక్కు,సారె నేను గూల్తు నం।చుమా
ట బెట్టుగాను బల్కు,చు న్మహాశ్వ మెక్కె వే । గ మేగు దేరఁ బాం
డ్యరాజు,గాంచి వాని నవ్యేడ్ఁ॥ ౮౨॥ (గీ) ఏమి సేయుదు నని,
ఱొందఁ జింత నొందుదు । నుండఁ గాంచి యూశ్వ,రుండు నీప।విపిన
నాయకుండు,కృపగల భగవంతుఁ । డేగుదెంచె నటకు,నెట్లు లనిన॥
౮౩॥ (సీ) కానుగు చెట్టును,గడఁద్రోయునల్లని మేనివాఁడును సగ్గిఁ,
బోని చూపు। గలవాఁడు చిత్రపుఁ,గవచము గలవాఁడు బొమిడికమాఁ
దల,నమరు వాఁడు।నేనుఁగు దంతను,చే నీటుగాఁ జేయఁబడినయంటు
లబోడు, లిడినవాఁడు । తారల వంటి ము,త్యములఁ జేసిన హార కం
కణాదికములు, గలుగువాఁడు॥ (గీ) వరుస సుష్ణిషమునకును, వలయ
ముగను । గూరిచిన నెమ్మి పింఛపు, గుమి గలాఁడు । నయి కిరా
తుని వేసము, నవధరించి । వేదమయమైన యశ్వంబు, వేగ నెక్కి ॥
౮౪॥ (సీ) పాండ్యసేనామధ్య,భాగంబునందుండివచ్చి ముందరనిల్చి,
వైరినొక్క । పెట్టునఁ గూల్తును, జెనఁగుము నాతోడ నని యార్చు
చును నింగి, యందుఁ గాల । మేఘమ్ములో వెల్గు, మెఱుపుఁ బోలెడి
శక్తి కేలను ద్రిప్పి యా,చోళు వాజి । మొగము మొత్తఁగఁ బూనఁ,
బగతుండు భీతిచే మఱల వెన్కకు వేగఁ,బఱువు లిడఁగ ॥ (గీ) బో
యు వేసము దాల్చిన,ధూతవిఘుఁడు । కన్గొనఁగఁ బాఱు చోళునిఁ,
గాంచి పాండ్య । విభుఁ డతిముదమ్ముతో వాని,వెన్ను దవిలె । సిం
హనాదంబు సేయుచు,శీఘ్రగతిని॥ ౮౫ ॥ (క) తురగియురు యొక్క

డెచెనుక । స్పరు గిడు పాండ్యేశుఁ జూచి, ప్రతిముఖుఁడగుచు। నొ్వ
రిగొనెద ననుచుఁ జోళుఁడు । తురగముతోఁ బాండ్యుఁ దరుమఁ, దొ
డగె న్వడిగన॥ ౮౬ ॥ (సీ) పాండ్యభూపాలుఁడు, పాఱుచునత్యు
న్నతంబయి వేగవం,తంబునైన । తురగముతోఁ దన,త్రోవను దగఁ
జూపి చూపి యచ్చోట న,చ్చోట నిలిపి । నిలిపి చోళేశ్వరు, నం బ్రతి
కూలదైవము గలవాని,జ,వమ్ముగాను । రాఁ దిగుచుచు మధు,రకుఁ
బశ్చిమంబునఁ గమలకల్హారకైరవయుత॥ (గీ) మైన యొక్క-జలా
శయ,మందు హాయము । తోఁడఁ బడి శంభు కృపమెయి, దొసఁగులే
క । తీరమును జేరె పాండ్యధా,త్రీవిభుండు । చనియె నిజఘోటకా
నుగ, సహితుఁ డగుచు॥ ౮౭ ॥ (క) తన యెల్ల మూలసైన్యం।బు
సు గూడి హయంబు నెక్కి-, పోఁడిమి మీఱ । న్వెనుదవిలెదు నాచో
ళుఁడు । ఘనవాపిని మునిఁగి జచ్చని, కడకుం జనియెన్॥ ౮౮ ॥(క)
కాంచెను జను లెల్లను మిత్తి । మించిన యబ్బురము పడిరి, మేదినినిబ
టా । పంచలయి పాటె వెనుచను । డెంచిన చోళుని దళంబు, ది
క్కు- దెలియక॥ ౮౯ ॥ (వ) కొన్ని గజంబులును గొన్ని యశ్వం
బులును గొన్ని మొయి వృషభంబులును గొందఱు వెలయాండ్రును
బలువురు దాసదాసీజనంబులును గంబళామ్యులును గలశాదులునుసుం
దరేశపాదశేఖరమహారాజునకుఁ జేపడియె నవి యెల్లను సుందరేశ్వ
రునకర్పించి బూపి వానిలో నుత్తమద్రవ్యంబు లర్పించె॥ (ఉ) రక్షకుఁ డీవ
మాకు మద,రాతిమదోన్నత సైన్యరాశికి । న్నిశితుఁ డీవ కానఁగరు,
ణింపుచుఁ బ్రోవుము ప్రోవు మయ్య దీవ్వ । టిృతును జేయు చేయు
ని,శ్రీగళు వేఁడి నివాళి యెత్తి పాం । డ్యక్షితిభర్త యాత్మనిల,యం
మ్మునకేగెను హర్షితాత్ముఁడై॥ ౯౦ ॥ (వ) అంతటఁ గొండొకకాల
మ్మునకు సోమసుందరు నాజ్ఞాదేవుం దనిర్చు న్వపాండ్యుం దనియుఁబ్ర

శంసించుచు ముదాన్వితులై చనిరి దేవబ్రాహ్మణభక్తులకు నిరంతరము నె
య్యది యసాధ్యంబు॥ (గీ) జనులలో నప్రమాణికాం, ఛలను బొందు।
నప్రమాణి వ్యర్థుండగు, నమరులకును । హరుని పదభక్తి దుర్లభ,
మతని దయను । కలిగెనే నది భక్తిను, క్తుల నొసంగు॥ ౧౧॥ (క) విను
మాత్రన భూపాలుర । కని జయము నొసంగు నట్టి, యద్భుతసో
మే । శుని ముప్పది యేడవదగు। ఘనలీలయిదే తపస్వి, గణము
ల్లారా॥ ౧౨ ॥

—(*) ముప్పదియేనిమిదవ లీల. (*)—

(సీ) ఏలీల చేసుంద, రేశుండు బిచ్చ్యాపు మూట శూద్రునకిచ్చె,
మున్ను ప్రీతి । దాని నే వినిపింతు, మానులార వినుండు సమ చిత్తు
లై యొక, సారి విన్న । నది మనోరథముల, నమరవృక్షముభాతిగా నొ
సంగెడును నే, గతియటన్న । మును మధురాపుర, మున వసించిన శూ
ద్రుడొకండు సద్గుణగణ, యుతుండు భక్త॥ (గీ) సౌమ్యుండను వాం
డు భక్తుల, సమితి కన్న । మిదును ముదమున వానికిం, బడంతి ధర్మ।
శీలగలదు తదాజ్ఞమైం, జేయునన్న । దానము పతివ్రతాగుణ, ధామ్ని
దినము॥ ౧౩ ॥ (వ) ఇట్లు సద్గుణసమన్వితులును శివజ్ఞానులు శివభ
క్తులు శివార్చనాపరాయణులు నగు వారిద్దఱు కృషి సేయుచు బహు
ధాన్యంబులు గలిగి ధర్మమార్గంబున బ్రవర్తింపుచు భస్మంబును
రుద్రాక్షమాలికలును దాల్చి ప్రతిదినమ్ము నిశ్చలమనస్కులై శివభక్తు
లకు భోజనం బిడి యనంతరంబ తారు భుజింపుచు హాలాస్యంబందు
సుఖంబున వసించుచుండిరి॥ (క) హరుండొక తఱిం దద్భక్తిం బరికిం
పం దలంచి దుర్భిక్షాం,రంబుగను। ర్వరలో బహుదేశంబులం। బొరయిం
చెను గఱవు నంత, భూసురులారా॥ ౧౪ ॥ (గీ) వర్షి చేతను జీవిం
చు వారిం జేసి । వచ్చెకి సుభిక్ష వేళలో, వడ్లె తోడ । నిత్తునని ధాన్య

ము ల్దెచ్చి, యిష్టరీతి । శివుని భక్తుల భుజియింపఁ, జేయు నతఁడు॥
౯౫॥ (ఉ) అంతటఁ గొంత కాలమున, కాకతిచెచ్చుట చేత నెవ్వ
రే । నెంతయు వేఁడిన న్నణము,నీఁదని వారు మనంబునందుఁ గొం ॥
దంతటి చింతతో నాగిలి, యన్నవిహీనతచేఁ గృశించు చా। కాంత
యుఁ గాంతుఁడు న్విమల,కాంచనపద్మినిలోన స్నాతులై॥ ౯౬ ॥(సీ)
సుందరేశుని సన్నిధిఁ,జొచ్చి యూదు । మాల్లు వలగొని హైందునమ
స్కృతులను । జేసి పంచాక్షరి జపించి, చాలఁగుభక్తి । శంకరుఁడు
సంతసింపఁగా,సన్నుతించి॥ ౯౭ ॥(ఉ) దోయిలిపూనివారుకను, దో
యిని మోదజలంబు జాఱఁగాఁ । గాయమునందు నెల్లఁ బుల,కల్వా
దమంగ సగద్గదోక్తులన్ । ధీయుతులై కదంబవన, ధిష్ణ్యని భక్తజ
నాతిదూరు నా । ర్యాయువతీసమేతుఁ గరు,ణాలయు సిద్ధువేడి
రీతిగన్॥ ౯౮ ॥ (సీ) నీపవనేశ్వర,నిరుపమకనకాద్రికార్ముకకపాట
క,గర్భవినుత । పద్మేశపూజిత,భవదంఘ్రికమలంబు నిత్యమ్ముపూ
జించి,నియమమునను । వ్రతముగా నీభక్త,వర్యుల కన్నము వెట్టి సం
తోషమ్ము,పుట్టఁజేసి । తద్భక్తశేము,దగ భోజన మొనరించిహీని
దు,సత్కృపా,మహిమవలన॥ (గీ) నీదు భక్తజనుల, నిండిన సన్నిధి
నతిపవిత్రమైన,యట్టినీప । వనమనియెడి క్షేత్ర,మున సుఖం బుంటిమి॥
ముందు మేము సోమ,సుందరేశ॥ ౯౯ ॥ (మ) ధనముల్ ధాన్యము
లట్లు మాసములు ని,త్యంబప్పగాఁ గాలయా । పనముం జేసితిమిమ్ము
నిన్నటి తిథిన్,భక్తప్రదానంబుచే । తనుసంతపితులై రి భక్తులిట్లు
డి, ధాత్రీస్థలిం బస్యదం । చన మెవ్వారు నొసంగరైరి జగదీ,శా
మి నేఁ జేయుదుమ్॥ ౧౦౦ ॥ (ఉ) ఇప్పుడె నాకుఁ జూత్రుము,
శ్వర యొక్క బుణప్రదాయకుం । దప్పితి వేని ప్రాణములు, 
మొనరించెద నీక్షణంబె మె । ల్లిప్పుడు నీదుభక్తులకు, నన్నము పెట్ట

ఈ వ్రతంబు సేసి । సప్పని లేక యిచ్చట నో, కప్పుడు నుండఁగఁ
జాల శంకరా॥ ౧౦౧ ॥ (క) అని వగవు నెంది యాతఁడు। వనితా
న్వితుఁడగుచు విన్న,పము సేసినవే । తను గోర్కెలెల్ల నిచ్చెడు ।
మనుసిగదయ్యంపు నుడువు, మింటం దోఁచెన్॥ ౧౦౨ ॥ (క)దీని జె
లది న్నాయన్నం । బులచే భక్తులను దనిపిఁ, బొందింపుము నీ। వ
లయుక యున విని యాస్త్రీకుఁ । డలరె నోకించుకయు నప్పు, డగపడ
దయ్యెన్॥౧౦౩॥ (సీ) శ్వేతతండులముల,చేత నిండిన ముదు పొక్కటిగల
దునీ,యిక్కలోన। నిలో వలసిన,తండులము ల్గొని చేయు మీవు వ్ర
తంబు, న్నాయనుగ । హమ్ము చే నది వొప్పు,దైనను దఱుఁగక నిండి
యే యుండును, నీకుఁ బసిఁడె । యాదిగ వలసిన, యట్లని దానిలోఁ
గొన్ని బియ్యంబమ్ము, కొనుచు దాన॥ (గీ) మోదితులఁ జేయు భ
క్తుల, నాదరమున । వారికి ధనాదుల నొసంగి, కోరినటులఁ । దె
వులు నెంజలియును లేక, యవనియందు । శ్రుతివచోరీతి వత్సర, శ
తము బ్రతుకు॥ ౧౦౪ ॥ (ఉ) పిమ్మట మీకు సిద్ధులకుఁ, బేమిగ నో
సంగెద మద్విచిత్రలో । కమ్ము సమస్తధర్మములు, కంటె వరమ్మ
ని యెంచి భక్తసం । ఘమ్మున కన్నదాన మధి, కమ్ముగఁ జేయుమ
తంద్రితాత్మచే । నిమ్ముగ రేయునుం బవలు,నెల్ల దినంబుల నిట్లునా
వుడున్॥ ౧౦౫ ॥ (గీ) ఆలు మగఁడును విస్పష్ట, మైన శంభు । వ
చన మాలించి సాద్భుత, స్వాంతు లగుచు । మగుడ శివునికిఁ జేమో
డ్చి, పొగడి వేగఁ । జనిరి సొంపుగ నింటికి, సంతసమున॥ ౧౦౬ ॥
(క) కొనఁ గల తండులములచే । తను సంపూర్ణమ్ము నద్భు, త
మును ఘనమునై । తన రెడు మూటను నట్టిం । టను గని హ షిం
చి వారు, తద్దయు శ్రద్ధన్॥ ౧౦౭ ॥ శా ॥ దాని న్మంగళ పీఠమం
దునిచి పో, దం బొప్ప గంధాదు లొ । వాని న్బ్యాణ యొనర్చి చు

ట్టుకొని త, ర్వాత స్నానము ల్సేసి య । ద్దానం దీసిన యక్షయాత్మ
తలచే, తన్సుందరేశో క్తమా । గాన న్నిత్య మతండు దన్పె శివభ
క్తశ్రేణి నత్యంతముగ॥ ౧౦౮ ॥ (క) జను లీచోద్యము విని వచ్చి
నిజంబుగ్గఁ జూచి కడు వి, చిత్ర మగుటచే । వినుతించిరి నీపవనా
వనసుందరనాథు భ క్త, వాత్సల్యంబుగ॥ ౧౦౯ ॥ (క) సిరి లేనివా
రలచటికే । నరుదెంచి భజించుచుందు, రాసోముని నుం । దరనా
థుని కృపచేతను। వరలక్ష్మి పుత్రు ల్నఁగ, వర్ధిల్లుదు రిలగ।౧౧౦॥(క)
పాండరతరతండులముల। దండిగఁ గై కొంచు శైవ, తండంబులకు। న్మెం
డుగఁదృ ప్తిం జేయుచు।నుండిరి యతినియతిచేత, నవిదయు మగ్గఁడుగ॥
౧౧౧ ॥ (వ) కావలసిన యన్ని బియ్యమ్ము విక్రయించి పాలను నె
య్యిగును నేయియుఁ జక్కెరయుఁ బిండివంటలును ఫలంబులును బర
మాన్నమును వివిధవిచిత్రాన్నమును మొదలగువానిచే శివభక్తులకుఁదృ
ప్తిం జేయుచు గోభూహిరణ్యాదిదానమ్ములను శ్రద్ధమెయి నొనర్చి
వారిద్దఱు భక్తభుక్తశేషము భుజించుటం జేసి తెవులు లేమియుఁ జెలి
మియుఁ గలిమియు బలిమియు గలిగియుండిరి మఱియు నన్నదానంబున
కంటె మిగిలిన దానంబు పొడగాను యుండదు పొడముంబోదను శాస్త్రా
ర్థము నిశ్చయించి తద్దాననిరతులైన యాదంపతులు పుత్రపౌత్రమిత్ర
గణంబులను భృత్యులను గూడి పెద్దకాలంబు భోగంబు లిచ్చట ననుభ
వించి పరంబున శివసారూప్యమ్ముం జెందిరి॥ (సీ) ఆలోకిన్నతశరా
దిభక్తిఁ గనుచు, న్హామిరించి చంచత్కృపా । లోలత్వంబు ప్రసిద్ధి
కెక్క వ్రతశే, లుం జేసి యావానికిగ । జాలం బియ్యపు మూటనొ
చ్చినమహో, శస్వామికిం బ్రోల్లస । ద్ధాలాస్యావనివాసశంభునకు నే
వా స్తోత్రముల నొల్దెదగ॥ ౧౧౨ ॥ (క) ఇది సుందరేశ్వరుని మహి
మ్మది యొనెసుదియైన లీల, పఠియింపంగఁ । జనుపుణ్యకరము లెల్ల

ను । బాదలించును సిరుల నెల్ల, బుధనుతులారా॥ ౧౧౩ ॥

—(❁) ముప్పదితొమ్మిదవలీల (❁)—

(సీ) ఏలీలచే సుంద, రేశుఁడు వైశ్యమాతులుఁడయి వానిజ్ఞా, తులను నీతి । వర్జితులను గృహ్యవహారమున భవనాదులం గాలిని, కాది నిడెనో । దాని నేవినుపింతు, మానులు వినుఁడు మన్మధురనవి ట్పులల, మణి యొకండు । వస్తుసమృద్ధిచే, వఖిలి సంపదచేత జగ్గతి నట్టి దు, ట్టలు గలాఁడు॥ (గీ) నక్షత్రపతియను పేరున,నలరు వాఁడు । కలఁడు వాణిజ్యమున నేర్పు , గలిగి ధర్మ । పథము దప్ప కసుగుణ యా, భార్యతోడ । నుండె సుఖమున సఖ్యసం, ధుం డనంగ॥౧౧౪॥ (గీ) తొంటి జాముఁ జేసిన, దురితము మెయి । శిశువు గలుగమి చేఁ దన , చెల్లెలి సుతు । నొకని గుణయుక్తుఁ దెచ్చి వు , త్రకునిఁ గాఁగఁ । బెంచు కొనుచుండె వైశ్యరిదు, ప్రేమతోడ॥ ౧౧౫॥ (సీ) కినుకచేఁ జెల్లెలి,ట్లనె నోరిపుత్ర హీనుఁడవాట భాగ్యహీ, నుండ వి ప్ర । నావలన స్నివు, నందనవంతుఁడ వైతివం చుల్లసం, బాడఁగా ను । వాఁడదివిని తద్ద, వగచి జన్మాంతరమం జేని పుత్రుల , నందు కొఱకుఁ । దపము సేయంగ ను, ద్యపే మూని భాగినేయునికి గేహ దిక, ధనము లొసఁగి॥ (గీ) మిగుల వృద్ధుండు వైశ్యుండు , మెలఁత తోడఁ । జనెఁ దపోవనమునకు నా, వెనుక వీని । జ్ఞాతులు గృహా దికంబులు, సంగ్రహించి । స్వసకు స్వస్రీయునికి నవి, యొసఁగ రై రి॥ ౧౧౬ ॥ (ఉ) ఆపయి సప్పాలంతుక సు, తాన్వితయై కలహింప జ్ఞాతులుం । గోపముతో నదల్చి కదుఁ, గొట్టి మహాశ్రయయా క్తులై తద । ష్టాపదముఖ్యవస్తువుల, సంహతియం దొకయించు కనితా । రాపితృజీవనం బొసఁగ, రైరి సుతాన్విత కాలతాంగికిన్॥ ౧౧౭ ॥ (క) పిమ్మట దేవుని సాహా । య్యమ్మున జ్ఞాతులను గెలువ, నవుని

త్తతిసం । చమ్మగువ దలఁచి తా నవు । డమ్మెయిఁ జనె సుంద
రేశు, నాలయమునకుఁ॥ ౧౧౮ ॥ (వ) చని॥ (సీ) తనయుఁ
నిఁ ద త్తీర్థ, మున స్నాతుఁ గావించి తాను నాదరమునఁ, దానమా
డి । తెలి వల్వఁ దాల్చి బూ, దిమెయి నలంది సుందరనాథపదారవిం,
దమునఁ బరమ । భక్తిని ఘటియించి, పంచాక్షరీనామమంత్రరాజము
పలు, మాఱు పల్కి । తనపుత్త్రు సుందరే, శుని మ్రోలఁ బడవైచి
పార్వతీనాథ యో, భవ మహేశ ॥ (గీ) దేవధర్మాధ్వచారి కృ,
పావననిధి । క్షేమ మొనరింపు మని ప్రశం, సించు చవశ । యయి
ధరాతలమందు సా, ష్టాంగ మెరఁగ । నవుడు కలలోన నామెకు,న
భవుఁ డనియె॥ ౧౧౯ ॥ (ఉ) లెమ్మిపు డీవు గీమునకు, లేమరొ శా
మ్ము సపుత్త్రవై విచా । రమ్ము దొఱంగి యిటి యుర , రమ్మును గ
ట్టిగ వేసి రచ్చ కో । ట్టమ్మునఁ జేర్పు జ్ఞాతుల దృ, ఢమ్ముగ వాదు
న గెల్చి నే నయ । త్నమ్మున నీమ సోదరు ధ, నమ్ముల నిచ్చెద నీకు
నర్మిలిఁ॥ ౧౨౦ ॥ (మ) అని విప్రాకృతిధారియా భవుడు భ,క్తా
భీష్టదుం డయ్యెడఁ । గన రాకుండఁగఁ బోయెఁ బోయిన వెసఁ,
గాంతాలలామంబు మే । ల్కని యాశ్చర్యము పాటునొంది పులక,
ల్గాయంబునం బుట్టఁగాఁ । దనకుం గల్గిన స్వప్నసంగతుల చి, త్రం
బెన్నికొంచు న్మదిఁ॥ ౧౨౧ ॥ (గీ) భక్తవరదున కతని శా, భక్తు
గాల్గు । మాటిమాటికి మ్రొక్కు కు, మారుఁ దోడు । కొని తలఁ
పు దీఱఁ బ్రార్థించి, కొనుచు నింటి । కేగి భుజియించి సౌఖ్యమ్ము,
నెనసి యుండె॥ ౧౨౨ ॥ (వ) మఱునాఁడు ప్రాతఃకాలమ్మున లేచి
కుమారునితోడ దేవీదేవులకుఁ గ్రమంబుగా నెరంగి దాయాదుల నెల
వుల కరిగి సోమసుందరుం దలంచుచుఁ దదుక్తమార్గమ్మున నిర్భయు
లై మహాసభమ్ము నిరోధించిన సాధనికవరులైన జ్ఞాతు లెల్ల దానిం

కుమారకునితోడఁ బుడమిం బడఁ ద్రోసి బెదరించి ధర్మాసనమ్మున
కుం గొని వచ్చి పరుసమ్ములు పలుకుచుఁ గాలు సేతులచేఁ దన్నుచుం
బలుదెఱంగుల భంగపఱుచుచుండ ॥ (మ) పరిపూర్ణుండు పరాత్ప
రుండు నిజస, ద్భక్తార్తి సంహారత । త్పరుఁ డత్యంతకృపా సమేతుఁ
డు కదం, బప్రస్ఫురత్కాననే । శ్వరుఁ డాబాలుని మేన మామయ
గు నా, సద్వైశ్యరూపంబుతో । నరుదెంచె న్మిగుల న్వడంకుచును
డా, నత్యంతవృద్ధాటచే ॥ ౧౨౩ ॥ (క) చెలియలు మేనల్లుండు
ను । గలచోటకి వచ్చి వారెఁ, గౌఁగిలి గొని తా । నెలుఁగెత్తియే
డ్చె నచ్చటఁ । గలజనముల మనము లవుడు, గరఁగెడు రీతిన్ ॥ ౧౨౪ ॥
(క) తన మేనమామ నల్లుఁడు । గనుగొనలం బాష్పజలము, గాఱం
గని క్రమ్మ । ఱఁగను జెల్లెలు సోదరునికి । వినిచెను దజ్జ్ఞాతిచరిత, వి
స్ఫుటరీతిన్ ॥ ౧౨౫ ॥ (క) వగవకుఁ డిఁక నేనే మీ । పగతురతో
వాద మాడి, భాగం బెల్లం । దగఁ బంచి యిచ్చునట్లుగ । నగర
మునందుఁ గలిగింతు, న్యాయము మీకున్ ॥ ౧౨౬ ॥ (వ) అని యిట్లు
మాతులాకారుండైన కదంబవనాధీశ్వరుండు పక్కాణించి భగినీభాగి
నేయుల కొఱకు ధర్మాసనమ్మునకరుగుదెంచుడు జ్ఞాతు లెల్ల నాతనిం గ్రాం
చి యంతర్భీతులును బహిర్ధీరులునై యితండు మాకు జ్ఞాతి గాఁడని వ
చియింపనది యాకర్ణించి తగవరులు మాతులత్వ మెబ్భంగి నీకవ్వాని
పుడు వచింపు మగమ్యంబగు వ్యవహారపదంబు పిదప నెఱింగించెదమన
వుడు వల్లె యని మాతులాకారుండు దయాకరుండు సర్వజ్ఞుండగు సుంద
రేశ్వరుండు భవనంబులయు క్షేత్రంబులయు దాసదాసీజనంబులయు
నెల్ల నామంబులును చిహ్నంబులును జ్ఞాతిప్రతికూలంబు సర్వసమ్మతం
బు నగు నట్టులం బల్కిన ॥ (క) ఆయన వచియించిన యభి । ధే
యాదుల నెల్ల నపుడు, దెలియఁగ విని యా । దాయాదులు కనుమొ

అఁగిరి । పాయని నృపదండభీతి, పరఁగిన మదిలోన్॥ ౧౨౭ ॥ (క)
తరువాత వైశ్యతనువును । ధరియించి వెలుంగు నాక, దంబవనాధీ।
శ్వరుఁడు మధురవాక్యంబుల । లర ధర్మాసనపు నేత , లకు నిట్లని
యెన్॥ ౧౨౮ ॥ (సీ) అన్యాయతత్పరు, లయిన యజ్ఞాతుల వక్ర
తఁ గనుఁడు నే,వలసి తొల్లి । యీభాగినేయు ల్గ,హించితిఁబుత్రుం
గా నయ్యాది యెఱుఁగుదు,రవుడు వీర । లైన నీదుర్వ్యవ, హారము
లుబ్ధతఁ జేసిరి పండిత,శ్రేష్ఠులార । వారి చరిత్రమ్ము,మీరెఱింగవ ర
న వైశ్యస్వరూపుఁడౌ,వామదేవు॥ (గీ) మాట కవుడు వెఱఁగు, పా
టొందె జన మెల్ల । దాయ లెల్ల మున్నె,డాఁగుటయును । దగఁబ
రీక్ష సేసి,ధర్మసభాధిపు । లపుడు రిట్లుకపట, వైశ్యతోడ॥౧౨౯॥
(వ) అజ్ఞాతులు మీకొనర్చిన యపరాధంబు మన్నింపు మీభగినీ భా
గినేయులతోడ నిజమందిరమ్మునకుం జని పుత్రస్వీకార విధిమైఁ గైకొ
న్న డింభకునికి గృహకేదారగోరత్న హేమాదివస్తువు లొసంగుమని త
ద్ధర్మజ్ఞులచేఁ బ్రార్థితుండై వృద్ధవైశ్యుం డాచెలియలింజెలియ లికొ
మరునిఁ దోడ్కొని మెల్లమెల్లఁగ సర్వసంపత్సమృద్ధంబగు నాత్మాగా
రంబుఁ బ్రవేశించి వాండ్ర నచ్చోట నునిచి పిదప నతండు తిరోహితుం
డయ్యె॥ (క) ఆయూరుజుఁడు తిరోహితుఁ । డై యేగిన వెనుకలో
కు,లందఱు నీతం । డాయీశుఁడైన సుందర । నాయకుఁడేయని యె
ఱింగినమ్మిరి వానిన్॥ ౧౩౦ ॥ (క) అది విని సుందరనాయక। పద
శేఖరనృపతి వారి,భవు వలెఁ బూజ । ల్మొదమునఁ జేసి యొసంగె
ను । గదిసినప్రేమంబుతోడ,గ్రామాదికముల్॥ ౧౩౧ ॥ (క) సుంద
రనాథుఁడు భక్తుల । యందుఁ గరంబుంచి నట్టి,యతివాత్సల్యం। బం
దఱు గని విస్మితులగు । చుం దద్భజనంబు సేయు,చునుమనిరంతన్॥
౧౩౨॥ (ఉ) సుందరనాథు పాదముల సుసిర బ కిని నణి

రా ౹ జేందుఁడు సుందరేశపద, శేఖరుఁ డుండెను గోపురాదులం ౹
బొందుగ హేమరత్నమయ,మూర్తులఁగా నొనరించె నచ్చలా౹నంద
ముతోఁ ద్రికాలముల, నాగవిభూషణు సేవ సేయుచున్‌॥౧౩౩॥(చ)
నరపతి సేయు సేవకు మ,నంబున నెంతయు సంతసించి యా౹హరుఁ
డు మహోన్నతంబయిన,యట్టి విభూతిని గల్గఁ జేయుచున్‌ ౹ వర
గుణనామధేయుఁడయి , వర్ధిలు పుత్రుని గల్గఁ జేయ న ౹ ద్ధరణిత
లేంద్రుఁ డుత్తమను, తస్థిరలాభమునం బ్రమోదినై ॥౧౩౪॥ (వ)పె
ద్దకాలంబు ధరం బరిపాలించి పిదప నతండు శివసాయుజ్యంబు నొం
దె॥ (క) సుందరనాథుని ముప్పది ౹ యొుం దొమ్మిదవ దగు లీల,
నొప్పుగ మనకుం ౹ డిందించెఁ బాపసమితిన్‌ ౹ సందేహము లేదు
మౌని, చంద్రములారా॥ ౧౩౫ ॥

—(*) నలువదియవ లీల (*)—

(సీ) ఏలీలచే సుంద, రేశుండు పాండ్యుని బ్రహ్మహత్యాఘం
బుఁ, బాపి బ్రోచె ౹ దాని నెఱింగింతుఁ, దపసులార వినుండు జనక
ప్రదత్త రా,జ్యంబు నొంది ౹ యపరవిష్ణువు భాతి, నలరెను వరగుణ
పాండ్యుండు మఱియు రూ,పమునఁ గాముఁ ౹ దేజమునను భానుఁ,
దెగడి యసంఖ్యాతమైన స్యందనగజ,హయభటాళి॥ (గీ) గలిగిసర్వ
జ్ఞతయు జిత,కామతయును ౹ నిరత మొండుటవలనను, బురహరువ
లె ౹ వెలుఁగుచు మగఁటిమిని నింద్రుఁ,గలిమి ధనదుఁ ౹ బోలి షన్ని
తి రాజ్యము,నేలె నతఁడు॥ ౧౩౬ ॥ (చ) వరగుణనామపాండ్యఘ
న,వంశశిఖామణి దేవదేవుని ౹ న్సురుల నొసంగు వానిఁ గడు, శీఘ్రి
మె చింతలు దుల్చు వాని సుం ౹ దరవిభు శంకరుందొలుతఁ , దత్పర
తఁ న్భజియించి పిమ్మటన్‌ ౹ దిరముగనాత్మకృత్యములఁ,దీర్చుచునుం
డును నిత్యము బ్రహీన్‌॥ ౧౩౭ ॥ (క) ఒక నాఁడు వేఁటకై కా౹ న

కుఁ జని యినుఁడ స్తనగము, నటు నేఁగుడు నం । తకుఁ దిరిగి తిరిగి భూనా । యకుఁ డింటికి రాత్రివేళ,నరు దేరంగన్ ॥ ౧౩౮ ॥ (గీ) త్రోవ నడుమను నిద్రించు, భూవిబుధుని । నాకనిఁ గానక మృగము పై,నురిడు నిచ్చ । దాఁటెఁ దురగవు ఖురము త,ద్బ్రాహ్మణునికిఁ దగుల నేడ్పుచుఁ బ్రాణంబ,తండు విడిచె॥ ౧౩౯ ॥ (వ) ఘాతుకుఁ శుం డామారణం బెఱుంగక నిజాగారంబున సుఖంబుండె॥ (ఉ) వేగి న యంత నెల్ల పృథ్వి,నీసురు లేలిన వానివాకిటం।బ్రోగయి పీనుఁగుంచి కొని,బొబ్బలు పెట్టఁగ వారి ఘోషముల్ । వేగను బాంధ్యభర్తవి ని,విహ్వలుఁడైతన మంత్రివర్యులం । దాఁ గని హా యిదేమనుచు, ద గ్గఱ నుండెడు వార లందఱున్॥ ౧౪౦ ॥ (చ) వడిఁ జనుదెంచి బ్రా హ్మణుల, వాక్యముల న్విని వాండ్రఁ జల్లనా । నుదువుల నూఱడించి మఱి, నూత్నపటాదిధనంబు లిచ్చి య । ప్పుడు శవముల్ దహింపుఁ డికఁ,బొం డని పాఱులఁ బన్చి కుందుచూ । యొడయని యొద్దకేగి స చి,వోత్తను లాకథ దెల్పి రంతయున్॥ ౧౪౧ ॥ (మ) విని దుఃఖం పడి యంత కలఁటె నిఁక నే, వేఁటేమి సేయంగ నా । నని చింతాస్వ తుఁడయ్యె నేలిక యమా, త్యాదు ల్పురోధోజను । ల్వెనువెంటం బ డి తద్ధితాత్మమతి నా , పృథ్వీశు పాపంబడం । గ నుపాయంబు ద లంచి యొక్క మొగి వ, క్కాణించి రీరీతిగన్॥ ౧౪౨ ॥ (వ) మ హారాజా గోభూహిరణ్యాది దానంబులును న్నఘమర్షణ మంత్రాదు లచేఁ దిలాజ్యయుతంబుగ హోమంబులును వేగ నొనర్పం దగు నెండి యు నదీతీరమ్మున సత్రగృహంబుల జన్నిగట్టుల కన్నమ్ము వెట్టింపు వ ది మఱియు మొదవులకుఁ గస వాసంగి వాని కొమ్ముల కిమ్ముగ సేవ నంబు సేయవలయుఁ దద్దయుఁ బంచగవ్యప్రాశనంబును నశ్వత్థ ప్రద క్షిణంబును మొదలగు నీకార్యము లెల్ల మీకుం గర్తవ్యంబు లిందు న

నఁ బ్రమాదజనితబ్రహ్మహత్య హరింపఁ బడు నని యిట్లు శాస్త్రజ్ఞ
లును దపస్వులు నగు విప్రులు వచింపుడు నావడువున వడిమెయి నా
పూర్వప్రాయశ్చిత్తమ్ముల నొనరించి స్వీకృతిం జేసినను నీలశరీరిణియగు మా
యాచ్ఛాయ యొకండు వీనికిఁ బ్రక్క ననవరత మనుగమించుచుండె ॥
(క) సిరియును సరి నడతయుఁ గల । వరగుణుఁ డను పాండ్యదేశ,
వరుఁడు భయంబుం । బొరసి పొరసి యిఁక నేమి యొ । నరుపం
దగు నను దువగను, నలుగుచు నుండెన్ ॥ ౧౪౩ ॥ అనుడు జడదా
రు లిట్లనిరి॥ (ఉ) క్షేత్రముఁ జొచ్చు మాత్రన శ, ఠీవరు హత్యసనం
చితాఘులై । చిత్రగతి నశించె నని, చెప్పితి వోఘటజాత యిప్పు
డా । క్షేత్రమునందు నిచ్చలు వసించిన తత్ప్రభు పుత్రహత్య తాఁ।
బోత్ర మడంగి యేగతిని, బోవక పోయె నటన్న నాతఁడున్ ॥ ౧౪౪॥
(సీ) ప్రశ్నవిద్వరులార, పరఁగ మీరడిగిన యది మంచిదే యగు, నన్ని
యెడలఁ । జేసిన దోషము, క్షీణింపఁ బుణ్యతీర్థమునందు నచ్చ
టఁ, దవిలి చేయఁ । బడు నది చెడిపోవు, భవుని క్షేత్రమునందు నచ
టఁ జేయంబడు, నది వదలును । హాలాస్యతలమున, నచటఁ జేయఁ
బడు నఘము భోగింపక, యుడుగి పోదు॥ (గీ) క్షేత్రజాలమ్ములో నుః
తి, శ్రేష్ఠమైన । ద్వాదశాంతస్థహాలాస్య , తలమునందుఁ । బ్రజలు
చేసిన పుణ్యపా, పములకుఁ దుద । లేదు మునులార సత్యంబు , నా
దు పలుకు॥ ౧౪౫ ॥ (గీ) అయినఁ గరుణాస్వరూపహా, లాస్యనాః
థుని । కనికరంబున వరగుణు, కష్ట మడఁగె । హరు ప్రసాదంబు గ
లవారి, కలవి గాని। దెద్ది ముజ్జగములలో ము,నీంద్రులార॥౧౪౬॥ (క
కావునఁ గృపకుఁ గదంబవ। నీవిభు సేవింపవలయు , నియమముతోడ
న్గావించు నెల్ల సిద్ధుల। నావిషయములోను సంశ,యములే దరయన్
౧౪౭ ॥ (క) చిరకాలతపోబలమునఁ । బెరచోటులఁ బడయఁ ,

ల్గి, పృథుకామంబుల్ । త్వరితముగఁ బడయ నగు శ్రీ । కరహాలా
స్యమున నల్ప, కాలతపమునఁ॥ ౧౪౮ ॥ (క) సారపురోహితవి
ప్రసు । మీరితమగు శాంతిఁ జేసి, యేలిక హాలా । స్యోరు క్షేత్రకృ
తం బగు । ఘోరద్విజహత్య నడఁచు, కొన లేకుండన్॥ ౧౪౯ ॥
(సీ) అత్తఱి శివభక్తుఁ, డగు నొకపురుషుచే బోధితులై సుంద, రా
ధిపునికి । రేయును బవలును, వేయు నెన్మిది ప్రదక్షిణముల వంతు
నఁ, జేసి దివస । దశకంబు చిత్తముట్టఁ, దా వచ్చి సుందరేశ్వరుని సే
వించి యా, భూరఘంబుఁ డిటు । లుండంగ సుందరే, శుండు భక్తునిఁ
గృపఁ గావంగఁ దలపోసి, గగనవాణి॥ (గీ) ననిమె వరగుణుండను,
నాహ్వయమ్మును సిరి । యును గలట్టి రాజ, వినుము పుణ్య । పా
పజనితములగు, ఫలను లెబ్బంగి వ । వ్వానిఁ బూని తెలుపు, వాఁ
డ వరుస॥ ౧౫౦ ॥ (క) ధరణీసురమారణభవ । దురితము తుద
లేని దటులఁ, దుది లేనిది నా । వరలింగనమస్కృతిఫల । మరయఁ
గ వరగుణమహీప, యుర్వ్యమతేజా ॥ ౧౫౧ ॥ (క) ఇలదానరతుని
ఫలమును । సలలితమగు నశ్వమేధ, సవశతఫలము । స్థుల గాదుమ
త్ప్రదక్షిణ । ఫలమున కిది నిశ్చయంబు, పరికింపంగన్॥ ౧౫౨ ॥(వ)
మేరుమందరకైలాసకాశీ శ్రీపర్వతాదిసర్వ శర్వక్షేత్రమ్ముల యందును
జిదంబర ప్రముఖములయందు నెన్మియ్యలింగమ్ము లున్నవన్నియ్యు లింగ
మ్ములం జేను దర్శనమ్మొసంగుచుండుదుఁ గానఁ దదీయాలింగంబు లె
ల్ల నిచ్చట నిస్సంశయంబుగఁ గలవు మల్లింగంబులలో మధ్యార్జునమ
హేశ్వరలింగమ్ము సద్యఃపుణ్యఫలప్రదంబును మహాపాపహరంబు నగు
నెయ్యెడమదీయంబగు మధ్యార్జునమహేశ్వరలింగం బున్న దయ్యె
డ భవత్కృతబ్రహ్మహత్యం బొలియించెద ననికిం జను దెంచిన చోళు
న్నిమనను గ్రహంబుసై జయించి మధ్యార్జునంబును నిశ్చయంబుగఁ

చోరు మని వక్కాణించి శంభుండు మిన్నకుండిన॥ (గీ) అబ్బురంబం
డి యతఁడు పంచాక్షరాఖ్య । మనువు జపియించుచును మ్రొక్కి,
ఘనముదబ్ధి । మునిఁగి యింటికిఁ బోయి చోళుని సమాగ । మము
ను గనుచుండె వరగుణ, మహీవరుండు॥ ౧౫౩ ॥ (క) ఆసమయం
బునఁ గాంచీ । వాసుఁడు ధీరుండు నీప, వననాథునికిన్ । దాసుఁ
డు చోళేశుఁడు సే । నాసహితుండై బవర్మునఁ, నకు నేతెంచెన్ ॥
౧౫౪ ॥ (గీ) వాని కెదురుగఁ జని పాండ్య, వల్లభుండు । తఱిమి
కొట్టినఁ జోళభూ, ధవుఁ డుదీని । పోరుఁ గని సుందరేశునిఁ, బొగ
డి కాంచి । పురికి మూఁకలతోఁ గూడి, పోయె నపుడు॥ ౧౫౫ ॥ (వ)
ఆసమయంబున వరగుణ పాండ్యప్రభుండు చోళుని వెను దవులు నెప
మ్మున శాంకరంబును శాంతిప్రదంబునగు మధ్యార్జునమహాస్థానంబుం
జొచ్చి నాఁడు దైవయోగంబు మెయిఁ బుష్యపూర్ణిమ యగుటఁబు
ణ్యకాలమ్మునఁ బుణ్యదేశంబున నున్న వరగుణుండు కావేరీనీరమ్మున
మజ్జనమ్మాడి నియతాత్ముండై మధ్యార్జునమహేశ్వరుని దర్శింపనా
లయమ్మునకుఁ జనిన యప్పుడు ఛాయ యారాయునిం బాసి కోటవెలి
నుండ నాతండు లఘుకాయుండును హృష్ట హృదయుండునై వెల్గాం
డనుండు వానికి దండం బిడి॥ (క) కరుణాకర గౌరీశ్వర । కరముం
బీకితుని నన్నుఁ, గావుము నీవే । శరణం బన్యుఁడు లేఁడని । వరగు
ణపాండ్యప్రభుండు, పలికిన యంతన్॥ ౧౫౬ ॥ (చ) గగనమునుం
డి తేని కడ, గండ్లడఁగించెడు మాట పుట్టెనిం । పుగ నరపాలనా
పముని, భూసురులందును పెద్ద భక్తి నీ । వు గలుగువాఁడవే యయి
నఁ, బూర్వపు కర్మవుచేత బ్రహ్మహ । త్య గదిసె నిన్ను నయ్యా
డి హా, తం బిపు డయ్యె మదీయసేవచేన్ ॥ ౧౫౭ ॥ (గీ) ఆవచన
మును బాండ్యరా, జాలకించి । శివునికిని మ్రొక్కి మ్రొక్కి ప, శ్చిమపు

ద్వార । మున వెడలి ఛాయ వెను దాలు, టను దొలంగి । త్వ
రగఁ గట్టించె శిలల గో, పురము గోట ॥ ౧౫౮ ॥ (వ) వెండియు
నతండు భక్తాభీష్టప్రదుండైన మధ్యార్జునమహేశ్వరుని ప్రాసాదా
దుల స్వర్ణరత్నంబులచే సంతసంబున నలంకరించి పిదప ధ్వజ, తోర
ణంబులఁ బరిష్కృతంబగు మధురానగరిం జేరి నాథుండు ననాథ నా
థుండు నగు హాలాస్యనాథునికి మాణిక్యధ్వజంబు నద్భుత ఛత్రంబులు
ననేకరత్నాలంకృతదండచామరంబులు విచిత్రదుకూలంబులు శోభావి
శిష్టాభరణంబులు నవరత్నప్రోతశిరస్త్రంబు సర్పించి వివిధస్తవంబుల
శివుని సన్నుతించి ధన్యుండై వరగుణపాండ్యుండు నెలవునకుం జనినెం
జలి లేమిని సుఖంబుండె॥ (సీ) అతఁడు పురాణంబు, లన్నియు విం
చును గడవుచు నుండెను, గాల మెల్ల । లోకంబులను శివ, లోక మె
క్కువ యని వేదశాస్త్రపురాణ, వితతివలన । విని వరగుణపాండ్య,
విభుఁ డద్భుతంబును నిరుపమమును బరా, త్పరమును నగు । శివలో
కమును సుంద, రవిభుని కృపచేత నిహ మందె కాంచఁగా, నెంచి
యొక్క॥ (గీ) సమయమున శివరాత్రి రా, సరసశైవ । లోకము
ను గను తలఁ పెద, లో వెలుఁగఁ । బరమభక్తిని సుందరే, శ్వరుని
వేఁడి । శంభుభక్తవరుండు హ, స్తములు మోడ్చి॥ ౧౫౯ ॥ (సీ)
నీపవనేశకృ, పాపయోనిధి సచ్చి దానందమయ లింగ, హారి మూర్తి।
కమలాసనాంతోర్ధ్వ, గతము నిష్టదము నిత్యముఁ బ్రమథాదిగ, ణా
వృతమును । నగు నీదులోకము, నగపఱుచుము నాకు నిహమందె యు
ని వేఁడ, నీశుఁడైన । సుందరేశుఁడు భక్త, మందారుఁ డప్పుడు దై
వతతతిచేత, దర్శనీయ॥(గీ)మైన తనదు లోక, మచ్చటఁ జూపెను।వరగు
ణాభిధాన, నరవిభునికి। నతఁడు గాంచె దాని, యందుఁ గలట్టి చో।ద్య
ము, లెల్ల నెట్టు, లన్న వినుఁడు॥౧౬౦॥(వ)అచ్చరలచే మెచ్చఁదగునట్టి

కవిమానమ్ములును వెల్లమ్రాంకుల వరమ్ములును వెలిమొదవు కదుపులు
ను దలంపు మానికమ్ములమలలునునమృతపూరితములగు కొలంకులును
బంగారుచే రంగారు గణనాథాగారంబులునురతనంబులచేతను బసిం
డిచేతను రచియింపం బడిన గోపురప్రాకారంబులును గని యాంతలో
నికిం జని తేజోరాజివిరాజితరజమాళివిమానంబు దర్శించుచు వి
స్మితుండై యుండ నపుడు నంది యరుగుదెంచి ప్రానికరంబు పరిగ్రహిం
చి తేజోమయవిమానస్థసింహాసన నివాసుండును హారకేయూర మకుట
కటకాద్యలంకృతుండును వామభాగమ్మునం జెలు నగవు దొరయు గిరి
జయు నిరుగడల నడరు గజాననషడాననులు గలాండును బ్రహ్మాదిదేవ
తలును గణనాథులును గొలువ వెలుంగువాండును నగుదేవేశుని దర్శిం
పం జేసిన వరగుణపాండ్యుండు భక్తిపరవశుండై వినుతించి ప్రణు
తించి శంకరు నుద్దేశించి యోయానందసుందరా ధన్యుండనైతి ధన్యుం
డనైతి ననంత పుణ్యంబుచే లభ్యంబగు భవల్లోక దర్శనంబును భవల్లిం
గారాధనంబును సర్వంబును గంటి నింక భవల్లింగార్చన సేయంబ్రస
న్నుండవు గమ్మా యని ప్రార్థించిన మాత్రనే శివలోక మ్మంతహి
తం బయ్యె నంత॥ (గీ) అబ్బురం బొందె యొడయండు, నవుడు లిం
గ । మందు నున్నట్టి శంభుని, కచ్చ సేసె । నచటి భక్తాళి యె
తింగి యా, యధిపువలన । వింతం జెందె నుతించిరి, వృషభకేతు ॥
౧౬౧ ॥ (గీ) జనము లందఱు తద్వార్త, విని వెగడును । బొంది
తనలోకమును జూపు, సుందరేశు । దానిం గను పాండ్యనాథునిం,
దవిలి సన్ను । తించుచుండిరి గడు జగ, త్త్రితయమందు ॥ ౧౬౨ ॥
(క) ఆకాలముమొదలుగ నా । ప్రాకటహాలాస్యమును బ,రతరమ్ము
ను భూ । లోకశివలోక మనుచుఁ । లోకులు పలికెదరు ధర్మ,
లోలువులారా॥ ౧౬౩ ॥ (మ) ధరణీదేవవధోదితాఘమును డిం,

దం జేసి స్వీయాద్భుతా । కరలోకంబును జూపి యావరగుణ,త్సొ
భతతి కానందసం । భరితాత్ముండయి నీపకాననములో, భాసించు
శ్రీసుందరే । శ్వరు గౌరీశ్వరు నెంచి వానికి నమ , స్కారంబు నేఁ
జేసెదక॥ ౧౬౪ ॥ (చ) ఇది చెవిఁ బడ్డ మాత్రమున , నెల్ల జనం
బుల బ్రహ్మహత్యయు । న్బొడివిన గొప్ప దోషములుఁ, బో నదలిం
చి జయంబు నెల్ల సం । పదలును బెద్ద పున్నెములు, బాగుగ నిచ్చె
డు సుందరేశు న । ల్వదియవ లీల సాంతముగఁ, బల్కుతిఁ దాపసు
లార యింపుగక॥ ౧౬౫ ॥

—(*)నలువదియొకండవలీల(*)—

(సీ) ఏలీలచేసుంద, రేశుండు కట్టెల మోపును శిరమున, మో
సె దాని । నెఱిఁగింతు వినుఁడు ము, నీశ్వరులార యావరగుణపాం
డ్యుండు, వసుధ నీతి । నేలుచు నుండంగ, నేతెంచె నొక గాణచో
ళదేశాధిప, చోదితుఁడయి । ధకాక్కస్వనమ్ముతో , డసు వానిఁ గని
జను లెల్ల నాశ్చర్యంబు, నెనసి రతఁడు ॥ (గీ) రాజదర్శనమున కే
గి, రమ్యముగను । బాడ విని ప్రీతుఁ డగుచు సం, భావనంబు । నం
బరాదుల నొసఁగి తా, నతన్ని కొక్క । నెలవు సూపించి యచ్చట ,
నిలువు మనిన॥ ౧౬౬ ॥ (క) వల్లే యని గాణయు భూ । వల్లభు
నానతిని ధార, వసమేతుండై । యెల్లవఁ దన విడిదికిఁ జనె । నల్లా
సమున నుప గాయ, కౌఘముతోడక॥ ౧౬౭ ॥ (వ) అంతనొక్క
నాఁడు॥ (క) బంగరు పాత్రమ్ములచే । తంగలభటవరులచేత, ధా
త్రీశుఁడు పి । ల్వంగఁ బనిచితన గాయకు । నిం గని తా నిట్టు ల
నియె, నేపుఁ దలిర్పక॥ ౧౬౮ ॥ (క) అనుదెంచె నొక్క గాయ
క । వరుఁ డిప్పుడు ధక్కతోడ, వాని గెలువ నా । వెరవు గలదే నీ
కెంతయు । వరసి చెపుము భద్రనామ, యలమట పడకక॥ ౧౬౯ ॥

(వ) అనిన భద్రుండిట్లనియె॥ (ఉ) వానిని గెల్వశక్తి గల, వాఁడవె
యంచు వచించె దేమి నా । పై ననిశంబు భక్తసుర, పాదప మీశు
ని ప్రేమ యుండఁగా । గానవు గారవంబు గల, గాయకు గెల్చి త
దీయధక్కఁ దో । డ్తోన సభాంతరంబున నె, తున్కలు చేసి మహీశ
పంచెదఁ॥ ౧౭౦ ॥ (వ) అనవుడు॥ (క) ఒడయఁ డతని నుడువు
ను విని । కడు మోదము నంది నీవ, గార్యంబునకుం । దడయక
పొమ్మా యని య । ప్పుడు భద్రుని బంపె గూఢ, బుద్ధి గలాఁడై ॥
౧౭౧ ॥ (చ) కరమున వీణఁ బట్టి సరి, గాఁ దల గుడ్డను జుట్టి మే
న బం । గరు కవచంబు దాల్చి యుప, గాయకు లాపురవీధిలో మ
నో । హరముగఁ బాడుచుండఁ గని, యాత్మను భీతిని జెంది సుం
దరే । శ్వరునిఁ దలంచె దీనుఁడయి, భద్రుఁడు కృత్యము దోఁచ
క త్తఱిన్ ॥ ౧౭౨ ॥ ( క ) దట్టపు వనట లడంపుచు । నెట్టనఁ
గోరికల నిచ్చు, నిత్యుఁడు, మధురా । పట్టణవాసియు నగు హ
రు । కట్టెదుట నెరంగి వేఁడెఁ, గడు భక్తిమెయిన్॥ ౧౭౩ ॥ (మ)
కరుణావారిధి దేవదేవ నిజభ, క్తక్షేమదా నాకు దు । స్తరమై నేఁ
డు దయించినట్టి కడదం, దప్పింపు మఁటంచిట్టు లీ । శ్వరుఁ బ్రార్థిం
చి సమస్తసంపదలచే, వర్తిల్లు నాత్మీయభా । సురగేహమ్మున క
ష్టు భద్రవరసం, జ్ఞుం డేగి నాపిన్నటన్॥ ౧౭౪ ॥ (సీ) ఆశ్రితకష్టా
ప, హారి దేవుఁడు సుందరేశుఁడు నీపవ, నేశ్వరుండు । దయ గల్గిపో
వంగఁ, దలఁచి నీలంబగు తలపాగయును జీర్ణ, దంతములును । గుం
తలమ్ములు నొప్పఁ, గుత్సితపురుషుఁడై కాష్ఠభారము మస్త, కమున దా
ల్చి । వింతగా మూపున, వీణను వహియించి, కాష్ఠము కాష్ఠము కా
ష్ఠమనుచుఁ॥ (గీ) గ్రొత్త గాయకు నిలు సేరి, నెత్తి మోపు।దించినా
రదమౌనిని, మించు నట్లు । పాడెఁ బూర్ణేందుముఖుఁ డనా, పమ్ము

ముగను । రమ్యమై యొప్పు గాంధార, రాగమప్డు॥ ౧౬౫ ॥ (ఉ) మంచము మీఁద నుండి తన,మానినితోడను హేమనాథ నా । మాంచి తుఁ డాస్వనంబు విని, యాతఁడు వీఁడెవఁడం చెఱుఁగఁ గాం। చిం చి గృహంబు వెల్వలికిఁ,జెచ్చెర వచ్చి భరంబుఁ బూనుట౯ । మించిన కార్శ్యముం బొరయు,మేనుగ లాతనిఁ గాంచి వానితో౯॥౧౬౬॥(గీ) సవినయంబుగ నీవెవఁ,డ వని యడుగ । వెచ్చ నూరిచి యతఁడువా, క్రుచ్చె సామి । యడిగ దేఖుప్పు డేను మ,హాప్రభువగు । గాన వి దుఁడైన భద్రాభి,ధాను భటుఁడ॥ ౧౬౭ ॥ (క) ఇది విని ఖిన్నుం డైతన । మొద శివునిం దలఁచి తలఁచి,యిఁకఁ గృత్యంబె । య్యది యని యారసి యారసి । యిది సేసెద ననుచు నిశ్చ,యించుకొనెమ ది౯॥ ౧౬౮ ॥ (గీ) దాసగాన మిటుండంగఁ,దద్గురునిది । యెట్టు లుండునో యిఁక నిప్పు,డే చను,నది । మన ప్రజలతోడ ననియెంచి, మఱుఁగుపాటఁ । బఱచె నాతఁడు సకుటుంబ,పరిజనముగ॥ ౧౬౯ ॥ (ఉ) గాయకుఁ బోవఁ జేసి కఱ,కంఠుఁడు భక్తజనార్తి భంజకుం । డాయది స్వప్నమం దెఱుఁగు,నట్టులు తన్నొనరింప నంతటం । బా యన్ని వేడ్క రేపకడ,భద్రుఁడు లేచి కదంబకాననే । శాయతన ప్ర విష్టుఁడయి, సాంబునిఁ గొల్చి నృపాలు చెంతకు౯॥ ౧౭౦ ॥ (మ) చని పల్కెం గడు నుద్ధతుం డగుచు రా,జా వేగ రప్పింపు వ। చ్చిన యాగాయకు నానృపుండు వినిపం,చె౯ దూతల న్వానిఁ దో। డ్కొని రావారలు పోయి కన్పడమిఁ దో,డ్తోఁ బాండ్యరాట్సమ్ముఖ । మ్ము నకు న్వచ్చి వచించి రాతఁడు భయ,మ్మంబొంది యజ్ఞాతుఁడై॥౧౭౧॥ (క) మన యూరు విడిచి పోయెను । దన యుపగాయకుల బంధు, తతినిం దాఁ దో। డ్కొనీ యని దూతలు వలికిన। విని నరపాలుండు ఘొద,విహితాత్ముండై॥ ౧౭౨ ॥ (సీ) తన గాయకుని భద్రుఁ,డ

గు రీతి మన్నించి భూషణాంబరముల, భూషితునిఁగఁ । జేసి యా
స్తరణము,చే వెలిం గాడు గజస్కంధంబు నెక్కించి,కౌతుకమున। నూ
రివీధుల నెల్ల,నుత్సవం బొనరించి భండారమందున్న,బహుధనంబు। నె
ల్ల నిచ్చె మహీశుఁ,డల్లన భద్రుండువారణారూఢుఁడై, వందిజనము॥
(గీ) పొగడ నీరాజనము లిడఁ,బొలుపు మీఱ । వచ్చె నాత్మీయ గృ
హమున,కచ్చెరువుగ । గాయకేంద్రుని సౌభాగ్య,గరిమ నెన్న। నె
వ్వఁడు సమర్థుఁడౌను ము, నీంద్రులార॥ ౧౮౩ ॥ (వ) అట్లాజీవి
తంబైన యంబరాభరణాదిధనం బంతయు శ్రీహాలాస్యేశ్వరునికర్పిం
చి తత్సన్నిధిలోనుండి శేషం బర్థులకును విప్రాదులకు నొసంగియుఁ
గ్రమ్మఱఁ దనశక్తికి మీఱ వితరణంబొనరించె॥ (క) నుతియించిరద్భు
తసమ । న్వితులై జను లెల్లలోక,విభుఁ బరమేశున్ । గృత భద్రా
నుగ్రహు నా । నతవిబుధుఁ బరాత్పరుస్మ, నం బలరంగన్॥౧౮౪॥
(చ) చటులవిపత్సముద్రజల,సంచయ మెల్లనుగల్ప వేళ ను । ద్భటుఁ
డగు భానుభాతిగను,భస్మము సేయుచు సంపదబ్ధి ని । ష్కుటము
గఁ బూర్ణ చంద్రువలెఁ,గుల్కఁగఁ జేసెడుసోము నవ్వధూ। కోటి
యగు లీల మీరలెఱుఁ,గన్మునికుంజరులార చెప్పితిన్॥౧౮౫॥

—(*) నలువదిరెండవలీల. (*)—

(సీ) ఏలీలచే సుంద,రేశుండు దయ భద్రుపైఁ గల్గి చేరభూ,
పాలుఁ గూర్చి । పత్రిక లిఖియించి పంపెనో యద్దాని విన్నఁడుము
నీంద్రులు,వీను లలర । భద్రాహ్వయుం డనం,బడు గాయకుం డీశస
క్తమనస్కుఁడై, సంతతంబు। హరుఁ గూర్చి పాడుచు,నవనీశు స
న్నిధి కరుగక యుండె,నయ్యతని పాట॥ (గీ) వలన నానందపడివా
ని,కెలన నెపుడు । గానరతుఁడును గాయకా,గ్రణియును గాన। రూపి
యును నిజభక్తప,రుండు నయిన । సోమసుందరుఁడాలింప, చుండెఁ

ప్రీతి॥ ౧౮౬ ॥ (క) గానప్రౌఢిమచే నీ । శానుని సర్వేశు నంత, సను పఠించి చనం । గాను దొడఁగు భద్రునికి నా । కానొక యప్పుడు శివుండు, కరుణాన్వితుఁడై॥ ౧౮౭ ॥ (సీ) ఎదుర నున్న ట్టి యనేకధనంబుల నొకసతి భూపాలుఁ, డొసఁగిన బహు । భూష ణమ్ముల నొక,ప్పుడు రత్నకాంచనమయహారమును, మణిమండితముగు ముకురము చషకంబు,సకలరత్నప్రోతభద్రాసనమ్ము స,పట్టకమును। రౌ మ్యచామరములు, రాజతములు-దామ్రమయములు నైన స, మస్తవస్తు॥ (గీ) బృందము ల్గొసంగశంకరుం,డేవ్వి యెవ్వి । యొసఁగెనో వాని వానిఁ దా,నోలిఁ బడసి । తుష్టుఁడై యింటి కేగి భ,ద్రుండు వాని। నెల్ల విభజించి గాణల,కిచ్చుచుండె॥ ౧౮౮ ॥ (వ) ఈగతిఁ గతిపయ దినంబు లరిగిన పిదప భద్రుండు రిక్తుం డయ్యె వి త్తంబు నిమిత్తంబై యొకప్పుడు నప్పుడమి తేని నాశ్రయింపక నిరంతరంబు గానంబుచే సుందరేశ్వరుని నామోదింపం జేయుచుండె నప్పు డుపగాయక సము దాయంబు లే తత్పార్థివుని యొద్దఁ బాటం బాడుచుండిరి దానముసే యుటకుఁ దన యొద్ద నేమియు లేమిం జేసి ఖిన్నుండై భద్రుం డుప వసింప వాని భక్తియు దాతృత్వమ్ముం గాంచి భక్తాధీనుండగు శంక రుండు స్వప్నంబున సాక్షాత్కరించి యిట్లనియె “ఓభద్రా నీవు దాతృ త్వమందు నెల్లప్పుడు దీక్ష వహించితివి రాజమందిరమందున్న రత్నా దివస్తువులనెల్ల రహస్యంబుగ నీకొసంగుచున్నాఁడఁ బాండ్యుని కోశా ధ్యక్షులు నిచ్చలు మిగుల బొబ్బరించుచున్నవారు బండరువు నందుండిన ధనంబు లెల్లం గన్పడమిం జేసి హేమరత్నచిత్రితభూషణాది వస్తువు లెవ్వండో యపహరించి చనియెఁ గవాటంబును దెఱువంబడ దయ్యె నయ్యాని సుందరేశ్వరుండే యెఱుంగు నని యిట్లు బండరువు కావలివాం డ్రాక్రోశించుచున్నవారు కటకటా మరలనించుకేని యేనొసంగి నశ్లేని

వారలు గాంచినన్ను గారించెద రిత్తఱిం దలుచుగాఁ జేర భూరమణుం
డు హరభక్తుల సత్కరించు వేగ నీవేగి యీపత్రికం జేర ధాత్రీ పతికిం
జూపుమా యని మనోహరంబుగా నార్యావృత్తంబు లిఖించి యున్న
పత్రిక నొసంగిన భద్రుండును యుష్మత్సేవ విడిచి నేనెట్లేగెదననవుడు
నాయనుజ్ఞ వడసి చనుమా యని ముక్కంటి ప్రవక్కాణించుటయు ॥
(తే) స్వామి యనుజ్ఞ మీఱఁగలు, షంబగు నంచుఁ దలంచి వేగఁ ద।
న్నేమనుజుండు చూడ నటు, లేగుచు భద్రుఁడు కొన్ని నాళ్ల కా।భూ
మిపతిస్ఫురత్పురముఁ, బోలఁగఁజొచ్చి ప్రపాంతరంబులోఁ।దా మెయి
నిండ భస్మమును, దాలిచి యుండెను మూల నొక్కటన్॥ ౧౮౯ ॥
(గీ) శంకరుఁడు చేరుతో నను, స్వప్నమందు । వచ్చె నాభక్తుఁడొ
క్కరుఁ, డిచ్చటికిని । వానిఁ గని తేఁడ సంతోష, వహునిఁ జేయు।
మనిన వడి లేచి నిజసచి, వాళిఁ బిల్చి॥ ౧౯౦ ॥ (మ) కలలో విన్న
హితోక్తిఁ దెల్పి నృపుఁడొ, క్కం డెవ్వఁడే నీశభ । క్తలలాముం
డిట కేగుదెంచినను బైఁ, గన్పట్టినం బట్టి మీ । రలు వానింగొనిరం
డు చెంత కన వా, రల్మంచిదే యంచు వే । గలయ న్రోయుచు
వాని నొక్కెడఁ బ్రపా, గారంబులోఁ గాంచుచున్॥ ౧౯౧ ॥ (సీ)
చేరుతో విజ్ఞప్తి, సేయఁగా జవమున నాతఁడు పదచారి, యగుచున
రిగి । మైగగు రొప్పదువఁ బ్ర,మద బాష్పములు జాఱఁగం దోయి మో
డ్చి శం,కరునిఁ గూర్చి । పాడుచు నెదుటభూ, పాలునిం జూడని
వానిఁ గాంచి క్షుధితుఁ, డేని రోగి। యేని దరిద్రుఁడే, నెవ్వఁ డీశ్వరు
నెదభక్తి మైఁ దలఁచుచుఁ, బరఁగుచుండు॥ (గీ) వాఁడె నిశ్చయముగ
భాగ్య,వంతుఁ డనుచు । హృదయమం దెంచి రాజేంద్రుఁ, డిట్టులని
యె । భస్మపరిలిప్తసర్వాంగ, భవసుభక్త । వచ్చి తెచ్చోట నుండి
నీ, విచ్చటికిన॥ ౧౯౨ ॥(గీ) భద్రుఁ డిట్లనె శంకర,భక్తునిన్నుఁ। గాంచ

మధురాపురము నుండి, కదలి వచ్చి । తింగను మటుండుఁ బత్రేశుఁ,
సంగత్రముక్కి । దానిఁ గొని తేఁడు చదివె యు,థాస్థితిగను॥ ౧౯౩॥
(క) పలు వింతలు గల మధుర । న్నెలకొను భద్రాహ్వయుండు,ని
రతము నాపై । బలు బత్తి గలఁడు వీనికి । బలముగ ద్రవ్యంబొసఁ
గి,పనుపుము వేగఁ॥ ౧౯౪ ॥ (వ) అనుసీయర్థంబు గల యాశ్చా
వృత్తంబుఁ జదివికొని॥ (మ) తనయం దున్న యుపేశు. వత్సలతఁజే,
త్తం బందుఁ జింతించెఁ జే । శనరేంద్రుండు మహాకరీంద్రము పయి,
నాజిల్ల నెక్కించి యా । తని గేహంబునఁ జేర్చి తైలములచే,తం
దేటయా నీటిచే । తను సుస్నాతునిఁ జేసిభద్రు హరుఁ గాఁ,దానా
త్మ భావించుచుఁ ॥ ౧౯౫ ॥ (క) అతనికి నన్నము షడ్రస । యు
తముగఁ బెట్టించి ప్రీతి,నొప్పఁగను సువా । సితచందన వస్త్రాదులు
బ్రతుకు దనుక ధనము నొసఁగెఁ,బ్రమదము మీఱఁ॥ ౧౯౬ ॥ (వ)
భవదాగమనంబున నివుడే ధన్యుండనైతి ననవుడు భద్రుండు పార్థివా
వా నేను గాయకుండ నీవే మహానుభావుండ వని మగుడ మగుడ నుడి
వి వెండియు భగవంతుఁడు జీవనామధేయుండయి బ్రహ్మాది స్తంబ ప
ర్యంతమ్మున్నవాఁ డందు జాతి భేద మెంతేనియు లే దెద్దానిఁ బట్టి నీ
వు వచించితి వనుచు నిట్లిరువురు గొన్ని మాట లాడిన పిదప నృపుఁడు
విళంబనభయంబుమైగా యకా నిన్ను నిలువుట కశక్తుండ సుందరేశ్వ
రాజ్ఞాపద్ధతిం జనుమా యని పల్కి ధనభారవహులతోడను రక్షకుల
తోడను భద్రు ననుప నతండు నిరామయుండును సౌమ్యవేషధరుండు
నై సుఖంబుగఁ జనుదెంచి మనోరథంబు నొసంగు సుందరేశ్వరునిఁ జ
దియసత్కారవంతములగు గానంబులఁ బ్రస్తుతించి యందఱచేఁ గొం
డాడంబడుచు యాచకవితరణవినోదంబుచే హర్షించుచు బంధువుల
తోడ నితరులతోడ భద్రుండు తన నికేతనంబునకుం జని సుఖంబుగం

తంబున సుందరేశ్వరు నర్చించుచు ధనదానం బొనర్చుచు ముదితహృదయుండై చిరకాలంబు మధురాపురి నుండె ॥ (క) అకలుషమతిఁ దెలిపితి నే । నొక పరి విను జనులకు సిరు,లొదవించి పొగ । డ్తకు నెక్కుడు సుందరనా । యకు నలువది రెండవయది, యనఁ బడు లీలన్॥ ౧౯౭ ॥

—(*) నలువది మూడవలీల. (*)—

(సీ) ఏలీలచేసుంద,రేశుండు పేట భద్రునకు మున్నిచ్చె నో,వినుఁడు దాని । భద్రుని విభవమ్ము,పరికించి గాణలు మచ్చర ముగను ని,పృచ్ఛరమ్ము । భద్రున కెన్నఁడుఁ, బ్రాపించు ననుచుండ నయ్యది యెఱిఁగి భ,ద్రాహ్వయుండు । ముందుఁ ద్రిసంధ్యము, నందె సుందరనాథుఁ బూజించుచుంటి ని,వుడు దొడంగి॥ (గీ) కలుషములఁ గప్పముల నెల్లఁ,గడకుఁ ద్రోసి । నైహికాముష్మికముల సౌ, ఖ్యమును ముక్తి । నిచ్చు నర్ధయామము నందు, నీశుఁ గొల్చు । వాఁడ నని యెంచి తా ఘన, వ్రతముఁ బూనె॥ ౧౯౮ ॥ (క) ఆయామంబున సేవం । జేయుచుఁ బూణేచ్ఛుఁ డయి వ,సించె సుఖముగా । గాయకుఁడు భక్తజనసము । దాయముచే యాచకప్రి,తతిచే నుతుఁడై॥ ౧౯౯॥ (గీ) నరుఁడు భోగాంగపూజావ,సరసమచర । హరునికొకమాటు సేసిన,నఘము లెల్లఁ । బాసి సౌఖ్యము పొరయును,భద్రుఁడు శివు । నచట గానంబుచేత నొ, నర్చె నవుడు॥ ౨౦౦ ॥ (గీ) అతని పుణ్యమ్మునకుఁ దగ,నయ్యె సిద్ధు । లెల్ల లీలారసప్రియుఁ,డీశ్వరుఁ డొక । యప్పు డాభద్రు నుసంప,దన్వితునిఁగఁ । జేయసమకట్టి తా నొక,చెయ్వి నచ్చె॥ ౨౦౧ ॥ (క) నడురేయి గ్రిమ్మియింటం । గడుఁ గురిసెను వారిదములు,కాలగళాజ్ఞన్ । జడుపు వొడమంగఁ జిలువల । మొడళ్ళల వలె వర్షధార,లుర్వీస్థలిఁ పిన్॥ ౨౦౨

(సీ) ఎవఁడేని మందిర,మెడలఁఢు పత్తులుం దరల వానావర్ష,ధార
లపుడు । వృష్ప్రవణాంబుగా,బుద్ధిఁ దలంచుచు భోగాంగపూజకుఁ,
బోయి భద్రుఁ । డార్యాయుతుని సుంద, రాధిపునింగూర్చి పాట
యబ్బురముగఁ,బాడుచుండె । సర్వాధికారియు,శాస్త్రయు నగుసదా
శివుని పంపున విచ్చ,లవిడి గాను॥ (గీ) గురిసెఁ బ్రిస్తరవర్షంబు,
ఘుమఘుమయని । యాఱుముచును బెనుగాలితో, నుదుటు మించి। జల
ధరంబులు రేయి నా,సమయమందు । శివుని వెను చేరి భద్రుండు,
స్థిరతరముగ॥ ౨౧౩ ॥ (వ) శివసక్తమానసుండై తొల్లిటికంటె నధి
కంబుగఁ బాడుచుండెఁ దంత్రులు మీఁటు గోళ్లను వ్రేళ్లనుం దడిసి
వడంకె మఱియు నచ్చట నధికంబుగఁ బంకం బగుడు భద్రుండును వ
ర్షధారాతుర్ణండై కర్దమంబువలనం దడిసి యపుడు తనకు శైశ
ల్యంబు పొడమినను భక్తిభావ ఘంయుతుండై కదల కతండు మీటుచు
మధురంబుగ గానంబు సేయుచుండె॥ (మ) మిగులం బాడుచు నుం
డు భద్రుఁ గని కూ,మిత్ భక్తులం జూచు నా । జగదీశుండుకదం
బకాననవస,చ్ఛంభ్వాఖ్యదేవుండు స । మ్యగనుక్రోశముఁ బూని పం
కగర్భభ,ద్రాధః ప్రదేశంబునన్ । దగ నుంచెం దపనీయరత్నకవిచి,
త్రంబైన పీఠం బొగిన్॥ ౨౧౪ ॥ (ఉ) ఎక్కడిదో యటంచు నతఁ,
డెంతయు నచ్చెరువొంది మిన్నులన్ । నిక్కుచు రత్నపీఠిపయి,నిల్చి
సమగ్రముగాఁగఁ బాడి తా । నిక్కడఁ బోఁదొడంగుడును, హొచ్చు
గ నిర్మలమైన మింటిపైఁ । జుక్కలు రాజిలెన్ మిగుల, సుందరనా
థు మహత్త్వసంపదన్॥ ౨౧౫ ॥ (క) అవల నీఫలకము నా॥ శివాఁ
డిచ్చె నని యెంచు,చెలమిని గరరా । జీవముల దానిఁ గొని భ। క్తా
వృతచిత్తుండు భద్రుఁ, డరిగె మనికికిన్॥ ౨౧౬ ॥ (మ) తనచుట్టం
బుల కెల్ల దానిఁ జెలుపం, దత్ప్రీతము వ్వారు గ । న్గొని యాశ్చర్య

ము వొంది సంతతము బ్రహ్మోరుక్క ల్సద్భక్తాళికిఁ । జను పాలాస్యవి
భుండు శంభుఁడె దయా,స్వాంతమ్ముతో నీకు ని । చ్చిన వాఁడయ్యె
వొరుండు గాఁడెటులు గాఁ, జింతించిన స్రూధిగన్॥ ౨౦౭ ॥ (చ)
బలగము రూఢిగా నిటులు,పల్కెడు నంతయు సంతసించి యొ। ట్టులె
యని నిశ్చయించి పొగ,డుం గను సుందరనాథదేవు స। ల్లలితపదాం
బుజాతయుగ,శంబును భద్రుఁడు చిత్తమందు ని । శ్చలముగఁ బాదు
కొల్పి నిజ, సద్మమున న్వసియించె వేడుకన్॥ ౨౦౮ ॥ (గీ) పాం
డ్యపతి భద్రు వార్తఁ బ్ర,భాతమైన । పిదప విని వాని రావించి,ప్రీతి
తోడ । శివపినిర్మితఫలక మీ, క్షించి దాని । కవుడు శివునికివలెఁ
బూజ,లాచరించి॥ ౨౦౯ ॥ (క) ధనధాన్యంబులచే నిం । డిన స
ద్గ్రామముల నపుడు,నృపుడు వరగుణుం।డను వాఁడువానికినొసఁగి।య
నిమెను భద్రాఖ్యుతోడ , నాదరణమునన్॥ ౨౧౦ ॥ (ఉ) క్రేవును
గాంచి వెన్నవులు,గిడ్డివలె న్నినుఁ గాంచి పేమియై । నీపవనాలయే
శ్వరుఁడు,నిల్వక వెందవిలెన్ దలంప గా । రీపతి కూమిఁ కపాలఁ
డు ధ,రిత్రిని నీకితరుండు లేఁడ యి । ట్లేపురుషుండు పొందఁ గలఁ,
డీమణిపీఠము నీవు దక్కఁగన్॥ ౨౧౧ ॥ (మ) హరునిం గొల్చెడివా
ర లీశులని స,ర్వామ్నాయము ల్వెక్కడిన్ । దురితస్వాంతులు నెల్ల
దోషములఁ ద్రుం,తు ర్వారి నచిరించుటన్ । ధర నల్లాటను శంభు
పూజనముతోఁ,ద్వత్పూజ తుల్యం బటం । చు రసావల్లభుఁ డిట్లు వ
క్కఁ పనిచెన్,శంభద్వ్రితు న్భద్రునిన్॥ ౨౧౨ ॥ (క) అతఁడును
గడుముదితుండై । స్తుతియించుచు వందిమాగ,ధులుతోడనురా। నతి
థిజనప్రియముగ స । త్కృతి సేయుచు వచ్చెఁ దనదు,గేహునకంతన్॥
౨౧౩॥ (క) వాని నిరతిశయభక్తియు । వానిపయిని గల్గు శంభు,
వాత్సల్యము నీ । శానుని భక్తులగు సకల । మానవులు సుతించిరత్తు

డు,మగుడని పేర్మిమఁ॥ ౨౧౪ ॥ (క) నిరతము వితరణ పరుఁడయి। గురుమహిమము గల్గు గాయ,కుని సంపద చం । దురు సుదయంబు న సాగర । వరసలిలము చందముగను,వర్ధిల్లెఁ గడుఁ॥౨౧౫॥ (క) సుందరేనాయకుని మన । మ్మం దునిచి దృఢవ్రతులయి, నట్టి జనులు తా । ముందు రనాకుయతయు సెటి । వొండిన సంపదయు నా యు,వును గల్గి యిలఁ॥ ౨౧౬ ॥ (క) తెలిపితి హాలాస్యవిభుని। న లువదిమూడవది నావి,నందగులీలఁ । వలిగుబ్బ లల్లుని కరుణ।గలు గుట.కిది వినఁగ వలయుఁ,గడుభక్తజనుల్॥ ౨౧౭ ॥

—(*) నలువదినాల్గవలీల. (*)—

(సీ) ఏలీలచేసుంద,రేశుండు భద్రుని ముదితకు జయ మిచ్చె,న ది శుభంబు । గోరు సజ్జనముల , కును వినం దగిమెదు నావరగుణ పాండ్య,భూవరుండు । చిరకాల మిల యేలి,పరమయోగులకైన న త్యంతదుర్లభ,మైన శంభు । సారూప్య మొందఁగ, నారాజుకొమ రుఁడు రాజరాజాఖ్యుఁడు ; రాజసంఘు॥ ( గీ ) భూషితుఁడు రా జరాజని,భుండు రాజ్య । మేలె న త్తఱి భద్రునిఁ,బోలె శంభు। భక్తి గల,భద్ర యను భార్య,పరఁగె వాని । కందమున గానమున నిల,నధి క యగుచు॥ ౨౧౮ ॥ (క) గానమున నేర్పుగల యా । మానిని యారాజరాజు,మగువలఁ జూడ । న్మానసమున నిచ్చ వొడముఁ।గానరి గను దరాధిపతి ని,కాయ్యమ్ముఁ నకుఁ॥ ౨౧౯ ॥ (వ) అట్లరిగి భూపతి తేని యంతిపురపు నెలంతలలో గానవిద్యాప్రవీణయు వరవిలాసినియును రాజవిమోహినియు నగు నొక వెలఁదుకకు గానవిద్యయందు నా నేరిమి గలదను గరువంబు గలిమి నామెకును భద్రభార్య యగు భద్ర కుఁ గలహం బగుడుఁ బాండ్యమహీపాలుండు దనయిల్లాలి పైఁ బేరిమి భద్రపత్నిం జయించు నుపాయంబు చింతించి గానవిద్యాప్రవీణ్య

వంతులైవెయ్యేదనుందురనియారసిద్వీపాంతరమ్మునుండియొకగాణనా ప్త
లవలన రావించిపిదప భద్రనుమంతనమ్మునఁ బిలిపించి యొకగాయికయే
తెంచెదానినిజయింతువే యనికపటమనస్కుఁడైన్నృపుఁడడుగుడు నాపె
జయింతుననిపల్కినంత నూతనగాయికకుదివ్యాంబరాభరణంబులుసో
ల్లాసమానసుండై యొసఁగి దాని కొక యెడ విడిదిం బాపి యనిచిభ
ద్రిపత్నితో భద్రా నీవోడితేని నాకోటమినిస్పర్శయమ్ముగ నగుఁ గా
న దాని వేగ నోర్వ వెరవు చింతింపుమూ యనుటయునో పాండ్యేశ్వ
రా నేఁ బతివ్రతను బాతివ్రత్యంబె నన్నుం బ్రోచెడినిఁ బరశివుండు సుం
దరేశుఁడును భర్తాధీనుండై వర్తిల్లుఁ గాన దాని యెదుర మద్భంగ
వార్తయుఁ గలుగదని పలికె నిట్లు రాజరాజును భద్రయు నొండొరు
లు సంభాషించి రనంతరం బాతఁడేని యానతి నగ్గాయికతనభవనంబున
కుం జనియె॥ (క) భూపాలుఁడు కడు నీష్యఁను । గాపురుషతమ
నములోనఁ, గడలుకొనంగా । దీపాంతరాగతయయిన । యాపడఁ
తిం బిల్చి యిట్లు, లను నోలమునకు॥ ౨౨౦ ॥ (సీ) వలదు వలదని
నేఁ, బలుకుచుండిన నీవు సంశయింపక భద్రు, చానను గడు । బెద
రింపు సభ నని, పృథివీశ్వరుఁడు వల్కె నప్పుడా వనిత భూ, ప్రాశ
యంబు । నెఱిఁగి యుండెను భూవుఁ, డితరదినంబున రావింప భ
ద్రిని, రమణి నదియుఁ । దర్జించె భావిక్ర, త్యా మెఱుంగ క
స్మదీయను బెదరింపకు, మని నృపుండు॥ (గీ) పలుకుచును మ
తి మధ్యస్థు, భంగిగాణ । లిద్దఱకు భూవిభుఁడు వచ్చి, యుంచె నో
డు । నది జయించిన దానికి, నడఁగి దాసి । యగుట పన్నిద మిడి
పాడు, నదియ మీరు॥ ౨౨౧ ॥ (క) గానవిమలు సభ నెవ్వతె ।
గానముమెచ్చెదరు నాయికగ, నగు నది య । ద్దానికిఁ గొలువుడు
కర్తయు । యా నితర యనంగఁ గ్రొత్త, యది యిట్లనుచుఁ॥ ౨౨౨॥

(చ) కడఁగి మహాద్భుతంబుగను, గానము సేసిన యంత భద్రయు ।
న్నడుఁ బికనాదతుల్యముగ, గానము సేయఁగ సభ్యు లెల్ల న । ప్పు
డు నుతియించి రామె నెవి, భుండటు లైనను బక్షపాతియై । నుడి
వె మనోహరం బనుచు, నూతనగాయికగీత మంతటన్॥ ౨౨౩॥ (వ)
ఎల్లవారు రాజానుగుణంబుగనే నూతనగాయికం బ్రశంసించి రొప్పై
నం దప్పైనతేని వచనంబన్యథాకరింపుట కెవ్వండు సమర్థుండు గాడు
గదా॥ (క) ఇలలో జయాపజయంబులు । గల వరయఁగ విద్యయం
దుఁ, గావున మీఁగ్ । ములకుం జనుఁ డని యొడయఁడు । పలికెను
సందియము పడుచు, వారిద్దఱతోన్॥ ౨౨౪ ॥ (వ) క్రొత్త గాణ
యానందసింధువున మునుంగుచు స్వాలయమ్మునకుం జని పర్యంకంబు
పైశయనించి యుండె॥ (గీ) భద్రు వనిత కుంది, పాండ్యేశు పక్షపా।
తమున సుందరేశు, దగ్గఱకును । జని విలోచనముల, జాఱు నశ్రువు
లతో । వేఁడికొనియె నామె, వినయ మెసఁగ॥ ౨౨౫ ॥ (శా) ఓ
న్నాథేశ్వర నీపకానన విభూ, మాధుర్యనాథా తలం । ప నీవైతి
వి సర్వలోకపతి వా, పన్నావనా పాండ్యుఁడే । నన్నోడింపఁగఁ బ
క్షపాతియయి యా, న్యాయంబు నం బూని తా । నున్నాఁ డిప్పుడు
కావు కావు కృపచే, నోదేవ వేగంబుగన్॥ ౨౨౬ ॥ (గీ) అనుచు
నతిఖిన్నహృదయయై, యవని మీఁదఁ । బడి యెలుఁగ ఖేతి వలదను,
బయలి పలుకు। మోల వినిముదితాత్మయై, స్వాలయమున । కేగియా
నాఁడు గడపె న, య్యింతి యంత॥ ౨౨౭ ॥ (సీ) ఇతరదినంబున
నిరువురు పాడఁగా విని బుధు లెల్లను, మనుపటివలె । వచియింప
నా పాండ్య, వరుఁడును మునువలెఁ బలికె నిప్పగిదిని, భద్రు సతిని । దీ
టించి పెక్కు మా, టలు భంగపఱచఁగ నామె యిట్లని యోఁ బాండ్య
క్ష్మాధిపునికిలి బక్షపాతంబునఁ, బలికితి నీవు నిక్కముగ నీసభలోనఁ,

గలుగువార॥ (గీ) తెలియఁగుదురు సుందరేశుని, మొదటి మంట । ప
మునఁ బాడెన మత్ప్రడే, పంకజాక్షి । పాట నచ్చోటి వారలు, ప్ర
స్తుతింత్రు । రదియె నాయిక యగుఁ గాక, యనిన యంత॥ ౨౨౮॥
(క) అవనిపతి మనము వెలి క । ట్లవు ననవుడు నగు నగు నని, య
ప్పుటఁ గల మా । నవులు వినుతించి రాపా । ర్థివచంద్రునిఁ బిద
ప నితర, దినసమయమున॥ ౨౨౯ ॥ (వ) శ్రీసోమ సుందరేశ్వర
మహామంటప మధ్యమందు రాజరాజు నిండోలగంబుండ నూతనగా
యిక నేఁడు భద్రపత్ని నాకు దాసి నిస్సంశయమ్ముగఁ గాఁగల దని
మనమ్మున నిశ్చయించికొని జవమ్మునఁ జనుదెంచె॥ (చ) సోలయక
సోమసుందరుని, సూక్తిఁ దలంపుచు భద్ర మెల్లఁగా । సులలిత మం
టపం బవుడు, సొచ్చిన పిమ్మటఁ బ్రోల్ల సత్కృపా । కలితుఁడుసుం
దరేశ్వరుఁడు, గానసభాస్థలి నుండె నేరికిం । దెలియక యుండు న
ట్లు నర, దేహము దాలిచి సుందరంబుగ॥ ౨౩౦ ॥ (క) తనశక్తి
కొలఁదిగా నూ। తనగాయిక ప్రథమమందుఁ, దడవుగ గానం । బా
నరింప విని నృపాదిక। జనములు నిశ్చేష్టు లయిరి, జనితముదమున॥
౨౩౧ ॥ (గీ) ఆవల భద్రుని సతి యమా, ధవునిఁ దలఁచి । పా
డఁ దొలుతను భూపుఁ డీ, పాట యుచ్చ । తం బహహ యని ప
ల్కె న, త్తతిని సచివ । ముఖులు వినుతించి రుల్లస, న్ముఖులు నగు
చు॥ ౨౩౨ ॥ (వ) భద్రభార్య తదీయస్కంధంబుపై నధిష్ఠించి పి
డుబొబ్బ లిడ నొడయఁడు నబుద్ధిపూర్వకంబుగ నయ్యాది మేలు మేలని
పచించె గలివేషధరుండైన సుందరేశ్వరు ననుమతంబున నాసన్నిధా
నమందు నభీష్టప్రదాయకుండు నిచ్ఛావేదియు నౌ సోమ సుందరు నెల్ల
సజ్జనులం గూడి కొండాడి యిష్టకామప్రదదైవమ్ములలో నీసుందరేశ్వ
రుండె యుపాస్యుండన్యం గా దృఢంబుగఁ గాఁ దని తెలుండొరులు

ప్రశంసించుచు విస్మితులయి వలుగొని మ్రొక్కి ముదంబుతోఁ బదనంబుల కుం జనిరి॥ (క) అత్తఱి సుందరనాథుని । బత్తుఁడు భద్రుండు వాని పడఁతి కడఁగి యా । బిత్తఱినిం గెలుచుట యది । యెత్తిన యబ్బురమె యని మ, హీశుఁడు పలికెన్॥ ౨౩౩ ॥ (చ) బడయఁడు దాని మాపుపయి, నుండెడు భద్రను డించి సొన్న పుం । దొడవు లొసంగి యాసతిని, దోరపు పేరిమి నంపి తాఁబదం । పడి వసనాదికంబుఁ జెలి, పాతకు రాలికినా మొసంగి యాం। పడఁతుక నంపె వెండియును, భద్రముగా నిజదేశభూమికిన్ ॥ ౨౩౪ ॥ (క) శైవమె యెక్కువ యని మది । భావింతును నిష్ఫలంబు, పౌరుష మను చు । నైన్యోపాస్తియె ఫలమును । గావించును బరసపర్య, కడు వ్యర్థమగున్॥ ౨౩౫ ॥ (వ) ఈపగిది భూపతి కతిపయవాక్యంబులు పలికి గణించి యావలఁ బట్టాదివస్త్రంబులును మౌక్తికాభరణంబులు సోమసుందరుని కర్పించి స్వాయంభువలింగంబునకుం బ్రదక్షిణపూర్వకంబుగ మ్రొక్కి కాహళాదిమంగళవాద్యఘోషంబుతో నంతఃపురంబున కరిగి యుతండు॥ (మత్తకోకిల) సుందరేశ్వరపాదపంకజ, సుస్థిరామలభక్తిఁ జె । న్నొందఁ శ్రీదునిఁ బోలె సంపద, నుల్లసిల్లుచు సద్గుణా।స్పందుని న్సుగుణాఖ్యనందను, సత్కరీదునీశుఁడు గన్నయా। చంద మొప్పఁగఁ గాంచి రాజిలె, సౌఖ్య మందుచు భూస్థలిన్॥ ౨౩౬॥ (క) ఇది విజయ మ్మొసఁగుచు నా । పదలెల్లను డిందుపఱుచు, పరమేశ్వరు న । ల్వదినాలవ లీల శుభము । గదియఁ దలఁచు జనములు వినఁ, గాఁదగు దీనిన్॥ ౨౩౭ ॥

—(*) నలువదియైదవలీల (*)—

(సీ) ఏలీలచే సుంద, రేశుండు సూకరపోతంబులకుఁ జను దె, న్నాత యగుచుఁ । బాలిచ్చి వానిని, బాలించె నద్దాని వర్ణింతు నేనిఁక,

వతి యనునది । తీరమందును గురు „ తీర్థ మొక్కటి పుణ్యదేశము
రాణజ్ఞ, ధీమదోఘ । సేవితమయి యుండెఁ , జేరి మును గురుం
డు దుష్కరతపములం, దున నొనర్చె॥ (గీ) నచ్చటనె గురునాథస,
మాహ్వయమున । హరుఁడు చిత్రరథేశ్వరా, ఖ్యను వారియును। బు
ట్టి రయ్యిద్దఱను జూచు, నట్టి వారు । పాపపుంజవిసృష్టులై, పరము
గందు॥ ౨౩౮ ॥ (వ) ఆక్షేత్రంబున సుకలాహ్వయశూద్రుం డొ
కండు కృషి సేయుచు నానాధాన్యసమృద్ధిమంతుండై యుండె నతని
భార్య సుకలాఖ్య మహాపతివ్రతయుఁ బాతివ్రత్య పరాయణయుఁ బు
ణ్యాంగియుఁబూర్ణేందుసదృశాననయునై యుండ వారిరువురుచిర
కాలతపంబులం బట్టి బలోత్కటులును నీచులు నగు తనయులు పన్ని
ద్దఱు వరుస జనించి రంతఁ గాలక్రమంబున వారు పితృవర్జితులై జవ్వ
నంబుం బడసిరే గాని యొకప్పుడు తలిదండ్రులచే నీతిఁ గఱపఁ బడిన
వారు గారై రిట్లుండ వారి దౌర్భాగ్యమ్మునఁ దలిదండ్రులు మృతిఁ
బొందిరి॥ (శా) నానాదుర్గుణవంతులై మనములో, నస్భీతిలేకున్న
వా । రై నాగళ్లను మిట్టు పల్లములు వా, యం బృథ్విఁ గర్షించు
చున్ । దానం గష్టముగాను వారు మనుచుం , ధర్మంబునం జిత్త
మెం। తేనిం జొన్పక పాపకృత్యముల నూ, హింతు ర్నిజేచ్ఛన్మహిన్॥
౨౩౯ ॥ (చ) హృదయమునందు నెద్ది స్ఫురి , యించునొ దానినె
వారు సేయుచు । న్మదిలుదు నొక్క నాఁడొక స, మీపవని న్వ్యధి
మైని బొచ్చి పెం । పొదవిన విశ్వకద్రువుల, నుద్దవిడిం గొని బోయ
పిండుతోఁ। గదలిమెకంబులంజదుపఁ, గానల నెల్లెడ సంచరించుచున్॥
౨౪౦ ॥ ( సీ ) ధ్యానతత్పరునిఁ ద, పోనిష్ఠునిం గృపాపూర్ణచేత
స్కునిఁ, బులకితాభి । లాంగు నానందబా , ష్పాన్వితలోచను జ్వల
దగ్నిసదృశదివ్య,జన్మ తేజుఁ। గామాదిషడ్గుణ,గణహీను వల్కలపటవిరా

జితకటి, తటుని మతియును । స్థాణుతుల్యాచల, తనుని జటామండలా
లంకృతిని నిగు, ల్మాంతరస్థుఁ॥ (గీ) దాపసేశ్వరు నొకని న, త్తతిని
గాంచి । యతని చుట్టును ముట్టి వా,రంద ఱొకట। హాసపరులగుచు
కేల్దట్టి, యధికముగను । నగుచుఁ బల్మా ఱొనర్చిరి, నర్తనంబు ॥
౨౪౧ ॥ (క) గరువమునఁ జెలుతతనమున । దురితాత్ములుచిలుతె
లిసుము, దూర్వములం బ్ర । స్తరములఁ బైపైఁ బఱపుచుఁ । బరు
వడి నొప్పించి రా, తపస్విలలామున్ ॥ ౨౪౨ ॥ (క) ధ్యానరతుఁ
డు ముని వారల్ల । చే నొప్పింపఁబడి మనంబు, సెదురుటవలనం।బూ
నిన యమర్షమునఁ ద । త్సూనుల శపియింపఁ దొడఁగె, క్షోభితమ
తియై॥ ౨౪౩ ॥ ( వ ) పుడమి దున్నెడు పనిపూనిక గల మీకదియు
యుక్తం బది వదలి దుష్పథంబునఁ జొచ్చితిరి గావున మీరందఱు నేక
కాలమ్మున సూకరయోనిం బుట్టుదురు గాక మీజననమాత్ర నెమాతా
పితలు మృతిఁ బొందఁ గలవా రంత మీరాతప సంతప్తులును క్షుధా
తుఱలును నౌదురు గాక యని శపింప నాశూద్రతనయులుభీతిల్లి శాం
తరోషునికి మహర్షికిం బ్రణమిల్లి వక్ష్యమాణప్రకారంబున నిట్లనిరి ॥
(మ) అవివేకంబునఁ దప్పు సేసితిమి మే, మర్ద్దాని మన్నింపు మా। ని
వరా మమ్మును గావు కావుము కృపా, నీరంధ్రి మాకిప్డ ది । కేవ్ర
వ రున్నా రని యిట్లు బాలకులు ద,న్నే వేఁడ నాతండు శా । పవి
ముక్తి న్వచియించె వారికిదయా, ప్రస్ఫీతుఁడై క్రమ్మఱన్॥ ౨౪౪ ॥
(సీ) మీతల్లి వేషంబు, మీ తాతే పతి డాల్చి దయతోడ మిమ్ముఁ దాఁ
కి, స్తన్యపాన । మెపు డొసంగునొ మీర, లపుడు శాపము వాసి న
రదేహముల వద, నంబు తప్పఁ । బడసి పాండ్యేశ్వరు, కడన మం
త్రులరయి యమితభోగంబుల, ననుభవించి । జ్ఞానమయుండైన, స్త
న్యపానంబున గతమహామలురయి। కడను సుంద॥(గీ) రేశు కృపమెయి

సాయుజ్య, మెనయఁ గలరు। అని నుడివి వారలం బంచి, యత్తపస్వి। ధ్యానతత్పరుఁడై యుండె, నల్పకాల । మందె వారలు తత్ఫల, మందిరట్లు॥ ౨౮౫ ॥ (క) వనమున నెప్పుడు శూద్రుని । తనయులు కిటియోనియందు, దయమై నారో।ధ్రినరేశుఁడు నప్పడె యా।వనము నకును మృగయ నొదవు, వాంఛం జనియెన్॥ ౨౮౬ ॥ (చ) అతఁడును దీక్ష్ణబాణముల, నచ్చటి ఖడ్గవరాహకాసర । ప్రతతులనన్యదుష్టమృగ, రాజిని గూల్చుచు నిట్టులుండ భూ । పతి కెదురయ్యె నొక్క పెను, పంది యనేకవరాహయూథసం । యుతముయి డాపలం దనదు, నుగ్మలి మించఁగ నావనస్థలిన్॥ ౨౮౭ ॥ (క) నరపతి కిరిపతి నరయుచుఁ । గర మబ్బురపాటుఁ జెందె, గరువమునఁ గిరీ।శ్వరుఁడు నరేశ్వరు నరయుచు । దొరతనమునఁ దన వెలంది, తో నిట్లనియెన్॥ ౨౮౮ ॥ (వ) ఓకాంతా మధురాకాంతుండు మృగవ్యంబు పొంటెఁ జరించుచు నామూఁక నతండు కనుఁగొని చదుప వచ్చుచున్నవాఁడు తొలుబామున నొనర్చిన యేదురితంబున నాకీసూకరజననంబు గలిగెనో యెఱుంగ వీని శుద్ధకలంబజలంబులఁ బంకంబుఁ బ్రక్షాళింతు భగవంతునిచే స్వర్గ ద్వారంబు నాకై యొతఱంబె యుద్ఘాటితకవాటం బయ్యె నాహవంబున దివంబున కరుగు వాఁడ నీవు నవప్రసూతికవు స్తన్యదానంబున సూనుల మనుప వేగం బర్వతప్రాంతంబున కీమదులు మఱిచి యరుగు మనవుడు ధవుం గాంచి యాశ్చర్యంపడి సూకరి యిట్లనియె॥ (చ) చెలువగు రత్నభూషలను, జేలములం గయిసేయఁ బడ్డ యు । గ్మలియును నాథహీనయయి, క్రాలదు కావున నేను బుత్రసం । కలితను వత్తు నిన్దవిలి, కాంతుఁడ యెచ్చటి కేనినిక్కమే।నిలుపఁగఁ జాలఁ బ్రాణముల, నిన్నెడఁబాసి క్షణంబ యేనియున్॥ ౨౮౯ ॥ (వ) తత్కాలరణంబున [illegible]

నరుఁడెంతు నని వక్కాణించి కుమారులపైఁ గోరిక నివారించి భక్తిఁ
పరాయణయయి యాదీశ్వరు వరునిం బురస్కరించుకొని పృష్ఠభా
గంబున నిలువ ననేకవిధసూకరానీకంబు లేకముఖంబుగా నిలిచినఁ జదీ
యసంభ్రమం బాలోకించె॥ (శా) ఆలోకించి తదీయ సంభ్రమము
తుం, గాశ్వంబుపై నెక్కి భూ ॥ పాలుం డన్వితసైనికుండగుచుఁ
గో , పస్వాంతుఁడై వచ్చె బా ౹ ణాళి స్వీరులు ఘోరదంష్ట్రికల
ను , ద్యద్ఘోణులం జేసి రా ౹ ఖీలద్వంద్వ సమీక మొందారుల
చే,ఛిన్నాంగులై రెంతయుఁ॥ ౨౯౦ ॥ (క) పడి రక్తసిక్తులగుచుఁ౹
న్బడసిరి స్వర్గంబు పిదపఁ,బ్రవరము సేయం ౹ గడఁగు నొకఁడెయ
గు తన ౹ యొడయనికి వరాహి యిట్టు,లాయ్యనఁ బలికెన్॥౨౯౧॥
(క) ధవ నాతోడను రమ్మా ౹ హావమరణము వలననీకు, నరయఘ
లంబే ౹ మి వినుఁడు నానుడువుగు నా ౹ నువిదకు ధూదారనాథు,
డోజను బలికెన్॥ ౨౯౨ ॥ (సీ) హర్యక్షయుగమధ్య,మందున్నజల
మానఁ గలదు సూకరము సూ,కరయుగంబు ౹ నడుమనీరమునుబా,
నము సేయ సింగంబు చాల దిబ్బ్బంగి తే,జంబు ఘోణి ౹ జాతియం
దొప్పును సమరమం దెవ్వఁడు పగతు నెదిర్చి కూ,ల్పంగఁ బడును ౹
వాఁడు శంకరదేవ,వల్లభు పరమలోకంబుఁ బొరడెడి నిట్లు, కలుగుధ
మన్॥ (గీ) మెఱిఁగి యేనెట్లు రణరంగ,మెడలివత్తుఁ ౹ గాన నీతే
నికి నభిము,ఖంబు గాఁగ ౹ నిలిచి పోరెద ననుచు ఘో,ణి ప్రభుండు౹ను
డివి ఘురఘురరవముతో,నడిచి వచ్చె॥ ౨౯౩ ॥ (వ) మఱియునదిజే
వవంతంబగు జీమూతంబు భాతి రాజుపై దుమికి యుచ్ఛ్వాసమా
రుతంబులచే మూఁకల వీఁకడంచి పృథుపోత్రంబుచే సత్వరంబుగస్వార
దనంబులఁ దుత్తుమురుగఁ గొట్టి యతినిశితఖురాఘాతంబులచే హయం
బుల మహీపయింబడఁ ద్రోసి దంష్ట్రాప్రహారంబులచే ఖండాల ఖం

దాదండంబుల ఖండింపఁ జాండ్యేశ్వరుండు భీకరసూకర నిబిడతంబగు నిజానీకంబుఁ గని యుత్తుంగతురంగము నారోహించి వింటగొనయం బెనయించి పర్వతాకారంబగు ఘూదారంబు శరవృష్టిం బఱపిన నది యు దంష్ట్రాఘాతంబులచే సటాచ్ఛటలచే నాకోలలఁ దూలించి తో ద్రోఁ గులిశధారాతులితదంష్ట్రచే ఘోటకంబును గీటడంప నెకిమీఁ దు పుడమిం బడిన తత్తడి న్విడిచి దుమికి కొండొక రథం బెక్కి పె క్కు నారసమ్ములు తదవయవమ్ములవియ నేసిన నావరాహంబును ఖరదంష్ట్రాపోత్రంబులచే సాశ్వసూతస్యందనంబు నిమిషములోఁ జూ ర్ణము చేయ రాయం డరదమ్ముడిగ్గి రోషతామ్రాత్ముండై భిదురసదృ గ్గదాదండంబుచే శిరంబు మోదుడు వెంటనే భిన్నశీర్షంబును రక్తసి క్తసర్వశరీరంబునై ఘూదారంబు ధారుణీస్థలిం బడిన॥ (సీ) అధిపుఁ డు కనుచుండ,నక్కిటి యచ్చట నెవారాహతనువును,వదలి పెట్టి। ది వ్యవస్త్రాలంకృ,తిస్ఫురద్దివ్య దేహంబు దాలిచిది వ్య,మైనయాన। మెం క్కి దివంబున, కేగ నంత వరాహి తనవల్లభుని కైన,దశను గాంచి। వాని తోడను దన,వలె నని తానెంచి నిర్భయచిత్తయై, నృపు నెది రించె॥ (గీ) కూర్చైదంష్ట్రాయుగమ్ముచే,గుఱ్ఱములను। దేరుతగజం బులను మఱి,శూరులనది। యిట్టు లాశ్చర్యకరముగ,దిట్టతనము। మీ ఱి పోరుచు నుండె నా, మీఁద నచట॥ ౨౫౪ ॥ (క) శరములచే దానిని ఝు। ఝుర్ఝరనామనిషాదుఁ డేయ,శకలంబులుగా। విఱుగ నడఁచి కొమ్ములచే। ధరణీతలమందు డుల్చె,దర్పముమీఱన్॥౨౫౫॥ (ఉత్సాహవృత్తము) వానిచేఁ బ్రయుక్తమైన,వాలు చేవిభిన్నమై। మే న నెత్రు టేరు లొల్క,మిట్టి వరాహి వే। మానసీయదేహమైవి, మాన మెక్కి మగని చెం। దాన స్వర్గమునకుఁ జనియె,దానిఁజూ చిరెల్లరున్ ॥ ౨౫౬ ॥ (క) కడు బలిమియు మగఁటిమియును।సహ

లేదు నొడయుండు విస్మయం బందుచు న । య్యేడఁ జనియె నాత్మ పురికిన్ । కడు వేడుక మీఱ సైన్య కలితుం డగుచున్॥ ౨౪౭॥ (శా) ఎచ్చోటం బడునో కిటీశతనువ ద్రీంద్రంబు చందంబుగా । నచ్చో నద్ది వరాహపర్వతమునా నాఖ్యాతమై యొప్పె నం । దిచ్చ ల్వ్యాండుట కాచరింతురు తపం బెల్లప్పుడుం దాముదం । చచ్చారిత్రులు సిద్ధయోగులు నివాసం బమరాలిం జేయుచున్॥ ౨౪౮ ॥ (వ) అనవుడు కుంభసంభవునితో మును లిట్లనిరి॥ (క) కిరిజనితమైన యాసూ। కరగిరి విధముగాను గలిగెను విశ్వం । భరమహిమయుఁ బావనతయు।వర తాపస తెలుపు మనుడు, వారి కతఁ డనుచున్॥ ౨౪౯ ॥ (సీ) పూర్వ జన్మమున గంధర్వుఁడు రంగవిద్యాధరుండను వాఁడు, తాఁబులస్త్య। శాపంబువలనను, స్తబ్ధరోమంబయి మగుడను దత్కృపా మహిమ నుంద । రేశాంశజనితహం, ద్యేశ్వర రాజరాజాభిధానునిచేత, హతుఁ డగుటను । బుణ్యాత్ముఁడై వాఁడు, పారసెఁ గ్రమ్మఱ దివ మాపుణ్యవంతుకాయంబు వలనఁ॥ (గీ) బొడమిన వరాహపర్వత, మడరెమిగులఁ । బావనంబుగ మహిని ద్రపస్థలంబు । దాని సమమైన యది లేదు గాన దేవ । దానవాదు లొనర్తురు తపము నచట॥ ౨౫౦ ॥ (క) వారిని రక్షించుటకు ద । యారూపుఁడు సుందరేశుఁ డచ్చటను నిరా । బారి యగు సిద్ధుఁ డగుచు న । నారతము నొసంగు దర్శనము మునులారా ॥ ౨౫౧ ॥ (వ) శూద్రకుమారు లెప్పుడు వరాహయోనిసంభూతులయి రప్పుడు వారిజననీజనకులగు సూకరియుసూకరంబును దాపసశాపంబున మృగయార్థం బరుగుదెంచిన యువనీశుతోడ గండు మిగిలి బవరం బొనర్చి దివంబున కరిగె॥ (క) కోలాభర్భకమ్ము లన్నియుఁ । బాలానుట లేమి మిగుల బడలియుఁ దమకుం। బాలకుఁడు లేమి నెండం । గాలిం బడి యోరఁ లేక . కడు దుఃఖిం

పక॥ ౨౬౨ ॥ (సీ) అ త్తఱి సర్వదే,వాధ్యక్షుఁ డఖిలరక్షకుఁడు స ర్వజ్ఞుఁడు,కలితకరుణుఁ । డఖిలభూతహితక్రి,యాతత్పరుఁడు రమ్య హైమవతీమయు,వామభాగ । శోభితగాత్రుఁడు,సుందరేశుఁడు వృష ధ్వజభాసురంబయి,తగువిమాన । మెక్కి యావనములో,నిచ్చమైఁ ది రుగుచు నుండ నెండఁ దపించు,చుండు క్రోడ॥ (గీ) పోతములఁ గాంచి దేవియా,ప్రోడతోడ । జూడను చూడుము స్వామియం,చువచియించి । వానిఁ జూపఁగ నావర,దానదక్షుఁ । డీశుఁడు వరాహ శిశువుల,నెల్లఁ గాంచి॥ ౨౬౩ ॥ (గీ) వానిజనయిత్రి,యై స్త న్య, పాన మిచ్చి । బలముఁ దేజంబు నేర్పును,గల్గఁ జేసి । జ్ఞానవిజ్ఞానము లొసంగి,మానవాంగ । వంతుల నొనర్చి మొఱఁగె స,ర్వజ్ఞుఁడంత ॥ ౨౬౪ ॥ (శా) జ్ఞానాద్యహీనగుణ ప్రదంబయినయా, స్తన్యామృతం బానుట । స్థూల వ్యాధులె వక్త్రియూత్రకిటులై,న్యూనమ్ము లేకప్పు డే । తా నీశానుఁడు కాలకూట విలస,త్కంఠుండు హాలాస్యసం । స్థానాధ్యక్షుఁడు ప్రోచెనీవిధముగాఁ, దతోక్రిడ పోతంబులన్॥ ౨౬౫॥ (క) శాపంబులఁ దాపంబులఁ । బాపంబులనడఁచెదునలు, వదినైదవ గా । రీపక్షి లీలను దెలిపెదఁ । దాపసులారా మదిన్ము, దంబొదవంగన్॥ ౨౬౬ ॥

## —(*) నలువదియాఱవలీల. (*)—

(సీ) ఏలీలచేసుంద,రేశుండు సూకరశిశువుల సచివులఁ, జేసె దాని । నెఱిఁగింతు భగవంతుఁ,డెప్పుడు కూనల క్షీరపానమున ర, క్షించె నప్పు । డాస్యమ్ము దక్కంగ,నంగ మెల్ల మనుష్యరూపమైబ లియురై,రూఢికెక్కి । గర్వసంయుక్తులై, సర్వశాస్త్రంబుల నిపుణులై యాచార,నిరతులు నయి॥ (గీ) రాజనీతిప్రవీణులు బహ్మాతు ల్య । వాగ్మలును నొచు న్చెలు,వార లుందు । రొక్కమొడయ్య

దశారుక్కుల, యోజఁ దమకు । సములు నెనరున నేర్పున, జగతిలేశ॥
౬౭ ॥ (క) ఇట్టి వరాహంబులఁ గని । గట్టుల దొర పట్టి యైన,
గౌరి మనము లోఁ । దొట్టిన యాశ్చర్యమ్మున । నిట్టు లనియె న్సో
మసుందర, రేశునితోడఁ॥ ౬౮ ॥ (క) నావిజ్ఞాపన మొక్కటి। దేవ
మహాదేవదేవ, దేవ మహేశా। యోవామదేవ నీపవ । నావసర్థా
సుందరేశ, యాలింపు మిఁక॥ ౬౯ ॥ (వ) వనమందు హింస్రా
దిజంతువుల సంహరించు పొంటె మృగయభవత్కల్పితం బయ్యెనయ్యా
ది భూవులక్షుబాపకరంబు గానేరదు సర్వదేవతానాథుండవగు నీవు
నీచంబగు సూకరవేషంబు కృపమెయిం దాల్చి చరించుటకుఁ గతంబేమి
వచింపు మనవుడు సర్వాత్ముండు సర్వస్వరూపుఁడు నగు సుందరేశ్వ
రుండు మీనాక్షీదేవితో నిట్లనె బ్రహ్మాది స్తంబ పర్యంతంబును జంగమ
స్థావరంబు నగు జగంబు నెల్ల నే వ్యాపించి యున్నాఁడ నఖండితచి
దాత్మకంబైన తత్తదాత్మతచేఁ దత్తచ్ఛరీరంబులం జేన సొచ్చి తత్తద్వి
వులకృత్యంబు లొనర్తు నంబరంబు చందంబున ననంతుండ నఖండుం
డ నభేద్యుండనై తత్తచ్ఛరీరంబుల ధరియించి జగం బెల్లఁ బాలింతుఁ
గర్భాద్యవయవంబులు సర్వజనంబుల కెట్లో యంశి యగు నాకునంశం
బులగు బ్రహ్మాదిసకల జనంబులు నట్ల సమంబులు ప్రాణులకుఁ దమత
మమొడళుల నెట్లోమదాత్మంబగు జగంబునందు నాకు నట్ల మైత్రి గల
దు ష్షారి కొందవిన తాపశాపంబు తెలం గొతింగింతు వినుము సంయ
మి క్రుద్ధుండై నాకపరాధంబు చేసిన మీరు కిటియోని నుద్భవింపుఁ
డని శపించి క్రమ్మఱ శాంతుండై భుక్తిముక్తిప్రదుండు శంకరుండు మి
మ్ము స్తన్యదానంబునం బ్రోవంగలం డని శాపవిమోచనంబు నిరూ
యించె నిట్లవి యనుగ్రహపాత్రంబులై సౌఖ్యం బొందె ముక్తశాపం
బు లగు వరాహశాబకంబు లెల్ల వరాహపర్వతాంతగుహాలోన వ

సీయుంచుచున్నవి వానిఁ బాండ్యపతి కమాత్యాలం జేసి యేను మహా
భోగభుక్కులగు వానికి నంత్యకాలమ్మునఁ బరమగతి నిచ్చువాఁడ నన
వుడు సుందరేశ్వరవాక్యంబాకర్ణించి మీనాక్షి జనితానంద పులకాం
చితశరీరయై తదపారకృపారసంబు హృదయంబునం బల్లటిల బ్రశం
సించి కటికంఠుఁ గౌఁగిలించి తత్పార్శ్వంబున సుఖం బుండెనంత ॥
(క) మనమునకు వచనమునకుం । గన రాని కదంబవనని, కాయ్యెఁ
డు వేగం । జనుదెంచి రాజరాజా । ఖ్యనరేంద్రునితో నొకప్డు, కల
నిట్లనియెన్॥ ౨౭౦ ॥ (క) ఏసూకరనాథుఁడు నీ । చేసంహృతుఁ
డయ్యె నచటఁ, జివ్వను మును దా । నాసూకరేశుఁడచ్చట। భాసిల్లు
చు నున్నవాఁడు, పర్వతమయుఁడై॥ ౨౭౧ ॥ (సీ) తత్సుతు ల్పాప
ము, క్రతఁ గాంచి యస్మదీయ స్తన్యపానజ, న్యంబులైన । జ్ఞానవి
జ్ఞానము, ల్గలిగిన వారలై తన్మహీధరగుహం, తరమునందు । నా
యానతిమెయి ను, న్నారు గ్రచ్చఱ వాండ్రఁ బిలపించి నీవమా, త్యు
లఁగఁ జేసి । యాసమర్థులచేత, నఖిలరాజ్యక్రియ లొనరింపు వా
రల, ఘననిపుణత॥ (గీ) గలుగు సకలార్థములు నీకుఁ, గడఁగి పుడమి।
నెల్లను జయించి బహుకాల, మీవు మనుద । నంత సంపదతో నని,
యభవుఁ డపుడు । కలను దెలుపఁగ లేచి భూ, కాంతుఁ డంత ॥
౨౭౨ ॥ (వ) నిజమంత్రులం బంచి॥ (క) గురుతరమతులగు నాసూ।
కరసుతులం బిలువ నంపి, కని వారల న । చ్చెరు వొంది తనకుఁ బర
మే । శ్వరవాక్పద్ధతిని జేసె, సచివులు గాఁగన్॥ ౨౭౩ ॥ (గీ) అ
ఖిలనృపకృత్యములఁ జేయ, నర్హులైన । యాయమాత్యులు పన్ని
ద్ధ, తెలిమి నగరు । ప్రక్క గీముల వసియించి, ప్రభుని కార్య। మ
హిమ తతఁ జేసి దీర్ప, రనుదినంబు॥ ౨౭౪ ॥ (మ) తమసామర్థ్యా
ముచేత మంత్రు లమిత, ద్రవ్యంబులం గూర్చి పాం । డ్యమహీశ్వా

లు ధనాధిపాధిపునిఁ జే,యవ్వాను సంధ్యాదికా । ర్యములం దెల్లను
వారినే నిలిపి ని , త్యంబుండె సౌఖ్యంబుగా । సమరాధీశ్వరుఁ బోలి
యాత్మపురిలో, నారాజరా జంతటన్॥ ౨౭౫ ॥ (సీ) వారికిఁ బాం
డ్యభూపా, వరుఁడు తొల్లిటి మంత్రికన్యల నిప్పించి, కలిమి మీఱఁ । జెం
డిలి సేయింపఁ, బేర్మిఁ దత్కన్యలఁగూడివరాహవ , క్త్రిలగు శుం
తు(?) । లందఱు చిరకాల,మిందు సౌఖ్యము నొంది సుందరేశు స్తవ్య
శుద్ధివలన । గతమనోమలురయ , కలకంఠ సాయుజ్య మెనసిరి రా
జరా, జేశుతోడ॥ (గీ) నిటులు సుందరనాథుఁడు, కిటికుమార । కు
లకు మంత్రిత్వ మురుకృపా, కలన నొసఁగి । క్రమ్మరుచు నుండె మీ
నాక్షి, కోమలాంగి । సుందరీదేవి దనుఁ గూడి, సొంపు నింప॥౨౭౬॥
(క) పదపడి జనకాధికసం । పదతోడను రాజరాజ,పాండ్యకుమా
రుం । డుదితసమాఖ్యుఁడు సుగుణుఁడు । ముదితుండై యేలె నఖి
ల, భూవలయంబున్॥ ౨౭౭ ॥ (క) ఇది సుందర నాయకు న। ల్వ
దియారవ లీల వినెడు,వారలకు ముదం । బొదవఁగ సత్పుత్రకులను।
మదవతుల నొసంగు విమల, మానసులారా॥ ౨౭౮ ॥

—(*) నలువది యేడవలీల. (*)—

ఏలీలచే సుంద, రేశుండు మృత్యుంజయమహామనువు ఖంజ ,
నమునకు నుప । దేశించెనో దానిఁ, దెలిపెద మును సర్వవాయసము
లు బల్మి, వలన మించి । యంకునసమునికి, తాత్మచంచువులచే నిచ్చ
లుఁ బొడువఁగా, నిలువ లేక । కాటుక పిట్టలు, గడు భీతిమెయిఁజ
ని గహనంబులోన ని,షుక్తహములందె॥ (గీ) వన్యముల మెసవుచును
ని, వాస మొందె । నావులఁగుపిందులో నొకఁ,డాత్మపూర్వ। జన్మ
సంచితపుణ్యాసం , సక్తమయ్యుఁ । బాపలేశంబు మెయిఁ బుట్టెఁ,
బతికాతి॥ ౨౭౯ ॥ (క) పికవధనపీడితమె । యొక యహ దాఖం

జరీట, ముల్లంబున ని । ట్లకేలుపగతిఁ దనపూర్వపు । సుకృతంబున
వగచె భూమి, సురవరులారా॥ ౨౬౦ ॥ (మ) ధరలో నందఱు శు
న్నవారు రిపు లిటు, వ్యాధివ్యధ బాధచేఁ । గరము న్నొచ్చి యనంత
రంబు రిపులం, గారించు నాకొక్కకఁ డి । క్కరణి న్నాకవు లేమి
హేతు వని చ, క్కం జింతఁ దాఁ జేయుచీ । శ్వరపూజాకరణం
బె కార్య మని యి, ట్లన్నిశ్చయించెం గదుర్॥ ౨౬౧ ॥ (వ) మ
ఱియు॥ (గీ) ఎచటఁ దదుపాస్తి సేతునం, చెద వగచుచు । నున్న
దానికిదవ్వున, నొక తపస్వి । తీర్థయాత్రార్థ మరుగుచుఁ, దెలి
యఁ బలికె । నిట్లు గంభీరవాక్కుల, నింపు మీఱ॥ ౨౬౨ ॥ (వ)
ఆధివ్యాధి శత్రుమృత్యు దురితంబులనేనితదితరకారణంబులనేని బాధి
తుం డగు వానికిం దోడ్తో సుఖంబుగలుగు పొందెను భీతినివృత్తి పొం
దెను శ్రీహాలాస్యనాయకుండగు శంకరుం డొకండమ జ్జగంబులఁ బ్ర
ఖ్యాతంబగు శరణం బగు నట్లొరుం డెవ్వండును గానం బడండు సమ
స్తశంభుక్షేత్రంబులఁ దపస్సిద్ధిప్రదంబు శ్రీహాలాస్యమహాక్షేత్రంబ యు
నిధీమంతులువక్కాణించెదరు మహాతీర్థసంఘంబుల నతిదుర్లభ హే
మపద్మాకరంబు దురితహరంబు మఱియు నెల్ల శివలింగంబుల నఖిలవ
రదాయకంబు సుందరేశ్వరలింగంబ యని సూతస్మృతత్త్వార్థవేదులువ
చించెదరు సర్వధర్మప్రదుం డతండ సర్వార్థప్రదుం డతండ సర్వ
ముక్తిప్రదుండతండ సర్వసిద్ధిప్రదుం డతండ సర్వపాపహరుం డతండ
సర్వవైరిహారకుం డతండ సుందరేశ్వరుం డతండ యని యిట్లు భక్తి
పరవశుండై వాచంయముఁడు ప్రశంసించుచుండ నంతయుఁదా విని భ
రద్వాజం బతివిస్మితచిత్తంబై యేనును హాలాస్యంబుఁ జొచ్చి హేమ
పద్మాకరనీరమందు మజ్జనం బాడి పిదప నాసుందరేశ్వరునకుం బ్రణ
మిల్లి హృదయాంతరమందు ధ్యానించి నన్నొంచు కాకంబుల వీఁక గ

డంతు నని నిశ్చయించి క్రచ్చుఱఁ దత్క్షేత్రంబున కరిగి యాతీర్థమందు మునిఁ
గి లింగంబును దర్శించి ప్రణమిల్లి యుండెల్లెడను మెల్ల మెల్లన సంచరించు
చు ననేక ప్రదక్షిణంబు లొనర్చి తత్సమ్ముఖంబున నిలిచి యామీనాక్షీసహి
తసుందరేశ్వరుని నిరంతరంబు హృదంతరంబున నర్చించు నిట్లాశకుంతంబు
త్రిసంధ్యంబు దపశ్చరణం బొనర్ప దాని పవిత్రచరిత్రంబును దనయం
దు నెలకొల్పి యున్న భక్తియుం గన్గొని యాశ్చర్య పడి బ్రహ్మాది
స్తంబపర్యంత భూతాంతరాత్మకుండు సర్వజ్ఞుండు సర్వభూతహితర
తుండు నగు సోమసుందరుండు మీనాక్షీదేవితో నాపక్షివృత్తంబు పలు
మఱుఁ బ్రశంసించుచుఁ గతిపయదినంబులు గడచిన యంత ఖంజరీటం
బునకు ఋషిచ్ఛందోదేవతాధ్యానంబగు మృత్యుంజయమహామంత్రం బుప
దేశించి యిట్లనియె॥ (సీ) సర్వకామంబుల, సస్వరముగ నీత్రివర్ణ
మంత్రం బిచ్చు,వదల కీవు। వేకువలేచి శ్ర, ద్ధాకలితమ్ముగా జపియిం
పు తన్మంత్ర,శక్తిమెయిని। వాయసభవభీతి, వాయు నిక్కముగ నీ
కీమంత్ర ముపదేశ, మిమ్ము పెంపు। కొఱకయి భవదీయ, కులజు
లకును వార లందఱు నిర్భీతి, నుందుర వని॥ (గీ) యని దయావిష్టుఁడై
సుంద, రాధినాథుఁ। డనఁగ విని ఖంజరీట మ, త్యంతముదిత।
హృదయమై శివునకు మ్రొక్కి, యుదయకాల। మందుఁ జిరకాల
మమ్మంత్ర, మట జపించి॥ అ౹ ౩ ॥ (సీ) ఖంజన మ్మప్పుడు, కడు
బలవంతమై కలయఁ గ్రుమ్మరుచుఁ గా, కములతలల। నిశితతుండ
మ్మున, నొట్టనఁ గొట్టంగ దాసిని గాంచి యం, దఱు జనంబు। లిం
చుక ఖల్మిచే, మించు ఖంజనము బలీయం బనెడి నామ, ధేయ మిడిరి।
కాలత్రయజ్ఞులు, ఘనయోగులుచింతనమహాత్ములు ప్రపంచ, నాథుఁ
డైన॥ (గీ) ఈశుని స్వతంత్రతాశక్తి, నెన్న రవుడు। నేఁటికిని నె
ఱుకను ఖంజరీటరవము। వినమృత్యుంజయాహ్వాన, మనువుతోడ।

సద్భుశరూపంబ యగును ని, స్సంశయముగ॥ ౭౮౪ (క) భూమిత లమందు ఖంజన।మేమంత్రము నొడివి తన్మ,హిమచే బలవ । న్నామం బు వడసెనో యవి । యోమునివరులార తెల్ల, మర్వి జనులకున్ ॥ ౭౮౫ ॥ (సీ) ఖంజనపక్షికిఁ, గాలకంఠునిచేత నుపదిష్టమైన మృ, త్యుంజయాఖ్య । మనువు ఋష్యాదిసం, బంధసంయుతము గా నేఁటి కి నిసుఁము జ, నించువేళ । స్వచ్ఛమనంబుతో, జపియించువాఁడు ధ న్యుం డయి యంతమ్మ, త్యువును నఖిల । రోగముల నడంచు, రూ ఢిగనసదృశైశ్వర్యవంతుండయి, సమరమందు ॥ (గీ). విజయ మందు ను దాపస, వృషభులార । సుందరేశ్వర దేవుఁ డా,నందము మెయిఁ । జేసె నీలీల నెవ్వఁ డు, సెడని భక్తి । యును బ్రియంబును గల్గి తా, వినునువాఁడు॥ ౭౮౬ ॥ (క) వివిధములగు భోగంబుల । న వనీస్థలి ననుభవించి, యాపిమ్మట దా । నవసానంబునఁ బడయును। నవితథముగ దివ్యలోక, మానందముతోన్॥ ౭౮౭ ॥ (క) ఇది స కలశైరిసంచయ । మదము వ్వైత్తుగ నడంచి, మఱియు నఖిలసం। పద లిచ్చు మహేశ్వరున । ల్వది యేడవరమ్యలీల,వరమునులారా ॥ ౭౮౮ ॥

—(*) నలువది యెనిమిదవలీల. (*)—

(సీ) ఏలీలచే సుంద, రేశుండు మోక్షము నొసఁగినా డేలి క, సురుకృపాత్మ । నావివిధేష్టద, యా లీల వచియింతుఁ దొల్లి యొకానొక, పల్లెయందుఁ । గడుఁ దనర్చును లోఁతు, గల్గ యొక ని. ర్మలజలసరసిని నివా, సంబు సేసి । స్థవిరశరారిప,తంగ మొక్కఁ డు తన యెదిరి మీలను బట్టి, యెరిగి వేగ॥ (గీ) మెసవు చచట నెసు ఖమున, మెలఁగుచుండెఁ । బెద్దకాల మొకప్పుడు, బెడిదమైన । క అవు రాఁగఁ దత్సరసి ని, షాకండ మయ్యె । నడరు మెయి నది తి. రుగు దా, హారకాంత॥ ౭౮౯ ॥ (క) తన చుట్టలతోడఁ దప్పో। వ

నముల నెల్లను జరించి , వరమునిబృందం । బున నొప్పెడు సత్యాత
పో । వనము గనియె దాశరారి , వర్యం బచటన్ ॥ ౯౦ ॥ (వ)
చతురశ్రంబును జతుర్దిక్సోపానమంటపసంయుతంబును గ్రోశప్రమా
ణవిస్తీర్ణంబును సంతతపుష్పఫలోపేతతీరస్థపుణ్యపాదపపరిశోభితం
బును పావనంబు నగు నచ్ఛోదాభిధానతీర్థం బొకండు గలదు తత
గాధవిమలశీతలజలంబం దాబాలవృద్ధంబుగా మత్స్యంబులు గూడియు
వీడియుం జెంగలించియు నిట్లు యథేచ్ఛముగం గ్రీడించుచుండ వానిం
గాంచి యాపక్షి జలాంతికంబున కరిగె॥ ( మ ) విగతద్వేషులు మా
నులందు మునుఁగ , న్వే వచ్చి యాకంఠమై । మిగులం జల్లఁగ నుం
డు వారిఁ జొరఁ బె, న్మైనొప్పు మీనాళి మా । రగమై వారలె నాం
పకుండె మఱియు , బ్రాంతంబునందిచ్చ హె । చ్చఁగఁ దత్పోతము
లుండె మట్టకయు యా, శ్చర్యంబు దోఁపింపుచున్ ॥ ౯౧ ॥ (మ)
కని యాచేఁపల బ్రింగకుండమదిలోఁ , గారొ్కన్న యబ్రంబుతో ।
డను జింతించె శరారి యిట్లు మునిరా , ట్సంసేవనోల్లాసదా । సని
కాశంబుగ నీరు బ్రావి మను నీ , చంచర్ష్యషంబు ల్మహా । ఘనకా
యంబులు గల్గి యున్న యవి వే, డ్కం జూడ నౌన ట్లుగన్ ॥ ౯౨ ॥
(గీ) ఏతదాశ్రమమహిమ న, హింసపైని । నిచ్చ గలయవి గాన నే,
నీర్షువములఁ । బూరణవిహీనకుందనం, పూర్ణపొంటె । మెసవ
నీవ్రత మూనుదు, మిగులఁ గరుణ॥ ౯౩ ॥ (ఉ) నాకు బుభుక్ష
గల్గెడిని, నా సలుపం దగు కార్య మెద్ది యం । చీకరణి న్పతంగమ
ఫుఁ ,· డెంతయుఁ జింతిలుచుండఁ బుణ్యవుం। బాకమునన్ క్షణంబున
లెఁ , బాసెఁ బవ ల్మతి యంత రేయిరా। నాఁకలి యాని యుండెఁ
గడు, పారభుజించిన చాని రీతిగన్ ॥ ౯౪ ॥ (క)తద్దయు వాశ్చ
ర్యమ్మున।సుర్దిగలిగిసంచరించు,చున్నరుదివసం।బద్దిసరఃకోణంబున।గ్రద్ద

వనిజజాతిపత్రి, గణముంగనివె॥ ౬౭॥ (క) ఏతెంచు తన్నుఁ గనుఁగొని। ప్రీతప్పగు వాఘులఁగుల, పిండఁగలసీ మో । దాశ్రయమ్మున నచ్చట। నేతాఁజీగకాలము వసి, యుంచె సుఖముగ॥ ౬౮ ॥ (సీ) తత్తీర్థ పశ్చిమ, తటమందుఁ బావనమఁటపమునఁ జేరి, మౌనులకును । సత్యతపోముని, సకలపురాణము ల్వాలుకుచు నుండ నా, పులుఁగు వాని । యొద్దఁ జేరియుఁ బురా, ణోక్తులు విధివశంబున విని వివశమై, పొసఁగ నవల । క్షేత్రమహాత్త్వముఁ, జెప్పెడి తటిని హాలాస్యప్రసక్తి రా, నాతపసులు॥ (గీ) ముదితులైరి శరాధియు, మొనసి సుంద । రేశహాలాస్యమాహాత్మ్య, మెల్ల నచట । స్తంభగతి నిల్చిహర్షంబు, దవర సావ । ధానహృదయంబుతో వించుఁ, దరలకుండె॥ ౬౯ ॥ (వ) మధురాపురమందియుండగు సుందరేశ్వరశంకరుం బోలు దయాపరుం డన్యక్షేత్రంబుల శివుండు గాఁడి హంబందు సద్యస్తపఃఫలం బందఁ గోరు వార లందఱు నఖిలాభీష్టప్రదంబగు హాలాస్యంబునకుం జయ్యనం జను నది యన్యక్షేత్రంబులందుఁ దపస్సమాప్తియందు నిక్కువంబుగ ఫలంబు గల్గెడిని హాలాస్యంబం దేనియునారబ్ధమాత్రం గల్గు జపాచర్నార్చాహోమప్రముఖాఖిలసత్కర్మములు చేయంబడి యుందుఁ ద్వరితంబ ఫలించు దేవతామధ్యమం దీశ్వరుండు మహాదేవుండైన మాడ్కి క్షేత్రంబులనెక్కుడగుట హాలాస్యంబు మహాక్షేత్రం బనియు నాదిభూతతీర్థంబుల విశిష్టం బౌట హేమపద్మాకరంబు మహాతీర్థం బనియు నాదిభూతలింగంబులఁ జిరంతనం బగుటసుందరేశ్వరలింగంబు మహాలింగంబనియు వేదవిజ్ఞానతత్పరులు వచింతురు మహాక్షేత్రంబు మహాతీర్థంబు మహాలింగంబునీమూఁడు జగదుపకారంబు పొంచెనొక్కడం గూడి వర్తించుటం జేసి తత్సదృశక్షేత్రం బొండెఁ దీర్థం బొండెలింగంబొండెముల్లోకమ్ముల

అయుండుఁ గానంబడ దని నేను ప్మాటికినివచింతుఁ దద్భావనామా
త్రంబునసుందరేశుండు దయాపరుండట్టివాఁడు లోకత్రయంబున లేఁడు
శంకరుండు చంద్రశేఖరుండు సోమసుందరుం డెవ్వ్యేడనున్నాఁడో భో
గమోక్షాసక్తి గల జనంబులచే నయ్యేడకు ననారతంబుఁ జనం దగు
నని యిబ్భంగి వక్కాణించు సత్యతపోమునివచనంబు లాకర్ణించి శ
రారిశకుంతంబు తద్దయు సంతసించి తత్సరసిఁ దొలఁగి తోడ్తో మధు
రం బొచ్చి పవిత్రహేమపద్మాకరమందు మజ్జనం బాడి యానందసం
యుతంబై సోమసుందరు మందిరంబునకుం జని ప్రదక్షిణంబు లొనర్చు
చుఁ బునఃపునఃప్రణామంబు లాచరించి తన్మహాలింగంబు దర్శించి నిశ్చ
లంబుగ హృదయంబున స్వామిని ధ్యానించి యనేకకోటిలింగాదిభూ
తనాయకుండును మహాసిద్ధికారణంబును గలుషాపహుండును సద్యఃపు
రుషార్థప్రదుండును బహుహూతపూజితుండును సమస్తాపత్ప్రణాశ
కుండును సర్వసంపత్ప్రదుండును సద్యస్సంసారోత్తారణక్షముండును
సర్వతత్వకారణంబును గారుణ్యామృతసాగరుండు సమస్తలోకాభయ
ప్రదుండును గాలకూటహరుండును నగు హరుని మనస్సంకల్పకల్పిత ద్ర
వ్యంబులచేఁ ద్రికాలంబుల నర్చించు నిట్లంతర్యాగంబు సేయుచుండఁ
బదియేను వాసరంబులు చనుడుఁ బదియాఱవనాఁ డుషఃకాలంబున నా
శరారి నీళ్లనాడ నుద్యమించి హేమపద్మాకరతీరంబున కరిగియుం దొ
క్క నిముసం బుండె॥ (క) ఎదురను వివిధాండజముల । నదిగని వి
స్మయముఁ జెంది, యొఁకట వానిం । జదుప మదిఁ దలఁచె దానికిఁ
బదపడి హింసామనీష, వాసి క్షణములోన॥ ౨౮౮ ॥ (వ) తోడ్తో
సమాహితాత్మకంబగు నాశరారికి సద్బుద్ధి యుద్భవిల్లె నంత నెవ్వా
రు వికారహేతువిషయంబు దృష్టం బయ్యునిర్వికారులు వార లేమహా
త్ము లిందుఁ దద్దయు నే భీతిల్లుచున్నదాన్యజలచరదర్శనవేళ మూఢబుద్ధి